




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం



JEE ADV - 2025
ఆలిండియా టాప్ 10లో
ఓపెన్ కేటగిరీలో 5 ర్యాంకులు నారాయణవే
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com



: fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-6-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 122 పేజీలు: 16 వెల: 6.50





03-06pg2exHMNWJQEBPRCKLT.qxd:03-06pg2exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 7:46 AM Page 1



# All India Open Category Top 1000 Ranks

JEE ADVANCED 2025 CELEBRATIONS @ SUCCESS MEET



| AIR | Name, HT. No. |
|---|---|
| 116 | MANOHAR, HT.NO. 255010165 |
| 118 | T A CHAKRAVARTHY, HT. NO. 255006185 |
| 127 | RAJIV ADITHYA SAI G, HT. NO. 256158180 |
| 131 | RUTHVIK MANI SAI, HT.NO. 256146447 |
| 132 | POORNA SAI, HT. NO. 255012067 |
| 133 | MADHU KIRAN, HT. NO. 256040256 |
| 134 | AYUSH SINGHAL, HT.NO. 257027115 |
| 136 | PRANAV TEJ, HT. NO. 256136165 |
| 156 | NIKESH B, HT. NO. 251050161 |
| 160 | AADITYA PATIL, HT.NO. 251110809 |
| 163 | SUDARSHAN K R, HT. NO. 251050351 |
| 165 | A AJAY TRIPATHI, HT. NO. 251110422 |
| 183 | BHUPATHI NITHIN A, HT.NO. 256004172 |
| 189 | SAI BHARGAV, HT.NO. 256155059 |
| 191 | G SASANKA MOULI, HT. NO. 256145428 |
| 193 | KRISHNA H, HT. NO. 256055245 |
| 201 | K RAMGOPAL SRIKAR, HT.NO. 251044140 |
| 203 | GOPALA KRISHNA, HT. NO. 256135208 |
| 205 | DIVYANSH AGRAWAL, HT. NO. 251047151 |
| 211 | JASWANTH REDDY, HT. NO. 256058057 |
| 215 | RATAN S BHAGAVATI, HT. NO. 251051176 |
| 218 | ANISHA DASH, HT. NO. 251044083 |
| 219 | MOKSH CHINTAN B, HT. NO. 251023251 |
| 230 | ADARSH KUMAR S, HT. NO. 256169372 |
| 232 | NAGA DHARANEESH REDDY HT. NO.256165255 |
| 238 | SIVA SAI HARSHA, HT. NO. 256139168 |
| 247 | B V SIDDHARTHA, HT. NO. 256169222 |
| 249 | DIVYANSH AGARWAL, HT. NO. 252068293 |
| 255 | SAI SUMEDH M, HT. NO. 251052126 |
| 266 | ANSHUL BANSAL, HT. NO. 257016495 |
| 270 | PRATHAM ARORA, HT. NO. 257026299 |
| 278 | SATHWIK, HT. NO. 255006335 |
| 279 | A SUBRAMANYAM, HT. NO. 255013068 |
| 280 | SNEHIL JHA, HT. NO. 257022011 |
| 306 | YOGGEISH REDDI, HT. NO. 256137127 |
| 308 | TEJA YESWANTH, HT. NO. 256060161 |
| 309 | SASWAT SAIPRASAD K, HT. NO.251056044 |
| 313 | KUSH AGGARWAL, HT. NO. 257021047 |
| 315 | S MAHIDHAR REDDY, HT. NO. 256152067 |
| 318 | PRANEETH REDDY, HT. NO. 256140105 |
| 320 | G VENKATA TEJESH, HT. NO. 256150027 |
| 322 | SUDARSHAN R P, HT. NO. 256100034 |
| 324 | P RAVISANKAR, HT. NO. 251049210 |
| 329 | TAMINZHINIAN S, HT. NO. 256099067 |
| 330 | T SEWANG N, HT. NO. 251043088 |
| 332 | POORVAJ, HT. NO. 256039078 |
| 341 | SHRAYOM BANIK, HT. NO. 251111060 |
| 345 | MANIDEEP D, HT. NO. 256051188 |
| 357 | SAKET, HT. NO. 256169139 |
| 367 | SAI MAHANTH P, HT. NO. 256145139 |
| 369 | M PARTHASARATHY, HT. NO.251059031 |
| 376 | PUSHTI MITTAL, HT. NO. 257022039 |
| 384 | RITESH, HT. NO.256148344 |
| 387 | GOUTHAM. HT. NO. 256167417 |
| 389 | NISHKA KANSAL. HT. NO. 251046059 |
| 399 | KOTHA SHISHIR, HT. NO. 256137076 |
| 400 | SR KRISHNA. HT. NO. 256061301 |
| 410 | PRANEEL RAPOLU, HT. NO. 256147143 |
| 415 | ROCHAN REDDY. HT. NO.256145365 |
| 419 | KARTHEEK, HT. NO. 255013003 |
| 420 | SUHAS KASHYAP, HT. NO. 251115198 |
| 422 | AARYAN, HT. NO. 256131146 |
| 442 | VENKATA ARAVIND K, HT. NO. 255011114 |
| 450 | PRITHISH JIGNESH P, HT. NO. 251110622 |
| 464 | SHREYAS KRISHNAN, HT. NO. 251053141 |
| 467 | ADWAIT SHIVA, HT. NO. 256166287 |
| 470 | NAVINYA DEVANAND D, HT. NO. 251002020 |
| 477 | ARCHISMAN NANDY, HT. NO. 255064553 |
| 479 | RITHVIK, HT. NO. 256139128 |
| 482 | PRATEET NARAYAN R, HT. NO. 257017152 |
| 501 | PALEM KAVISH, HT. NO. 256165056 |
| 504 | SHOUNAK DAS, HT. NO. 251050404 |
| 509 | KAVIN PARTHIBAN, HT. NO.251050342 |
| 513 | SAI RAGHAVA K, HT. NO. 256136101 |
| 514 | SATHWIK, HT. NO. 256162304 |
| 521 | SIDDHARTH D, HT. NO. 251060027 |
| 535 | NITHIN REDDY, HT. NO. 256167428 |
| 544 | AJAY REDDY, HT. NO. 256170418 |
| 546 | ADITYA TAGGAR, HT. NO.257017069 |
| 551 | DASARI MAHITH, HT. NO. 255005108 |
| 557 | GOWTHAM VIJAY K, HT. NO. 255006261 |
| 573 | ADITYA ANANT, HT. NO. 252018273 |
| 575 | SAKETH VEMPATI, HT. NO. 251113160 |
| 582 | JATHIN REDDY P, HT. NO. 251054061 |
| 589 | KRISHIV MISHRA, HT. NO. 252010138 |
| 598 | DURGA SUHAS, HT. NO. 256057230 |
| 617 | ESWAR TANUJ, HT. NO. 255005261 |
| 618 | SASHANK M, HT. NO. 256050149 |
| 629 | HASINI, HT. NO. 256165511 |
| 635 | SRI HARSHA V, HT. NO. 255013046 |
| 638 | S SHASHIDHARA, HT. NO. 256168152 |
| 644 | SAI KRISHNA, HT. NO. 256053013 |
| 648 | H CHANDRA, HT. NO. 256051573 |
| 660 | CHARAN TEJA, HT. NO. 256160240 |
| 672 | T VENKATA VISHNU S, HT. NO. 255007486 |
| 673 | ASISH REDDY, HT. NO. 256129042 |
| 674 | PRADISH GANDHI S, HT. NO. 256096421 |
| 683 | MANAN SHARMA, HT. NO. 252015106 |
| 689 | NOEL DOMINIC B, HT. NO. 251042315 |
| 694 | VIVAAN JAIN, HT. NO. 251050430 |
| 698 | A V K ARUN BALAJI, HT. NO. 251047225 |
| 700 | SAI SAHITHI, HT. NO. 256132131 |
| 710 | ABHISHEK VEKARIYA, HT. NO. 251022240 |
| 729 | SUMIT RAVINDRA G, HT. NO.251044297 |
| 733 | BINDU MADHAVI, HT. NO. 256054172 |
| 736 | MUMUKESH P P, HT. NO. 251014058 |
| 737 | SAI RITHIK, HT. NO. 256130064 |
| 741 | LAKSHYA, HT. NO. 255012068 |
| 745 | HARSHITH KUMAR D, HT. NO. 256035018 |
| 748 | SHIVAM GARG, HT.NO. 252013199 |
| 756 | AKSHIT ARORA, HT. NO. 257026520 |
| 763 | CHARAN TEJASWI N, HT. NO. 255007010 |
| 771 | P CHARITHARTH, HT. NO. 256167086 |
| 772 | PRATHAM ALPESH P, HT. NO. 251042477 |
| 777 | YASHVARDHAN H P, HT. NO. 256095686 |
| 779 | CLIANTA NAGI REDDY, HT. NO. 251110744 |
| 781 | ACHINTYA PANDEY, HT. NO. 255004195 |
| 785 | B. MEGHA SHYAM, HT. NO. 256125032 |
| 786 | AKSHAT JAIN, HT.NO. 251042308 |
| 788 | SRI KARTHIK, HT. NO. 256133102 |
| 789 | MITHUL R, HT. NO. 256095485 |
| 791 | ABHINAV KSHITIJ, HT. NO. 255055252 |
| 794 | LAKSHMI NIVAS, HT. NO. 255003154 |
| 805 | T V R LAKSHMI, HT. NO. 256168231 |
| 807 | P PRASANTH KARTHIK, HT.NO. 255006480 |
| 809 | S BADARINARAYAN, HT. NO. 251053091 |
| 810 | SUHAS, HT. NO. 255004148 |
| 816 | VAKHIN S, HT. NO. 251055102 |
| 841 | TUSHAR DHINGRA, HT. NO. 257020482 |
| 846 | MADHU SRUJAN S, HT. NO. 256154045 |
| 850 | ABHINAV, HT. NO. 256150122 |
| 856 | SHLOK PATEL, HT. NO. 251034013 |
| 860 | NARAYANA ABHIRAM, HT. NO. 256157111 |
| 861 | PRATYUSH P, HT. NO. 251111271 |
| 866 | NAISHAA PRATUL G, HT. NO. 251110643 |
| 888 | GHANAPURAM S, HT. NO. 256150178 |
| 889 | JEEVAN KUMAR, HT. NO. 256032299 |
| 906 | YASVITAW, HT. NO. 256051399 |
| 910 | SHISHIR V SHETTY, HT. NO. 251048156 |
| 928 | ADIT BANSAL, HT. NO.252006303 |
| 948 | ANJANA A, HT. NO. 256058147 |
| 949 | ANSH BANSAL, HT. NO. 252100247 |
| 981 | SATHVIK N, HT. NO. 251045131 |
| 984 | MAHESWARA, HT. NO. 256057356 |
| 989 | NAVEEN SAI H, HT. NO. 256052096 |

...and many more

**JEE ADV. 2025 NARAYANA RANK ANALYSIS IN OPEN CATEGORY**

| | |
|---|---|
| < = 10 | 5 RANKS |
| < = 50 | 23 RANKS |
| < = 100 | 43 RANKS |
| < = 1000 | 200 RANKS |

ADMISSIONS ARE IN PROGRESS FOR ALL COURSES 2025-26

IIT-JEE/NEET LONG TERM

First Batch : 05-06-2025
Second Batch : 16-06-2025

TOTAL RANKS IN ALL CAT. 4311

NARAYANA® EDUCATIONAL INSTITUTIONS
SRAMAYEVA JAYATHE

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

Toll Free: 1800 102 3344 #YourDreamsAreOurDreams www.narayanagroup.com

JEE ADVANCED 2025లో
ఆలిండియా ఓపెన్ కేటగిరిలో
1000 లోపు
205 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులవే.

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
3-6-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 122 పేజీలు: 16 వెల: 6.50

Sri Chaitanya IIT-JEE
LONG-TERM 2026
ADMISSIONS OPEN
క్లాసులు
6 జూన్ 2025 నుండి ప్రారంభం

JEE ADVANCED 2025 RESULTS
Infinity Learn

## శ్రీచైతన్య ప్రోగ్రాములు మరియు విద్యార్థుల నిరంతర సాధనతోనే
## నేటి IIT ర్యాంకుల ప్రభంజనం

JEE ADVANCED 2025లో ఆలిండియా 1st ర్యాంక్ సాధించిన విద్యార్థి
శ్రీచైతన్య విజయవాడ స్కూల్ విద్యార్థే.
ఈ ఫలితాలతో స్కూల్ ఫౌండేషన్‌లో నైనా, ప్రోగ్రామ్స్‌లో నైనా
శ్రీచైతన్యకు పోటీ లేదని మరోసారి రుజువైంది.




D G RUTVIK SAI | H.T. No: 256055278 (OBC)

**ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 50 లోపు 18 ర్యాంకులు**

Rank 3 — MAJID HUSAIN | HT NO: 251134112*
Rank 5 — UJJWAL KESARI | HT NO: 252016104*
Rank 6 — C AKSHAT KUMAR | HT NO: 254065055*
Rank 11 — ARNAV NIGAM | HT NO: 251109039

| Rank | Name | HT No |
|---|---|---|
| 16 | DEVDUTTA MAJHI | 255053116* |
| 18 | D G RUTVIK SAI | 256055278 |
| 19 | VANGALA AJAY REDDY | 256131009 |
| 23 | AKSH GOGI | 252071075* |
| 26 | P H SAI SURYA KARTHIK | 256033006 |
| 27 | SARKAR SAMUDRA | 252071105* |
| 30 | OM PRAKASH BEHERA | 252021018* |
| 32 | S SAI RISHANTH REDDY | 256165327 |
| 34 | SAMYAK CHOUDHARY | 252048248* |
| 35 | BHAVESH JAYANTHI | 251043080 |
| 36 | ADVAY MAYANK | 252104113* |
| 37 | KARMANYA GUPTA | 252081477* |
| 42 | MD ANAS | 252046210* |
| 45 | RAMIT GOYAL | 257001113* |

**ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 100 లోపు 29 ర్యాంకులు**

| Rank | Name | HT. NO. |
|---|---|---|
| 52 | MAULIK JAIN | 252079407* |
| 54 | GARV | 252056188* |
| 59 | LARISSA | 252079071* |
| 60 | ARYAN BALABADRULA | 256132077 |
| 63 | SAMYAJYOTI BISWAS | 255058456* |
| 64 | AARUSH ANAND | 251006176* |
| 72 | RUSHMITH BANDARI | 256168048 |
| 78 | KORIKANA RASAGNYA | 256057046 |
| 87 | LAKSHYA SHARMA | 252070079* |
| 91 | PRASAD RUCHI | 251113130* |
| 95 | KAVYA AGGARWAL | 252079121* |

**ఆలిండియా ఆల్ కేటగిరిలో 10 లోపు 8 ర్యాంకులు**

| Rank | Name | HT. NO. |
|---|---|---|
| 1 | D GNANA RUTVIK SAI | 256055278 ^ |
| 3 | MAJID HUSAIN | 251134112 * |
| 4 | P H S SURYA KARTHIK | 256033006 ^ |
| 5 | ARYAN BALABADRULA | 256132077 ^ |
| 5 | UJJWAL KESARI | 252016104 * |
| 6 | C AKSHAT KUMAR | 254065055 * |
| 7 | RUSHMITH BANDARI | 256168048 ^ |
| 8 | K RASAGNYA | 256057046 ^ |

ఆలిండియా ఓపెన్ కేటగిరి 100 లోపు 29 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 500 లోపు 113 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 1000 లోపు 205 ర్యాంకులు
ఆలిండియా ఆల్ కేటగిరి 1000 లోపు 745 ర్యాంకులు

4,212+
JEE ADVANCED - 2025 లో వివిధ కేటగిరిల్లో శ్రీచైతన్య సాధించిన ర్యాంకులు

SCAN QR CODE FOR WEBSITE

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS
# Gen-EWS | * OBC-NCL | ^DLP

## IIT-JEE & NEET LONG-TERM 2026
FOR NEET ADMISSIONS CONTACT : 040 66 06 06 06
IIT-JEE LONG-TERM మొదటి బ్యాచ్ క్లాసులు ప్రారంభం: 6 జూన్ 2025

FEES CONCESSIONS

| ALL INDIA / STATE RANKS | JEE MAIN-2025 | JEE ADV-2025 | AP EAPCET-2025 | TS EAPCET-2025 |
|---|---|---|---|---|
| <=2500 | 100% | 100% | 80% | 80% |
| <=5000 | 100% | 100% | 60% | 60% |
| <=10000 | 75% | 75% | 30% | 30% |
| <=20000 | 50% | 50% | 20% | 20% |
| SC/ST/PW BEST RANKERS | 60% | 60% | | |

*Best of one is taken into Consideration *పై రాయితీలు పరిమిత కాలం వరకే

**VIJAYAWADA**
GUDAVALLI - RAMAN BHAVAN-01: 97040 65666
9701911666
GAYATHRI CAMPUS DAYS: 96763 98777, 91775 50944

**VISAKHAPATNAM**
ASILMETTA - RAMAN BHAVAN-2: 91772 06961, 91776 39378
PEDDIPALEM – RAMAN BHAVAN BOYS RESIDENTIAL: 97058 30168, 91775 32995
BOYAPALEM – RAMAN BHAVAN GIRLS RESIDENTIAL: 94940 12024, 91772 01369

**HYDERABAD**
NARSINGI - 91774 22235, 91777 36808 (BOYS)
MADHAPUR - AKSHARA LT - 89777 14781
KONDAPUR - GIRLS - 91770 46533, 91000 91871

**Know Your Place Among Crores of Students**
Want to Know Your level for National Success? Discover the Only Way to Find Out...
India's largest scholarship amount
Get UPTO 100% SCHOLARSHIP*
• NASA Trips
• Gadgets
• Cash Prizes
SCORE 2025 FOR GRADES 7-12
INDIA S LARGEST SCHOLARSHIP EXAM
For students of classes 3 to 11 (CBSE & STATE) రిజిస్ట్రేషన్లు జరుగుతున్నవి
శ్రీచైతన్య స్కూల్ టెక్నో కరిక్యులమ్
Sri Chaitanya Educational Institutions
Infinity Learn
Scan the QR code for Registration
Exam Dates
28 సెప్టెంబర్ & 12 అక్టోబర్ 2025
SCHOOL: 040 7104 5045 | COLLEGE: 040-6606 0606 | SCORE: 1800 121 600 600 | INFINITY LEARN: www.infinitylearn.com/score
శ్రీచైతన్య విద్యాసంస్థలు

# వరదలతో మణిపూర్ అతలాకుతలం

## అసోంలోనూ బీభత్సం

## 34 మంది మృతి, సహాయ శిబిరాలకు వేలాది ప్రజానీకం



మణిపూర్‌లో వరద బీభత్స దృశ్యం

**ఇంఫాల్, జూన్ 2:** మణిపూర్‌లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇప్పటివరకూ 19 వేల మందిపై ఈ వరదలు తీవ్ర ప్రభావం చూపించాయి. నదుల గట్లకు గండ్లు పడ్డాయి. మొత్తం 3365 ఇళ్లు ధ్వంసం అయ్యాయి. 19,811 మంది వరదలకు దెబ్బతిన్నారు గడచిన నాలుగురోజులుగా మణిపూర్‌ను వరదలు, భారీ వర్షాలు ముంచెత్తుతున్న సంగతి తెలిసిందే. మొత్తం 31 సహాయ శిబిరాలు ప్రారంభించారు. ఇంఫాల్ తూర్పు జిల్లాలో మరింత తీవ్రస్థాయిలో వరదలు, వర్షాల ప్రభావం ఉండటంతో అక్కడి లోతట్టు ప్రాంతాల ప్రజలను వారి ఇళ్లు ప్రాంతాలను ఖాళీచేయించారు. హీంగ్‌గాంగ్, వాంఫ్‌కేయి, ఖురాయి అసెంబ్లీ నియోజకవర్గాలు తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. ఇంఫాల్ తూర్పుజిల్లా మరింతగా దెబ్బతిన్నది. మొత్తం 47 చోట్ల కొండచరియలు విరిగిపడిఅపారనష్టం కలిగించాయి. ఇంఫాల్ తూర్పు జిల్లాలో ఖురాయి, హీన్‌గాంగ్, చెకాన్ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసాయి. అనేక ప్రాంతాల్లో వర్షపునీరు నిలిచిపోయింది. అనేక ప్రభుత్వ కార్యాలయాలు, ఆరోగ్యకేంద్రాలు, వివిధ వాణిజ్య కాంప్లెక్సులలో కూడా వర్షపునీరు నిలిచింది. ఆకాశవాణి ఇంఫాల్ కాంప్లెక్స్, ప్రభుత్వ ఆధ్వర్యంలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వంటివి వరద నీట మునిగిపోయాయి. చెకాన్ ప్రాంతంలో ఇంఫాల్ నది పొంగిపొర్లడంతో ఈ నష్టం సంభవించింది. నెహ్రూ మెడికల్‌సైన్స్‌లో చికిత్స పొందుతున్న అనేకమందిని ఇతర ఆసుపత్రులకు తరలించారు. స్థానిక క్లబ్బులు, వలంటీర్లు, ఎస్‌డిఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది రోగులను ఇతర ప్రాంతాలకు తరలించడంలో సాయం అందించారు. మహిళా ఆర్థోపెడిక్, సర్జరీ వార్డులు కింది భాగంలోనే ఉండటంతో వర్షపునీట మునిగి పోయాయి. గవర్నర్ అజయ్‌కుమార్‌భల్లా వివిధ ప్రాంతాల్లో పర్యటించి వరద పరిస్థితిని అంచనా వేసారు. అసోం రైఫిల్స్ సిబ్బంది సుమారు 800 మందిని రక్షించి ఇతర ప్రాంతాలకు తరలించారు. ప్రధాన కార్యదర్శి పికెసింగ్ ఇతర సీనియర్ అధికారులు కాంగ్లానాంగ్‌పాక్ తాంగ్, లైరిక్యేంగ్‌బామ్ లేకాయ్, సింగ్‌జామేయి వంటి తెనల ప్రాంతంలో వర్షపునీరు వచ్చిచేరింది ఇరిల్ నది ఇంపాల్ తూర్పు జిల్లాలో ప్రమాదస్థాయిని దాటింది. వరదల ప్రభావంతో గవర్నర్ వేసవి సెలవులను పొడిగించారు. తూర్పు,పశ్చిమ ఇంపాల్‌జిల్లాల్లోను, సేనాపతి సబ్‌డివిజన్‌సేనాపతి జిల్లాల్లో తదుపరి ఉత్తర్వులు అందేంతవరకూ మూసి ఉంచినట్లు ప్రభుత్వం ప్రకటించింది. సేనాపతి నది వ్యూలాండ్‌కాలనీలో పొంగి ప్రవహించింది. లోక్‌సభ ఎంపిక అంగోంచా బిమల్ అకోయిజామ్ మాట్లాడుతూ గవర్నర్ వెంటనే ఈ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని అభ్యర్థించారు. ఈమేరకు గవర్నర్‌కు అకోయిజామ్ లేఖరాసారు. ఈశాన్యరాష్ట్రాల్లో వరదలకు ఇప్పటివరకూ 34మంది చనిపోయారు. అసోంలో అయితే మొత్తం 764 గ్రామాలు వరదనీట మునిగిపోయినట్లు తేలింది. హోంమంత్రి అమిత్‌షా అసోం సీఎం హిమంత్‌బిశ్వ శర్మతో ఫోన్‌లో మాట్లాడారు.

## కొండచరియలు విరిగిపడి ముగ్గురు మృతి

### మరో ఏడుగురికి తీవ్రగాయాలు

**కోల్‌కత్తా, జూన్ 2:** సిక్కింప్రాంతంలో కొండ చరియలు విరిగిపడటంతోముగ్గురు వ్యక్తులు చనిపోగా మరో ఆరుగురు సెక్యూరిటీ సిబ్బంది ఆచూకీ గల్లంతయింది. సిక్కింలోని ఛాతెన్‌వద్ద సైనిక స్థావరంపై కొండచరియలు విరిగిపడటంతో ఈ ప్రమాదం సంభవంచింది. ఆదివారం రాత్రి కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ వర్షాలు కురుస్తుండటంతో పరిసరాల్లోని కొండలపైనుంచి చరియలు విరిగిపడ్డాయి. ఇప్పటివరకూ ముగ్గురి మృతదేహాలను రికవరీచేసారు. నలుగురు వ్యక్తులను స్వల్పగాయాలతో ఉండగా వెలికి తీసారని రక్షణ అధికారులు తెలిపారు. రక్షణ బృందాలు నిరంతరం అక్కడ పనిచేస్తున్నాయి. భారీ వర్షాలు



కురుస్తున్నా సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో ప్రాక్లెయిన్లసాయంతో సహాయక చర్యలు చేపట్టారు. గడచిన కొద్దిరోజులుగా సిక్కింలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.కుంభవృష్టితో కొండ ప్రాంతాలన్నీ వరదనీట మునిగి పోయాయి. దీనితో ప్రజల దైనందిన జీవితాలకు సైతం తీవ్ర ఆటంకం ఏర్పడింది.





## థగ్‌లైఫ్ విడుదల కోసం హైకోర్టులో 'కమల్' పిటిషన్

**బెంగళూరు, జూన్ 2:** కమల్‌హాసన్ తన సినిమా థగ్‌లైఫ్ విడుదలకోసం కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. తన చిత్రం సజావుగా విడుదలయ్యేందుకు వీలుగా రక్షణ కల్పించాలని ఆయన పిటిషన్ దాఖలు చేసారు. కర్ణాటక ఫిలిం ఛాంబర్ జారీచేసిన థగ్‌లైఫ్‌ను కర్ణాటకలో ప్రదర్శించేందుకు అనుమతించకపోవడాన్ని నిర్ణయించింది. కమల్‌హాసన్ కన్నడ భాషపై చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పేంతవరకూ ఈనిర్ణయం అమలులో ఉంటుందని హెచ్చరించారు. నిర్మాతలు, పంపిణీదారులు, ఎగ్జిబిటర్లు మొత్తం ఈ సినిమాను బాయ్‌కాట్‌చేయాలని అంచనా వేసారు. వాస్తవానికి ఈసినిమా ఈనెల 5వ తేదీ విడుదలచేయాల్సి ఉంది. ఛాంబర్ పటిష్టమైన నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్రంలో ఈచిత్రం విడుదలచేసేందుకు అనుమతించడంలేదని వెల్లడించారు. ప్రముఖ చిత్ర నిర్మాణసంస్థ రాజ్‌కమల్ ఫిల్మ్స్ స్పందిస్తూ కర్ణాటకలో ఈ చిత్రం నిషేధించకుండా తగు ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే చిత్రప్రదర్శన ప్రాంతాల్లో రక్షణకల్పించాలని చిత్ర నిర్మాతలు, నటులు, థియేటర్ ఓనర్లు, ప్రేక్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేనివిధంగా రక్షణ కల్పించాలని కమల్‌హాసన్ కోరారు. 300 కోట్లతోనిర్మించిన ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతోంది. మణిరత్నం దర్శకత్వం వహించిన ఈ చిత్రం కమల్‌హాసన్, త్రిష కృష్ణన్, సిలంబరసన్, ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకత్వంలో వచ్చాయి. అయితే కర్ణాటక ఫిలింఛాంబర్ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో చిత్రనిర్మాతలు హైకోర్టును ఆశ్రయించారు. అయితే హైకోర్టు ఈ పిటిషన్‌ను ఇంకా లిస్టింగ్ చేయాల్సి ఉంది.

## నాన్‌బెయిలబుల్ వారంట్‌పై జార్ఖండ్ హైకోర్టుకు రాహుల్



**రాంచి, జూన్ 2:** జార్ఖండ్‌లోని చాయిబాసా ఎంపి ఎమ్మెల్యే కోర్టు జారీచేసిన నాన్‌బెయిల్‌బుల్ వారంట్‌పై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జార్ఖండ్ హైకోర్టులో సవాల్ చేసారు. 2018 నాటి పరువునష్టం కేసుకు సంబంధించి దిగువకోర్టు రాహుల్‌కు సమన్లు జారీచేసినా పట్టించుకోకపోవడంతో చివరకు నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేసింది. గతనెల 22వ తేదీనే చాయ్‌బాసా కోర్టు వారంట్ జారీచేసింది. ఈనెల 26వ తేదీ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరుకావాలని ఆదేశించింది. సిఆర్‌పిసి సెక్షన్ 205 ప్రకారం తన హాజరును మినహాయించాలని ఆయన తరపు న్యాయవాది పిటిషన్ దాఖలుచేసారు. అయితే ఆయన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. దీనితో రాహుల్‌గాంధీ జార్ఖండ్‌హైకోర్టులో పిటిషన్ దాఖలుచేస్తూ తన హాజరును మినహాయించాలని అభ్యర్థించారు. ఇప్పటికే ఒకసారి ఆయన జార్ఖండ్ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. ప్రస్తుతం ఆపిటిషన్ పెండింగ్‌లో ఉంది. చాయ్‌బాసా కోర్టు నాన్‌బెయిలబుల్ వారంట్ జారీచేయడం సహేతుకం కాదని ఆయన వాదిస్తున్నారు. బిజెపిపై ఆయన చేసినవ్యాఖ్యలు పరువునష్టానికి దారితీసాయి. బిజెపినేతలు హత్యలుచేసేవారని, అబద్దాలకోరులని చేసిన వ్యాఖ్యలు ఇపుడు ఈకేసులో కీలకం అయ్యాయి. నిజానికి రాహుల్‌గాంధీమూడు పరువునష్టం కేసులు ఎదుర్కొంటున్నారు. ప్రధాని మోడీ, బిజెపి అధ్యక్షుడు అమిత్‌షాపైచేసిన వ్యాఖ్యలకు మరోటి. రెండుకేసులు రాంచి కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. మూడోకేసు చాయ్‌బాసా కోర్టు. రాంచిలో దాఖలయిన మొదటికేసుకు సంబంధించి సారే మోడీ చోర్‌హై అంటూ చేసిన వ్యాఖ్యలపైనే దాఖలయింది.

## వేటకొడవళ్లతో వెంటాడి వ్యక్తి హత్య

### ఆస్తి తగాదాలే కారణమన్న పోలీసులు




**కొప్పల్(కర్ణాటక), జూన్ 2:** ఆస్తి వివాదానికి సంబంధించి ఏడుగురు వ్యక్తులు ఒక వ్యక్తిపై వేటకొడవళ్లతో దాడిచేసి హత్యచేసారు. బాధితుడు కొప్పల్‌కు చెందిన చెన్నప్పనారినాల్ అని గుర్తించారు. దుండగులు వేటకొడవళ్లతో వెంటపడటంతో సమీపంలోని బేకరీలోకి పరుగులుతీసాడు. అయినా కూడా దుండగులు వెంటపడి బేకరీలోనే వేటకొడవళ్లతో దాడిచేసి హత్యచేసారు. బేకరీలో ఇద్దరు వ్యక్తులు ఆతడిపై దాడికి దిగినట్లు సిసిటివి ఫుటేజిలో కనిపించింది. ఒక వ్యక్తి పెద్ద కర్ర దుంగతో ఆతని తలపై కొట్టాడు. దీనితో కిందపడిన ఆతనిపై వేటకొడవళ్లతో దారుణంగా పొడిచి హత్యచేసారు. బాధితుడు సర్కిల్‌లో ఉన్న బేకరీలోకి పరుగులుతీస్తే ఆగంతకులు కూడా ఆతని వెంటనే పరుగులుతీసి మారణాయుధాలతో దాడికి దిగారు. కొన్ని సెకన్ల తర్వాత నారినాల్ బేకరీ బయటకు పరుగులుతీసాడు. గాయాలతో పరుగులుతీస్తున్నా నారినల్ వెంటపడి దండుగులు ఆతడిని అనేకసార్లు పొడిచారు. బాధితుడు చనిపోయాడని ధృవీకరించుకున్న తర్వాత నిందితులంతా ఆప్రాంతంనుంచి వెళ్లిపోయారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఏడుగురిని అరెస్టు చేసారు. వారంతా రవి, ప్రదీప్, ఇద్దరు మంజునాథ్‌లు, నాగరాజ్, గౌతమ్, ప్రమోద్‌లని పోలీసులు తెలిపారు. వీరిమధ్య పాత శతృత్వం కొనసాగుతున్నట్లు రానురాను పెరిగి హత్యకు దారితీసిందని చెపుతున్నారు. నేరస్థలాన్ని సీనియర్ అధికారులు సందర్శించారు. మరికొందరిని అరెస్టుచేయాల్సి రావడంతో గాలింపు చర్యలు ముమ్మరంచేసారు. సమగ్ర దర్యాప్తు జరుగుతుందని, ఈ కేసులో మరికొందరిని అరెస్టు చేస్తామని సీనియర్ అధికారులు తెలిపారు.

## 12యేళ్ల తర్వాత పంజాబ్ డీఎస్పీకి బెయిల్



**చండీఘడ్, జూన్ 2:** అర్జున్ అవార్డు గ్రహీత, పంజాబ్ పోలీసు శాఖలో డీఎస్పీగా చేసిన జగదీశ్ బోలా 12 ఏళ్ల తర్వాత ఇవాళ పంజాబ్‌లోని భటిండా సెంట్రల్ జైలు నుంచి రిలీజ్ అయ్యాడు. మే 21వ తేదీన పంజాబ్, హర్యానా హైకోర్టు అతనికి బెయిల్ మంజూరు చేసింది. సుమారు 700 కోట్ల విలువైన సింథటిక్ నార్కోటిక్స్ డ్రగ్ రాకెట్‌లో జగదీశ్ నిందితుడిగా ఉన్నాడు. బోలా రిలీజైన విషయాన్ని భటిండా సెంట్రల్ జైలు సూపరిటెండెంట్ మంజిత్ సింగ్ సిద్ధూ ధృవీకరించారు. కఠినమైన షరతులపై హైకోర్టు బెయిల్ ఆదేశాలు జారీ చేసింది. 5 లక్షల పూచీకత్తుపై అతనికి బెయిల్ మంజూరీ చేశారు. పాస్‌పోర్టును అతను సరెండర్ చేశారు. కమ్యూనిటీ సర్వీసు ప్రాజెక్టులో పాల్గొనాలని ఆదేశించారు. జైలు నుంచి రిలీజైన 15 రోజుల్లోనే అతన 100 మొక్కలను నాటాల్సి ఉంటుంది. 2013 నవంబర్‌లో జగదీశ్ బోలాను అరెస్టు చేశారు. అంతర్ రాష్ట్ర డ్రగ్ ట్రాఫికింగ్ నెట్వర్క్‌లో అతన్ని ప్రధాన వ్యక్తిగా గుర్తించారు. పంజాబ్ పోలీసు శాఖ, కేంద్ర ఏజెన్సీలు అతన్ని పట్టుకున్నాయి. సుమారు 700 కోట్ల ఖరీదైన సూడోఫిడ్రైన్ లాంటి సింథటిక్ డ్రగ్స్‌ను ఆ ముఠా నుంచి స్వాధీనం చేసుకున్నారు. 2019లో సీబీఐ కోర్టు అనికి 24 ఏళ్ల జైలు శిక్షను ఖరారు చేసింది. మనీల్యాండరింగ్ కేసులో అతనికి 2024లో మరో పదేళ్ల శిక్ష పడింది. ఒకప్పుడు భారతీయ రెజ్లింగ్‌లో బోలాను కింగ్ కాంగ్‌గా పిలిచేవారు. 1991 ఏషియా రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించాడు.

## విరాట్ కోహ్లి పబ్‌పై కేసు నమోదు



**బెంగళూరు, జూన్ 2 :** టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి కి చెందిన ఓ పబ్‌పై కేసు నమోదైంది. బెంగళూరులోని ఎమ్‌జీ రోడ్డులో ఉన్న కోహ్లికి చెందిన వన్ 8 కమ్యూన్‌లో స్మోకింగ్ జోన్ లేకపోవడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు కబ్బన్ పార్క్ పోలీసులు రెస్టారెంట్‌పై కేసు నమోదు చేశారు. కాగా, కోహ్లికి చెందిన ఈ పబ్‌పై కేసు నమోదు కావడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలో పలు కారణాలతో అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పబ్ నిర్ణీత సమయానికి మించి తెరిచి ఉండటంతో గతేడాది జులైలో కేసు బుక్ చేసిన విషయం తెలిసిందే. అర్ధరాత్రి భారీగా సౌండ్లు రావడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు కబ్బన్ పార్క్ పోలీసులు నగరంలోని రెస్టారెంట్లు, బార్లు, పబ్బులపై స్పెషల్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో ఎమ్‌జీ రోడ్డులోని వన్ 8 కమ్యూన్, చర్చ్ స్ట్రీట్‌లోని ఎంపైర్ రెస్టారెంట్, బ్రిగేడ్ రోడ్డులోని పాంజియో బార్ అండ్ రెస్టారెంట్లు అర్ధరాత్రి 1:30 గంటల వరకూ తెరిచి ఉంచడాన్ని గుర్తించారు. దీంతో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి అర్ధరాత్రి దాటినా తెరిచి ఉంచడంతో ఆయా రెస్టారెంట్లపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆ తర్వాత గతేడాది డిసెంబర్‌లో కూడా ఈ పబ్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. పబ్ నిర్వాహకులు ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనకు పాల్పడినట్లు బెంగళూరు బృహత్ మహా నగర పాలిక అధికారులు గుర్తించి నోటీసులు జారీ చేశారు.

## డ్రోన్ దాడి అద్భుతం: జెలెన్‌స్కీ



**కీవ్, జూన్ 2:** రష్యా భూభాగంలోకి చొచ్చుకెళ్లి నిర్వహించిన డ్రోన్ దాడిని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కొనియాడారు. ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందిస్తూ తమ సాయుధ దళాలు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించాయన్నారు. రష్యాకు చెందిన 40 విమానాలను ధ్వంసం చేసిన ఈ దాడికి స్పైడర్ వెబ్‌గా పేరు పెట్టినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన వరుసగా పోస్టులు చేశారు. 'ఇప్పుడే మా స్పెషల్ ఫోర్స్ అధిపతి వాసిల్ మలియుక్ అద్భుతమైన ఆపరేషన్ గురించి వెల్లడించారు. ఇది పూర్తిగా శత్రు భూభాగంలో లక్ష్యాలపై జరిగింది. ఉక్రెయిన్‌పై దాడులకు వాడుతున్న ఆయుధాలను ఎంపిక చేసి మళ్లీ ధ్వంసం చేశాం. రష్యాకు ఇది చాలా తీవ్రమైన నష్టం. ఆ దేశానికి ఇలా జరగాల్సిందే' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్‌కు చెందిన సెక్యూరిటీ సర్వీసెస్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సోమవారం తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో శాంతి చర్చలు జరగనున్న వేళ ఈ దాడులు చోటు చేసుకోవడం గమనార్హం. దాడుల కోసం ఉక్రెయిన్ డ్రోన్లను కంటెయినర్లలో రష్యాలోకి తరలించింది. అందుకే రష్యా భూభాగంలో 4,400 కిలోమీటర్ల లోపలికి చొచ్చుకొని వెళ్లి మరీ దాడులు చేయగలిగింది. మధ్యాహ్న సమయం లో ఇర్కుట్స్క్ ప్రాంతంలోని పలు వైమానిక స్థావరాలపై దాడులు చేయడంతో 41 యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయి. దీంతోపాటు ర్యాజన్, ముర్మన్స్క్ ప్రాంతాల్లోనూ ఉక్రెయిన్ డ్రోన్లతో దాడులు చేసిందని రష్యన్ అధికారులు తెలిపారు.

## సింధుప్రావిన్స్ హిందూ ఆలయ భూములు కబ్జా



**కరాచీ, జూన్ 2:** పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్సులో హిందువులు ఆదివారం ఆందోళన నిర్వహించారు. ఆ ప్రావిన్సులోని హైదరాబాద్ సిటీలో ఉన్న చరిత్రాత్మక ఆలయానికి చెందిన ఆరు ఎకరాల భూమిని కబ్జా చేసిన నేపథ్యంలో నిరసన చేపట్టారు. ముసా ఖతియాన్ జిల్లాలో ఉన్న టాండో జామ్ పట్టణంలో ఈ ఆందోళన జరిగింది. కరాచీకి 180 కిలోమీటర్ల దూరంలో ఆ ప్రాంతం ఉన్నది. ముసా ఖతియాన్‌లో ఉన్న శివాలయాన్ని ఆక్రమించి, అక్కడ అక్రమ కట్టడాన్ని నిర్మిస్తున్నట్లు హిందూ సంఘం నేత సీతల్ మేఘ్వార్ ఆరోపించారు. నిరసన ప్రదర్శలో మహిళలు, చిన్నారులు కూడా పాల్గొన్నారు. పాకిస్థాన్ దళిత్ ఇతెహద్ సంస్థ ఇచ్చిన పిలుపు మేరకు ఆందోళన నిర్వహించారు. శ్మశానవాటిక వద్ద కూడా నిర్మాణం జరుగుతున్నట్లు హిందూ నేత రామ్ సుందర్ తెలిపారు. నిర్మాణాలు చేపడుతున్న సింధ్‌లోని శక్తివంతమైన ఖాష్‌ఖేలీ వర్గానికి చెందిన బిల్డర్లపై చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే హైదరాబాద్ సిటీలో నిరసన చేపడుతామని ఓ హిందువు తెలిపారు.

## నోటీసులకు స్పందించని అమెరికా..రాయితీలకు కోత



**వాషింగ్టన్, జూన్ 2:** అమెరికాకు చెందిన కొన్ని రకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ఇటీవల ప్రపంచ వాణిజ్య సంస్థ(డబ్ల్యుటిఒ)కు వెల్లడించింది. ముఖ్యంగా భారత్ స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ప్రపంచ వాణిజ్య సంస్థ ద్వారా అమెరికాకు నోటీసులు ఇప్పించింది. కాగా ఆ నోటీసులను అగ్రరాజ్యం తిరస్కరించింది. బహుపాక్షిక వాణిజ్య నియమాలకు అనుగుణంగా లేదని పేర్కొంది. ఉక్కు, అల్యూమినియంపై తమ సుంకాలు భారత్ పేర్కొన్నట్లుగా 'భద్రతా చర్యలు' కాదని, జాతీయ భద్రతా పరిగణనలపై ఆధారపడి ఉన్నాయని తెలిపింది. ఈ విషయంపై న్యూఢిల్లీతో ఎటువంటి చర్చలు నిర్వహించబోమని ట్రంప్ యంత్రాంగంలోని అధికారులు వెల్లడించారు. దీంతో దామాషా ప్రకారం అమెరికా దిగుమతులకు ఇస్తున్న రాయితీలను తొలగించాలని భారత్ భావిస్తోంది. భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉక్కు, అల్యూమినియంలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు తొలుత ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ఈ సుంకాలను జూన్ 4 నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. దీనివల్ల 7.6 బిలియన్ దాలర్ల విలువైన భారత్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. దీంతో అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంబిస్తోందని తప్పుబడుతూ భారత్ ప్రపంచవాణిజ్య సంస్థను ఆశ్రయించింది.

## కొలరాడో మాల్‌లో దుండగుడి యాసిడ్ దాడి

**కొలరాడో, జూన్ 2:** అమెరికాపై ఉగ్రవాదులు మళ్లీ పంజా విసిరారు. కొలరాడోలోని ఓ మాల్‌పై దాడి చేశారు. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఇప్పటివరకు ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం సంభవించలేదని పోలీసులు వెల్లడించారు. ఇది ఉగ్రవాద చర్యగా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ నిర్ధారించింది. దీన్ని ఉగ్రదాడిగా భావిస్తున్నామని ఎఫ్బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ తెలిపారు. దీనిపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించినట్లు చెప్పారు. ఎఫ్బీఐ ఏజెంట్లు రంగం లోకి దిగారని, స్థానిక పోలీసు యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ దర్యాప్తు మొదలు పెట్టారని వివరించారు. కొలరాడో బౌల్డర్ లో గల పెరల్ స్ట్రీట్ మాల్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ దేశ కాలమానం ప్రకారం. మధ్యాహ్నం 1:26 నిమిషాలకు ఈ దాడి సంభవించింది. పెరల్ స్ట్రీట్ మాల్ లో ఓ సెలబ్రేషన్ లో పాల్గొన్న పాలస్తీనియన్లపై ఓ వ్యక్తి మొలొటొవ్ కాక్‌టెయిల్ వంటి కెమికల్ ను చల్లాడు. దీన్ని ఫైర్ బాంబ్స్‌గా ఆ తరువాత పోలీసులు నిర్ధారించారు. రెండు పెద్ద బాటిళ్లతో అతను సంఘటన స్థలానికి చేరుకోవడం, హఠాత్తుగా అక్కడున్న వాళ్లపై దీన్ని చల్లడానికి సంబంధించిన వీడియోలు విడుదల అయ్యాయి. ఈ ఘటనలో పలువురికి కాలిన గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తిని ఇజ్రాయెల్ మద్దతు దారుడిగా భావిస్తోన్నారు.



## కెనడా జీ7 సమావేశానికి భారత్ డుమ్మా!



**న్యూఢిల్లీ, జూన్ 2:** ప్రత్యేక ఖలిస్తాన్ ఉద్యమానికి మద్దతుగా ఉన్న వారికి మద్దతిస్తున్న కెనడా భారత్ తో దౌత్యసంబంధాలను తెంచుకుంటూ పోతోంది. గతంలో ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య తర్వాత ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగాక్షీణిస్తూవస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇరు దేశాలూ దౌత్యవేత్తల బహిష్కరణలు కూడా చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో కెనడాలో ప్రభుత్వం మారినా భారత్ వైఖరి మాత్రం మారేలా కనిపించడం లేదు. ఈ నెల 15 నుంచి 17 వరకూ కెనడాలో జీ7 శిఖరాగ్ర సదస్సు జరగబోతోంది. దీనికి ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, బ్రిటన్, జపాన్, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు హాజరవుతున్నాయి. ఈ మేరకు కెనడా పంపిన ఆహ్వానాల్ని ఆయా దేశాలు అంగీకరించాయి. అయితే భారత్ కు మాత్రం కెనడా నుంచి జీ 7 సదస్సుకు రావాలని ఆహ్వానం అందలేదు. జీ7 సభ్య దేశమైన భారత్‌కు కెనడా ఆతిధ్యదేశం హోదాలో ఆహ్వానం పంపాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకూ ఆహ్వానం రాలేదు. దీంతో భారత్ కూడా ఈ సదస్సు విషయంలో కీలక నిర్ణయం దిశగా అడుగులేస్తోంది. భారత ప్రధాని నరేంద్ర మోడీ కెనడాలో జరిగే జీ7 సదస్సుకు ఆహ్వానం అందినా వెళ్లకపోవచ్చని తెలుస్తోంది.

## సిసిలీలో మౌంట్ ఎట్నా అగ్నిపర్వతం విస్ఫోటం



**అంకారా, జూన్ 2:** ఇటలీలోని సిసిలీలో మంచుతో కప్పబడిన 'మౌంట్ ఎట్నా' అగ్నిపర్వతం విస్ఫోటనం చెందింది. దీంతో అగ్నిపర్వతం నుంచి బూడిద పెద్ద ఎత్తున ఎగిసిపడుతోంది. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 10 గంటలకు ప్రారంభమైన విస్ఫోటనం అర్ధరాత్రి మూడుగంటల తర్వాత గరిష్ఠ స్థాయికి చేరుకున్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. అగ్నిపర్వతం ఒక్కసారిగా బద్దలవడంతో పర్యాటకులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రాణ భయంతో అక్కడి నుంచి పరుగులు తీశారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. మరోవైపు అప్రమత్తమైన అధికారులు సమీప గ్రామ ప్రజలను, పర్యాటకులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కొన్ని గంటలుగా అగ్నిపర్వతం నుంచి బూడిద ఎగసిపడుతూనే ఉందని ఇలాగే కొనసాగితే మరిన్ని విస్ఫోటనాలు సంభవించే ప్రమాదం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . ఏడాదికి ఒకసారైనా ఈ అగ్నిపర్వతం విస్ఫోటనం చెందుతుందని అక్కడి అధికారులు చెబుతారు. ఎట్నా పర్వతం ఏటా సగటున 14 మిమీ (0.55 అంగుళాలు) చొప్పున మధ్యధరా సముద్రం వైపు కదులుతున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇక ఈ అగ్నిపర్వతం 2013లో యునెస్కో వారసత్వ జాబితాలో చోటుదక్కించుకోవడం విశేషం.

## ముస్లిం ఓట్లకోసమే ఆపరేషన్ సిందూర్‌ను వ్యతిరేకిస్తున్న మమత

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా!

**కోల్‌కతా, జూన్ 2:** ముస్లిం ఓటుబ్యాంకును సంతృప్తిపరచడానికే ఆపరేషన్ సిందూర్, వక్ఫ్ సవరణ చట్టాలను పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ వ్యతిరేకిస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా విమర్శించారు. బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో మతపరమైన అల్లర్లు రాష్ట్ర ప్రాయోజితమని, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన అనేకమంది సీనియర్ నాయకులు వాటిలో పాల్గొన్నారని ఆరోపించారు. ఆ అల్లర్లను ఎదుర్కొనేందుకు సరిహద్దు భద్రత దళాన్ని పంపిస్తామంటే తృణమూల్ సర్కార్ అంగీకరించలేదని, వారు వచ్చి ఉంటే హిందువుల్ని కాపాడటం వీలయ్యేదని చెప్పారు. కోల్‌కతాలో బిజెపి నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ఆడబిడ్డలు ముఖ్య మంత్రికి, తృణమూల్ కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పిస్తారు. బంగ్లాదేశ చొరబాటుదారుల కోసం సరిహద్దుల్ని మమత తెరిచి ఉంచారు. దేశభద్రతతో ముడిపడిన తదుపరి ఎన్నికల్లో రాష్ట్ర సర్కార్‌ను కూకటివేళ్లతో పెకిలించడానికి బిజెపి శ్రేణులు పాటుపడాలన్నారు.



## శర్మిష్టను విడుదల చేయాలి: ఢిల్లీ బార్‌కౌన్సిల్ డిమాండ్

**న్యూఢిల్లీ, జూన్ 2:** 'ఆపరేషన్ సిందూర్'పై కించపరిచే వ్యాఖ్యలు చేశారని న్యాయవిద్యార్థిని శర్మిష్ట పనోలిని పోలీసులు అరెస్టుచేసిన విషయం తెలిసిందే. కాగా ఆమెను వెంటనే విడుదల చేయాలని ఢిల్లీ బార్‌కౌన్సిల్ డిమాండ్ చేసింది. బార్ కౌన్సిల్‌చైర్మన్ సూర్యప్రకాష్ ఖత్రి మాట్లాడుతూ శర్మిష్ట చేసిన పోస్టువల్ల కొందరికి బాధ కలిగిన్పటికీ వెంటనే దానిని డిలీట్ చేసి క్షమాపణలు చెప్పినప్పటికీ ఇటువంటి చర్యలు తీసుకోవడం సరైంది కాదన్నారు. బాలీవుడ్ ప్రముఖుల మౌనాన్ని ప్రశ్నిస్తూ మే 14న శర్మిష్ట సోషల్ మీడియా వేదికగా చేసిన వీడియో పోస్ట్ తీవ్ర వివాదాస్పదమైంది. దీంతో తన పోస్టులు, రీల్స్ తొలగించి ఆమె క్షమాపణలు కోరారు.

## రైల్వే స్టేషన్‌లో బాంబులు పెట్టామని బెదరింపు కాల్స్



**జమ్ము, జూన్ 2:** జమ్మురైల్వేస్టేషన్‌ను బాంబులతో పేల్చివేస్తామని బెదిరింపు కాల్ రావడంతో ఆప్రాంతంలో భద్రతా బలగాలు విస్తృత స్థాయి తనిఖీలుచేపట్టాయి. జమ్ము మెయిన్‌స్టేషన్‌లో బాంబును పెట్టామని ఆగంతకులు ఫోన్లు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. పోలీసులు, రైల్వే పోలీసులు వెనువెంటనే రంగంలోకి దిగి మొత్తం స్టేషన్‌లో తనిఖీలుచేసారు. ప్రస్తుతం ఫోన్‌చేసిన వ్యక్తి ఎవరై ఉంటారన్న అంశంపైనే సాంకేతిక అంశాలపరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ గాలింపు కొన్ని గంటలపాటు రైల్వేస్టేషన్‌లో ప్రతి విబాగాన్ని తనిఖీలుచేసారు. ఆదివారం రాత్రినుంచి సోమవారం వరకూ ఇదే తనిఖీలుకొనసాగాయి. పోలీస్ జాగిలాలు, మెటల్ డిటెక్టర్లు వంటివాటితో తనిఖీలు నిర్వహించారు. సీనియర్ అధికారులు, రైల్వే సీనియర్ అధికారులు సైతం ఆఘమేఘాలమీద స్టేషన్‌కువచ్చి తనిఖీలను పర్యవేక్షించారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
3-6-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 122 పేజీలు: 16 వెల: 6.50

వరదలతో మణిపూర్ అతలాకుతలం

నాన్ బెయిలబుల్ వారంటుపై జార్ఖండ్ హైకోర్టుకు రాహుల్

4లో

# కొల్లేరును రక్షించుకుందాం

## ● ప్రజల సమస్యకు మానవీయ కోణంలో పరిష్కారం ● ఉప్పుటేరు డ్రెయిన్ అడ్డంకుల తొలగింపునకు తక్షణ చర్యలు ● 5న రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కల ప్లాంటేషన్ ● సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యావరణ టపరంగా కీలకమైన కొల్లేరు సరస్సును పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇదే సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్య లను మానవీయ కోణంలో చూసి పరిష్కరించా ల్సిన అవసరం ఉందని సిఎం అన్నారు. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదే శాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సిఎం చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. కొల్లెరు సరస్సుకు సంబంధించిన అనేక అంశాలు సమీక్ష సమావేశం లోనే ఆరా తీసారు. సరస్సుకు సంబంధించిన నివేదికలను ఆయన క్షుణంగా అధ్యయనం చేసారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు. కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటు న్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టు దలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యే లతో సమీక్ష చేశారు.

ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ... కాలుష్య ప్రక్రియకు అడ్డుకట్ట పడాలన్నారు.కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే ప్రక్రియకు బ్రేక్‌పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగిం చాలి. నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రం లోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలి" అని సిఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమ స్యలపై మాట్లాడుతూ..కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సిఇసిని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యా చరణ ప్రారంభించాలి" కొల్లేరు సదస్సు ఆంధ్రా ప్రాంతానికి అత్యంత గుర్తింపు తెచ్చిన లేక్ అన్నారు. ఈలేక్‌ను సుందరంగా తీర్చి దిద్దుకోవాలి. ఆయా తరుణాల్లో దేశ విదే >>6



వంగాల అజయ్ రెడ్డి



రజత్ గుప్తా



దేవదత్ మాఝ్జి

## జెఇఇ అడ్వాన్స్‌డ్-2025లో తెలుగు విద్యార్థుల హవా

### ఇడబ్ల్యుఎస్‌లో వంగాల అజయ్ రెడ్డి ఫస్ట్ ర్యాంక్
### ఒబిసి-ఎన్‌సిఎల్‌లో జ్ఞానరుత్విక్‌సాయి టాప్
### ఆలిండియా మొదటి ర్యాంక్ రజత్ గుప్తా
### వడ్లమూడి లోకేష్ ఆలిండియా టెన్త్
### నేటినుంచి జోసా కౌన్సెలింగ్ ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీల్లో బిటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జెఇఇ) అడ్వాన్స్‌డ్-2025 ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. జనరల్-ఇడబ్ల్యూఎస్ కోటాలో వంగాల అజయ్‌రెడ్డి ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సాధిం చగా, ఒబిసి-ఎన్‌సిఎల్ కోటాలో ధర్మన జ్ఞాన రుత్విక్ సాయి ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు. జెఇఇ అడ్వాన్స్‌డ్-2025లో రజత్‌గుప్తా 332 మార్కులతో ఆలిం >>6

## రేపు సంక్రాంతి, దీపావళి కలిపి చేసుకుందాం

### 4తో కూటమి సర్కార్‌కు యేడాది పూర్తి: డి.సిఎం పవన్



**విజయవాడ, జూన్2, ప్రభాత వార్త ప్రతినిధి:** కేంద్రంలో ప్రధాని మోడీ నేతృత్వంలో, రాష్ట్రంలో కూటమి సారథ్యంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి జూన్ 4న ఏడాది పూర్తి కానున్న నేపథ్యంలో ఆ రోజును సంక్రాంతి, దీపావళి పండుగల కలబోతగా చేసుకోవాలని జనసేన నాయకులు, కార్యకర్తలకు ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. జూన్ 4న వాకిళ్లను రంగవల్లులతో అలంకరించండి. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించండి. వైఎస్సార్సీ నేత పీడవిరగడై ఆ రోజుకు ఏడాది పూర్తయిన సందర్భంగా సాయంత్రం ఇళ్ల ముందు దీపాలు వెలిగించి, బాణసంచా కాల్చండి. ఈ వేడుకల్ని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసి, విస్తృతంగా డిజిటల్ ప్రచారం చేప >>6



సోమవారం న్యూఢిల్లీలో ప్రధానిమోడీతో భేటీ అయిన పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా

## ఉగ్రవాదం, సైబర్‌నేరాలపై భారత్-పరాగ్వే ఉమ్మడిపోరు

### ద్వైపాక్షిక భేటీలో ప్రధానిమోడీ,పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా

**న్యూఢిల్లీ, జూన్ 2 :** ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశం మరియు పరాగ్వే ఐక్యంగా ఉన్నాయని మరియు సైబర్ నేరాలు మరియు మాదకద్రవ్యాల అక్రమ రవాణావంటి ఉమ్మడి సవాళ్లను ఎదుర్కోవ డానికి ఐక్యంగా పనిచేయడానికి అపారమైన అవ కాశం ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సోమవారం అన్నారు. పరాగ్వే అధ్యక్షుడు శాంటి యాగో పెనా పలాసియోస్‌తో ప్రతినిధి బృందం స్థాయి చర్చలలో మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. మొత్తం సహకారాన్ని విస్తరించే మార్గాలను అన్వే షించడానికి పెనా ఈ ఉదయం మూడు రోజుల భారతదేశ పర్యటనకు ఢిల్లీ చేరు >>6

## నదులు, కాలువల్లో జలరవాణా

### విజయవాడలో బోట్ మారథాన్‌ను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి జనార్ధన్ రెడ్డి



సోమవారం విజయవాడ కృష్ణానదిలో బోట్ మారధాన్ జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా, గోదావరిసహా నదులు, సాగునీటి కాలువల్లో జలర వాణా చేపడతామని ఎపి రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి తెలిపారు ..జల రవాణా ద్వారా ప్రయాణికులను తక్కువ ఖర్చుతో సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు తగిన ప్రణాళికలు రచి స్తున్నాము.. రాష్ట్రంలోని జలరవాణా మార్గాలు.. జల రవాణాకు ఉన్న అపారమైన అవకాశాలపై ముఖ్యమంత్రికి ఒక నివేదిక సమర్పించి అనంతరం అవసరమైన చర్యలు చేపడతామన్నారు.

విజయవాడలోని పున్నమి ఘాట్‌లో ఆంధ్రప్రదేశ్ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వ హించిన "బోట్ మారథాన్" కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఏర్పాటు చేసి నేటికి 2 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయవాడ ప్రకాశం బ్యారేజ్ ఎగువన "బోట్ మారథాన్" కార్యక్రమంను జెండా ఊపి మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు.

ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పున్నమి ఘాట్‌కు విచ్చేసిన మంత్రి బిసి జనార్ధన్ రెడ్డికి ఎపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ తదితరులు ఘన స్వాగతం పలికారు..ఈ సందర్భంగా కృష్ణా నదిలో ఎపి టూరిజంబోటులో పున్నమి ఘాట్‌నుంచి గొల్లపూడి వరకుమంత్రి బిసి జనార్ధన్ రెడ్డి ప్రయాణించారు. బోటు ప్రయాణంలో భాగంగా.. కొద్దిసేపు బోటును డ్రైవ్ చేసి అందరిని మంత్రి ఆశ్చర్యపరిచారు,"బోట్ మారథాన్" కార్యక్రమంలో భాగంగా కృష్ణానదిలో తమ విన్యాసాలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. కృష్ణానదిలో తమ బోటు విన్యాసాలతో ఆహూతులను అబ్బురపరిచిన చిన్నారులను ప్రత్యేకంగా మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి అభినందించారు...ఈ "బోట్ మారథాన్" కార్యక్రమంలో మంత్రితో పాటు పాల్గొన్న సంస్థ ఛైర్మన్ జెడ్. శివప్రసాద్, ఎపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ ఎపి మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, సంస్థ సిఇ రాఘవరావు పాల్గొన్నారు. ఇక ఆంధ్ర ప్రదేశ్ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ రెండవ వార్షికోత్సవం సంద ర్భంగా బోటులో మంత్రి జనార్దన్‌రెడ్డి కేక్ >>6

## కాపు ఉద్యమకారులకేసులపై హైకోర్టులో అప్పీలు

### హోంశాఖ నుంచి ఉత్తర్వులు జారీ

**విజయవాడ, జూన్ 2:** కాపు ఉద్యమకారులపై గత ప్రభుత్వ హయాంలో జరిగిన కేసులను కొట్టివేస్తూ ఇచ్చిన తీర్పుపై హైకోర్టులో అప్పీలు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. హైకోర్టులో అప్పీలుచేయాలని పిపిని ఆదేశిస్తూ హోంశాఖ ఉత్తర్వులు జారీచేసింది. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కాపు ఉద్యమ కారులపై కేసులు కొట్టివేస్తూహైకోర్టు తీర్పు వెలువరించింది.

తాజాగా కూటమి ప్రభుత్వం మళ్లీ తుని ఘటనలో కాపు ఉద్యమకారుల కేసులు విచారించేందుకు సిద్ధమైంది. కాగా ముద్రగడ సహా ఉద్యమకారులపై కేసులు కొట్టేస్తూ గతంలో కోర్టు తీర్పుచెప్పింది. ఈ తీర్పుపై మళ్లీ అప్పీలుకువెళ్లాలని రాష్ట్రప్రభుత్వ నిర్ణయంపై కాపు ఉద్యమకారులు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తున్నారు.

## అమరావతిలో వినూత్న బస్‌స్టేషన్లు

### 165 ఎకరాల్లో నిర్మాణం

### రాయలసీమ, ఉత్తరాంధ్ర, హైదరాబాద్ నుంచి వచ్చే బస్సులకోసం మూడు టెర్మినల్స్

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని పరిధిలోకి వచ్చే నవనగరాలల్లో అత్యాధునిక బస్‌స్టేషన్లు, డిపోలు నిర్మాణాన్ని ఆర్టీసీ చేపట్ట నున్నది వీటన్నింటికి 165 ఎకరాలు కేటాయింపు కోరుతూ సిఆర్‌డిఎ (క్రడా)కు ఆర్టీసీ ప్రతిపాదనలను పంపనున్నది. రాజధాని అమరావతికి ముమ్ముందు ప్రజలరాకపోకలు పెద్ద ఎత్తున పెరగనుండటంతో.. అక్కడ ఒ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ప్రయాణించేందుకు వీలుగా అవసరమైన రవాణా సదుపా యాలు కల్పించడంపై ఎపిఎస్‌ఆర్టీసిదృష్టిపెట్టింది. బస్టాండ్లు, డిపోలు, టెర్మినల్స్ నిర్మాణానికి వీలుగా భూములు కేటాయింపు జరిగేలా ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఇప్పటికే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు,తదితరాలకు సిఆర్‌డిఎ పరిధిలో భూములు కేటాయించారు. బస్టాండ్లు వంటివి ప్రజలకు అందుబాటులో ఉండే చోట నిర్మించాల్సి ఉంటుంది. అందుకే వీటి కోసం ఇప్పటి నుంచే భూములు తీసుకోవాలని ఆర్టీసి భావిస్తోంది. దీనికి సంబంధించి ప్రతిపాదలు సిద్ధంచేసింది. ఈ ప్రతిపాదనలను అనుసరించి బస్టాండ్లు, డిపోలకు 90 ఎకరాలు,అమరావతి మహానగర పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం... పరిపాలన, న్యాయ, ఆర్థిక, విజ్ఞాన, ఎలక్ట్రానిక్స్, ఆరోగ్య, క్రీడా, మీడియా, పర్యాటక రంగాల పేరిట నవ నగరాలు నిర్మిస్తోంది.

ఈ తొమ్మిదినగరాల్లో ఒకో బస్టాండ్, దానికనుగుణంగా డిపోనిర్మించనున్నారు. బస్టాండ్‌కు 5 ఎకరాలు,డిపోకు 5 ఎకరాలు చొప్పున అవసరం ఉంటుందని ప్రతిపాదిస్తున్నారు. ఈ డిపోలకు చెందిన బస్సులను ఆయా నగరాల మధ్య నడపడంతో పాటు,రాజధాని ప్రాంతం నుండి ఇటు విజయవాడ అటు గుంటూరుకు రాకపోకలు సాగించే వారి కోసం నడిపిస్తారు. మొత్తం3 ప్రాంతాల్లో ఇంటర్‌ఛేంజ్ టెర్మినల్స్ ఏర్పాటు చేస్తారు.దూర ప్రాంతాల నుంచి అమరావతికి రాకపోకలు సాగించేవారికి ఇబ్బందులు లేకుండా మూడు చోట్ల ఇంటర్‌ఛేంజ్ టెర్మినల్స్ నిర్మించాలని ఆలోచనలో ఆర్టీసీ ఉంది. ఉత్తరాంధ్ర, విశాఖ వైపు నుండి వచ్చే బస్సు కోసం ఒకటి,రాయసీమ జిల్లాలు, చెన్నై, బెంగుళూరు వైపు నుండి వచ్చే బస్సుల కోసం మరొకటి,హైదరాబాద్ వైపు నుండి వచ్చే బస్సుల కోసం ఇంకొటి కలిపి మొత్తం మూడు టెర్మినల్స్ అవసరమని అంచనా అధికారులు వేశారు.అమరావతికి మూడు వైపుల దూర ప్రాంతాల నుండి వచ్చే బస్సులు...రాజధాని లోపలి వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా టెర్మినల్స్ అందూటులోకి తీసుకొస్తారు. ఇక్కడి నుండి సిటీ బస్సుల్లో రాకపోకలు సాగించేలా చూస్తారు.ఒక్కో టెర్మినల్‌కు 25 ఎకరాలు చొప్పున మూడింటికి కలిపి 75 ఎకరాలు అవసరమని అభిప్రాయపడుతున్నారు.

## 21న విశాఖ వేడుకతో 'యోగా'కు మహర్దశ

### 2 కోట్ల ఆంధ్రులకు యోగాలో శిక్షణ
### రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం
### వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక పర్యవేక్షణ




**ప్రభాతవార్త,ప్రతినిధి-విజయవాడ బ్యూరో:** భార తీయ యోగా విశ్వవాప్తంగా జనాదరణ పొందే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కసర త్తులు చేస్తున్నాయి. యోగా ఖ్యాతిని విశ్వవ్యా ప్తంగా ఇనుమడింపచేసేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా 'యోంగాంధ్ర కార్యక్రమానికి రూపకల్పన చేసింది. యోగా ప్రతిష్ఠను పతాకస్థాయిలో చేర్చే ప్రక్రియలో భాగంగా.. అంతర్జాతీయ యోగా దేను పురస్క రించుకొని ఈనెల21న విశాఖలో 'యోగాంధ్ర ముగింపు సభను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సభకు ప్రధాని నరేంద్ర మోడీని ముఖ్యఅతిథిగా ఆహ్వానించి, భారతీయ యోగాకు ప్రపంచ స్థాయి ప్రాచుర్యం కల్పించే దిశగా ప్రయ త్నాలు ఆరంభించింది. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రభుత్వ శాఖలను సమన్వయపర్చి ఒక నెలపాటు రాష్ట్ర వ్యాప్తంగా.. సన్నాహక ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోంది. జూన్ 21 నాటి ప్రపంచ యోగాడేను పురస్కరించుకొని దేశీయంగా పలు ప్రతిష్ఠాత్మక కర్యాక్రమాలు చేపట్టాలని రాష్ట్రా లకు పిలుపునిచ్చింది. ఆమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో 'యోగాంధ్ర పేరుతో ప్రత్యేక తరహా కార్యక్రమాన్ని రూపొందించి ఊరూ,వాడా అమ లుకు శ్రీకారం చుట్టింది. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా హాజరుకానున్న యోగాడే విశాఖ సభకు కనీసంగా 5లక్షల పై చిలుకుగానే జనాలను సమీకరించేందుకు రాష్ట్ర సర్కారు ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించింది. 2047 స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ మేరకు సర్వులకు సంపూర్ణ ఆరోగ్యం అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిస్తుంది.'యోగాంధ్ర విజయవంతానికి అన్నీ అంచెల్లో ప్రభుత్వ యంత్రాగాన్ని, వివిధ ప్రభుత్వ విభాగాలను,శాఖలను భాగస్వాములను చేస్తోంది.

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక పర్యవేక్షణ**

మే 21 నుంచి జులై 21 వరకు.. గ్రామ స్థాయి మొదలుకొని, మండల,డివిజన్ స్థాయిలోనూ, ఆపై జిల్లాస్థాయిలోనూ నెలపొడవునా కొనసాగే విధంగా,యోగాలో ప్రత్యేకశిక్షణతో పాటు, >>6

## చంద్రబాబు యేడాది పాలనలో దిగజారిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

### -మాజీ సిఎం జగన్

**విజయవాడ జూన్ 2,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు పాలన ఏడాదికి చేరువవుతున్న వేళ... వైఎస్సార్‌సి అధినేత,మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అసక్తికర వ్యాఖ్య చేశారు. దశా బ్దాల అనుభవానికి ఏమైందని.. ఈ ఏడాది కాలంలోనే అడ్డగోలుగా అప్పులు చేసినా ప్రజలకు ఎలాంటి మంచి చేయలేకపోయారని ఎక్స్ ఖాతాలో లెక్కలతో సహా సోమవారం ఆయన ఒ పోస్ట్ చేశారు. ఏడాది పాలనలో ఎపి ఆర్థిక స్థితి.. చంద్రబాబు ప్రభుత్వం దిగజార్చ డంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'చంద్రబాబు దశాబ్దాల మీ అనుభవా నికి ఏమైంది? రాజకీయానుభవంతో >>6

## లారీని ఢీకొన్న కారు

### ఒకే కుటుంబంలోని ఐదుగురు దుర్మరణం

### మృతుల్లో ఐదేళ్ల చిన్నారి, ఎడిబి రహదారిపై దుర్ఘటన

**రాజమహేంద్రవరం సిటీ జూన్ 2, ప్రభాతవార్త:** రంగంపేట మండలం వడిశలేరు ఎడిబి రహదారిపై ఘోరప్రమాదం జరిగింది. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన బావమరిది, అక్క వారి పిల్లలు ఉన్నారు. మృతుల్లో ఐదేళ్ల చిన్నారి ఉంది. రాజానగరం మండలం రఘునాధపురం చెందిన రేలంగి శివన్నారాయణ (45), ఇతని భార్య దేవి(32), కుమార్తెలు హర్షిత( 12), వర్షిత రాజమహేంద్రవరం రూరల్ మండలం పిడుంగొయ్యిలో నివాసం ఉంటున్న బావమరిది తీగిరెడ్డి శివ (42), ఇతని భార్య భవానీ కుమార్తె ఐదేళ్ల చిన్నారి సాన్వి అందరూ కారులో కాకినాడ బీచ్ వెళ్లి సంతోషంగా గడిపి ఇంటికి తిరిగి సోమవారం సాయంత్రం వస్తున్నారు. మార్గమధ్యంలో రంగంపేట మండలం వడిశలేరు ఎడిబి రహదారి పెట్రోల్ బంక్ సమీపంలో ఆగి ఉన్న పాల లారీని వేగంగా ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో శివన్నారాయణ, దేవి, హర్షిత, బావమరిది శివ, ఇతని ఐదేళ్ల కుమార్తె సాన్వి అక్కడికక్కడే మృతి చెందారు. తలకు తీవ్ర గాయాలైన భవానీ, వర్షిణిలను చికిత్స కోసం రాజమహేంద్రవరం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరి పరిస్థితి విషమంగా ఉందని బంధువులు తెలిపారు. హర్షిత, వర్షిత కవలపిల్లలు. మృత్యువు ఇద్దరినీ విడదీసింది. జీవితకాలం తోడుగా ఉండాల్సిన బావ బావమరిది మృత్యువులో కలిసి ఆఖరి ప్రయాణం చేశారు. మృతదేహాలను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులను చూసి హృదయవిషాదంగా బంధువులు భోరున రోదించారు. దీనిపై రంగంపేట పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సోమవారం లేపాక్షి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

# లేపాక్షి ఛైర్మన్‌గా డాక్టర్ పసుపులేటి బాధ్యతలు

## హస్తకళల అభివృద్ధి పవన్ కల్యాణ్ ఆకాంక్ష అన్న మంత్రి నాదెండ్ల

**విజయవాడ, జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హస్త కళల అభివృద్ధి సంస్థ (లేపాక్షి) ఛైర్మన్‌గా తిరుపతి జనసేన నేత డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ లేపాక్షి కేంద్ర కార్యాలయంలో కుటుంబ సభ్యులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి కార్యకర్యల సమక్షంలో సందడిగా ఈ కార్యక్రమం జరిగింది. సంస్థ ఎండి విశ్వ మనోహరన్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహింపచేసి సంస్థ గురించి నూతన ఛైర్మన్‌కు వివరించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ హస్తకళల పట్ల ఎంతో మక్కువ కలిగిన తమ అధినేత పవన్ కల్యాణ్ తనకు ఈ అవకాశం కల్పించటం తన భాధ్యతలను పెంచిందన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో హస్తకళాకారుల ఉన్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు. లేపాక్షి ప్రదర్శన శాలలను విస్తరింపచేసి విక్రయాలు పెరిగేలా ప్రయత్నిస్తామన్నారు. కనుమరుగవుతున్న కళలకు జీవం పోసేలా ఆసక్తి కలిగిన యువతకు ప్రత్యేక శిక్షణలు ఏర్పాటు చేసి వారిని కళాకారులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని హరి ప్రసాద్ తెలిపారు. లేపాక్షి ఉన్నతికి, ఆర్థిక పురోగమనానికి తనకున్న రెండు సంవత్సరాల కాలాన్ని సద్వినియోగం చేసుకుంటానని పసుపులేటి పేర్కొన్నారు.

# రూ.3673 కోట్లతో ఐదు అడ్మినిస్ట్రేషవ్ టవర్ల నిర్మాణానికి టెండర్లు ఖరారు

## రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ

**సచివాలయం,జూన్ 2,ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతి కోర్ క్యాపిటల్ ఏరియాలో రూ.3673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి ఎల్-1 టెండర్లు ఖరారు చేస్తూ సీఆర్డిఏ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.రూ.882కోట్లతో నిర్మించే జిఎడి టవర్ నిర్మాణాన్ని ఎన్‌సిసి, రూ.1487కోట్లతోనిర్మించే హెచ్‌ఓడి టవర్ 1 అండ్ 2 నిర్మాణాన్ని షాపూర్జి అండ్ పల్లోంజి మరియు రూ.1304కోట్లతో నిర్మించే హెచ్‌ఓడి టవర్ 3అండ్ 4 నిర్మాణాన్ని ఎల్అండ్‌టి కంపెనీలు దక్కించుకున్నాయని త్వరలో నిర్మాణ పనులనుకూడా ప్రారంభిస్తాయని ఆయన తెలిపారు.సోమవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 48వ సీఆర్డీఏ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని,ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించిన పలు టెండర్లను ఆమోదించడం జరిగిందన్నారు.

# తెలుగు విద్యార్థుల హవా

>> డియా మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. ఐఐటి ఢిల్లీ జోన్‌కి చెందిన రజత్ గుప్తా మొదటి ర్యాంక్ సాధించాడు. జెఇఇ అడ్వాన్స్‌డ్-2025 ఫలితాలను ఐఐటి కాన్పూర్ సోమవారం విడుదల చేసింది. జెఇఇ అడ్వాన్స్‌డ్‌కి దేశంలో 1,87,223 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,80,422 మంది పరీక్షకు హాజరయ్యారు. అందులో 54,378 మంది అర్హత సాధించారు. 1,43,810 మంది బాలురు అడ్వాన్స్‌డ్‌కి దరఖాస్తు చేసుకోగా వారిలో 1,39,085 మంది పరీక్షకు హాజరైతే అందులో 44,974 మంది అర్హత సాధించారు. బాలికల్లో 43,413 మంది బాలికలు పరీక్షకు దరఖాస్తు చేసుకుంటే అందులో 41,337 మంది పరీక్షకు హాజరయ్యారు. అందులో 9404 మంది అర్హత సాధించారు.

**ఐఐటి హైదరాబాద్ జోన్ విద్యార్థుల సత్తా..**

జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఐఐటి హైదరాబాద్ జోన్ విద్యార్థులు సత్తాచాటారు. కేటగిరీ వారి ర్యాంకుల్లో ఇడబ్ల్యూఎస్ ఆలిండియా టాపర్‌గా వంగాల అజయ్‌రెడ్డి, ఓబీసీ-ఎన్‌సీఎల్ ఆలిండియా టాపర్‌గా ధర్మాన జ్ఞాన రుత్విక్ సాయి నిలిచారు. ఐఐటి ఢిల్లీ జోన్ విద్యార్థి రజిత్ గుప్తా 332 మార్కులతో ఆలిండియా టాపర్‌గా నిలిచాడు. ఐఐటి ఖరగ్‌పూర్ జోన్ విద్యార్థి దేవదత్ మాఝ్జి 312 మార్కులతో ఆలిండియా మహిళా టాపర్‌గా నిలిచాడు. ఐఐటి హైదరాబాద్ జోన్ విద్యార్థి అర్నవ్ సింగ్ 319 మార్కులతో ఆలిండియా 9వ ర్యాంకుతో పాటు హైదరాబాద్ జోన్ టాపర్‌గా నిలిచాడు. ఐఐటి హైదరాబాద్ జోన్ విద్యార్థి వడ్లమూడి లోకేష్ 317 మార్కులలో ఆలిండియా 10వ ర్యాంకును కైవసం చేసుకున్నాడు. అనిరుద్‌రెడ్డి ఆలిండియా 20వ ర్యాంక్‌ను, కే రసజ్ఞ హైదరాబాద్ జోన్ మహిళా టాపర్‌తోపాటు, ఆలిండియా 78వ ర్యాంకును సొంతం చేసుకుంది.

ఐఐటి హైదరాబాద్ జోన్ నుంచి రికార్డుస్థాయిలో విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. మొత్తం ఏడు జోన్లు ఉండగా, హైదరాబాద్ జోన్ నుంచి ఈ సారి రికార్డుస్థాయిలో 12,946 మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. ఐఐటి హైదరాబాద్ జోన్ పరిధిలో తెలంగాణ, ఎపి, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలున్నాయి. అడ్వాన్స్‌డ్‌లో టాప్ 10, టాప్ 100లోను తెలుగు విద్యార్థులు సత్తాచాటారు. మిగతా జోన్లతో పోల్చితే మన దగ్గరి నుంచే టాప్ 500లో అత్యధికులు నిలిచారు. టాప్ 10లో ఐఐటి హైదరాబాద్ జోన్ నుంచి ఇద్దరు విద్యార్థులున్నారు. టాప్ 100లో 23 మంది, టాప్ 200లో 57 మంది ఐఐటి హైదరాబాద్ జోన్ విద్యార్థులున్నారు. టాప్ 300లో 78 మంది, టాప్ 400లో 116, టాప్ 500లో 136 మంది ఐఐటి హైదరాబాద్ జోన్ విద్యార్థులున్నారు.

జోన్ల వారీగా క్వాలిఫై అయినవారి వివరాలను పరిశీలిస్తే.. ఐఐటి హైదరాబాద్ జోన్ 12,946మంది, ఐఐటి ఢిల్లీ 11,370 మంది, ఐఐటి బాంబే 11,226 మంది, ఐఐటి రూర్కీ 5,454 మంది, ఐఐటి ఖరగ్‌పూర్ 5,353 మంది, ఐఐటిత కాన్పూర్ 5,295 మంది, ఐఐటి గుహవాటి 2,743 మంది ఉన్నారు.

**నేటి నుంచి జోసా కౌన్సెలింగ్..**

ఐఐటిలు, ఎన్‌ఐటిల్లోని సీట్ల భర్తీకి నిర్వహించే జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ (జోసా) కౌన్సెలింగ్ నేటి(మంగళవారం) నుంచి ప్రారంభంకానుంది. మొత్తం 6 విడతల్లో సీట్లను భర్తీచేస్తారు. మంగళవారం నుంచే మొదటి విడుద ఆప్షన్లు ఎంచుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ నెల 14న మొదటి రౌండ్, 21న రెండో రౌండ్, 28న మూడో రౌండ్, జూలై 4న నాలుగో రౌండ్, జూలై 10న ఐదో రౌండ్ చివరిగా జూలై 16న ఫైనల్ రౌండ్ సీట్లను కేటాయిస్తారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఐఐటీల్లో 17,740 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక్ ఎన్‌ఐటీల్లో 24,229, ట్రిపుల్ ఐటీల్లో 8,546, గవర్నమెంట్ ఫండెండ్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్స్‌లో 9,402 చొప్పున సీట్లు అందుబాటులో ఉన్నాయి.

**ఆలిండియా టాప్-10 ర్యాంకర్ల వివరాలు..**

రజిత్ గుప్తా 332 మార్కులతో మొదటి ర్యాంక్ సాధించగా, 332 మార్కులతో సాక్షం జిందాల్ 2వ ర్యాంక్‌ను, 330 మార్కులతో మజీద్ ముజాహిద్ హుస్సేన్ 3వ ర్యాంక్, 327 మార్కులతో పార్థ్ మందర్ వార్తక్ 4వ ర్యాంక్, 324 మార్కులతో ఉజ్వల్ కేసరి 5వ ర్యాంక్, 321 మార్కులతో అక్షత్ కుమార్ చౌరాసియా 6వ ర్యాంక్, 321 మార్కులతో సాహిల్ ముఖేష్ దీనివీ 7వ ర్యాంక్, 319 మార్కులతో దేవేష్ పంకజ్ భయ్యా 8వ ర్యాంక్, 319 మార్కులతో అర్ణవ్ సింగ్ 9వ ర్యాంక్, 317 మార్కులతో వడ్లమూడి లోకేష్ 10వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నారు.

# కొల్లేరును రక్షించుకుందాం

>> శాల నుంచి తరలివచ్చే విదేశీ పక్షులకు రక్షణ కల్పించాలన్నారు. వీటితో ఇతర పక్షులను ఆకర్షించే దిశలో చర్యలుండాలన్నారు అని సిఎం చంద్రబాబు అన్నారు. సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు అధికారులు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.

**జూన్ 5న కోటి మొక్కల ప్లాంటేషన్**

రాష్ట్రంలో పచ్చదనాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. రాష్ట్రాన్ని హరితాంధ్రగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మనం ఎన్నో పర్యావరణ ఉద్యమాలు చేసామన్నారు.మొక్కల పెంపకానికి,వనాలను తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకున్నామన్నారు.గత ప్రభుత్వం అన్నింటిని విధ్వంసం చేసింది. మళ్లీ మన రాష్ట్రమయం చేద్దామన్నారు. రాష్ట్రంలో పచ్చదనంపై సచివాలయంలో సిఎం చంద్రబాబు ఈ అంశంపై సమీక్షించారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సిఎం ఆదేశించారు. ఇందులో కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములవ్వాలని కావాలని, విద్యాసంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా ట్రీ గార్డులతో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఇది గతేడాది 29 శాతం వరకు గ్రీన్ కవర్ ఉందని, ఈ ఏడాదికి 30.5 శాతానికి పెరిగిందని సిఎం అన్నారు. ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంతంతో సహా రాష్ట్రంలో పచ్చదనం 2033 నాటికి 37 శాతానికి, 2047కి 50 శాతానికి చేరుకునేలా కార్యాచరణ ఉండాలన్నారు. ప్రతి ఏడాది కనీసం 1.5 శాతం మేర గ్రీన్ కవర్ పెరగాలన్నారు. సిఆర్‌డిఏ పరిధిలో ఫారెస్ట్‌తో కలిపి ఎంత గ్రీన్ కవర్ ఉందో స్పష్టమైన సమాచారం శాటిలైట్ల సాయంతో సేకరించాలని, అలాగే ప్రతీ ప్లాంట్‌ను ట్యాగ్ చేయాలన్నారు. రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో ఉండాలని, మొక్కలు నాటి వదిలేయడం కాకుండా వాటిని పరిరక్షించే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు అవసరమైతే సామాజిక బాధ్యత కింద కార్పొరేట్ సంస్థలు ముందుకువస్తే వారికి అవకాశం కల్పించే విధానం తీసుకురావాలని సూచించారు. అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను మియావకీ తరహాలో పచ్చదనంపెంచి, 3 ఏళ్లలో ఫలితాలు కనబడాలన్నారు.

# 'యోగా'కు మహర్దశ

>> భిన్న రకాల ప్రచార కార్యక్రమాలను చేపట్టింది. ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ స్థాయిల్లో యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతం అయ్యేవిధంగా తగు కృషి చేస్తున్నారు. యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణ అంశమై ఆయన ప్రభాతవార్త ప్రతినిధితో తాజాగా వాటి వివరాలు పంచుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష మేరకు రాష్ట్రంలో 'యోగాంధ్ర కార్యక్రమాలను వివిధ స్థాయిల్లో ప్రభుత్వ శాఖాలన్నీ సమన్వయంతో నిర్వహిస్తున్నాయన్నారు. ఇప్పటి వరకు1 కోటీ 68లక్షల మంది, యోగా శిక్షణ పట్ల ఆసక్తి కనబరుస్తూ తమ పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. వివిధ స్థాయుల్లో శిక్షణ ఇచ్చేందుకు 1లక్షా 40వేల మంది యోగా నిపుణులు నియమితులయ్యారని, వారు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చేరుకొని నమోద చేసుకున్న ఔత్సాహికులకు యోగాలో పూర్తి శిక్షణ ఇస్తారని కృష్ణబాబు తెలిపారు. అన్నీ విభాగాల్లో నైపుణ్య సర్టిఫికెట్లు శిక్షకులకు అందిస్తామన్నారు. యోగా పట్ల మరింత అవగాహన కల్పించేందుకు గాను 26 జిల్లాల్లో 26 థీములతో విభిన్న ప్రచార కార్యక్రమాలు 26 రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయికి చేరి.. విజేతలుగా నిలిచి వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి విశాఖ సభకు ఆహ్వానిస్తుందని, విజేతలైన వారందరిని ప్రధాని నరేంద్ర మోడీతో ముఖాముఖి భేటీ అయ్యే అరుదైన అవకాశం కల్పిస్తుందన్నారు. యోగాంధ్ర ముగింపు కార్యక్రమంలో భాగంగా జూన్ 21న విశాఖ ఆర్.కే.బీచ్ మొదలుకొని భీమిలి బీచ్ వరకు సామూహిక 'యోగ్గా ప్రదర్శన ఉంటుందని, 2.50లక్షల మందితో పెద్దఎత్తున నిర్వహించనున్న ఈ కార్యక్రమం అంతర్జాతీయ రికార్డు కానుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఈ అపూర్వ అవకాశాన్ని వినియోగించుకొని సంపూర్ణ ఆయురారోగ్యాల లబ్ధి పొందాలని కృష్ణబాబు పిలుపునిచ్చారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

>> పాటు ముఖ్యమంత్రిగా పని చేసి పాలనను లోతుగా అర్థం చేసుకున్నారని మీరే తరచూ చెబుతుంటారు కదా. కానీ,ఆ అనుభవం ఈ ఏడాదిగా రాష్ట్రానికి ఏమిచ్చింది?కేవలం ఈ ఏడాది పాలనలో మీరు చేసిన అప్పులు...ఐదేళ్ల మా హయాంలో చేసిన అప్పుల మొత్తంలో 44 శాతంగా ఉంది.ఒకవైపు వాస్తవం ఇలా ఉంటే.. మరోవైపు ఈ ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమం జాడేలేదు.మీ ప్రభుత్వ ఆర్థిక నిర్వ హణ సరిగ్గా లేదనే వాస్తవాలను కాగ్,మోస్పి గణాంకాలే చెబుతున్నాయి'అంటూ ఒక పోస్ట్ చేశారాయన.

# కలిపి చేసుకుందాం

>> ట్టండి అని పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా నిర్దేశించారు. జూన్4న మహోత్సవాలు జరగాలన్నారు. రాక్షస పాలన,విధ్వంసక పాలన అంతమై మనం అధికారంలోకి వచ్చామన్నారు.ఏడాదిలో సిఎం చంద్రబాబు నేతృత్వంలో అద్భుతాలు చేసి చూపించామన్నారు

# నీట్ పిజి-2025 పరీక్ష వాయిదా

## 15న జరపడంలేదన్న ఎన్ఇబి

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దేశ వ్యాప్తంగా ఈ నెల 15న జరగాల్సిన నీట్ పిజి-2025 పరీక్షను వాయిదా వేస్తున్నట్టు నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ప్రకటించింది. నీట్ పిజి-2025 నిర్వహణకు సంబంధించి భారత సుప్రీంకోర్టు డబ్ల్యూపి నంబర్ 456/2025 పిటిషన్ విచారణ సందర్భంగా ఇచ్చిన తీర్పు మేరకు ఈ నెల 15న నిర్వహించాల్సిన నీట్ పిజి-2025 పరీక్షను వాయిదా వేస్తున్నట్టు తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు పరీక్షను రెండు సెషన్‌లలో కాకుండా ఒకే సెషన్‌లో నిర్వహించాల్సి ఉన్నందున ఏర్పాట్లు చేయాల్సిన ఉన్నందున ఈ నెల 15న నిర్వహించాల్సిన పరీక్షను వాయిదా వేస్తున్నట్టు ఎన్ఇబి ప్రకటించింది. నీట్ పిజి-2025 పరీక్షను ఒకే షిఫ్ట్‌లో నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పూర్తి పారదర్శకత కొనసాగించబడుతుందని, సురక్షితమైన కేంద్రాలను గుర్తించనున్నట్టు తెలిపింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్షను నిర్వహించాల్సి వస్తే ఎక్కువ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని.. అందుకు తగ్గట్టుగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సి ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో పరీక్షను వాయిదా వేశామని.. తదుపరి పరీక్షను ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే ప్రకటిస్తామని ఎన్ఇబి ప్రకటించింది.

## వారం - వర్జ్యం

తేది : 03-06-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
అష్టమి రా.10.00
పూర్వఫల్గుణి రా.1.01
వర్జ్యం ఉ.8.59-10.46
దు.ఉ.8.12-9.04, 2) 11.52-12.44
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** భూముల క్రయవిక్రయాలలో లాభాలుపొందుతారు. ప్రముఖులతో పరిచయాలు.

**వృషభం :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. వాహన సౌఖ్యం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు. కోపతాపాలకు దూరంగావుండండి.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా వుంటుంది. రుణాలు తీరి మానసిక ప్రశాంతత పొందుతారు.

**సింహం:** స్థిరాస్తి వివాదాలు, సోదరుల సాయంతో పరిష్కారించుకొంటారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**కన్య :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది. వాహనాల విషయంలో మెలుకువ అవసరం.

**తుల :** ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహ కరంగా ఉంటుంది. వనులలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకొంటారు. శుభవార్తలు వింటారు.

**ధనుస్సు:** నూతన వస్తు, వస్త్రాలు, విలువైన ఆభరణాలు కొనుగోలుచేస్తారు. అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**మకరం:** పెట్టుబడులకు తగిన సమయం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ప్రయాణాలు.

**కుంభం:** సంతానం నాకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. వాహనాల కొనుగోలు.

**మీనం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల ఆనందం కలుగుతుంది. వస్తు, వస్త్రాల కొనుగోలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



సోమవారం సిఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలుసుకున్న డిజిపి హరీష్ కుమార్ గుప్తా

# సిఎం చంద్రబాబుతో డిజిపి హరీష్ గుప్తా భేటీ

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని డిజిపి హరీష్ కుమార్ గుప్తా. మర్యాదపూర్వకంగా కలిసారు.ఇప్పటి వరకు ఇన్‌చార్జ్ డిజిపిగా హరీష్‌కుమార్ గుప్తా వ్యవహరించారు. ఇటీవలే ఆయనను ప్రభుత్వం పూర్తి స్థాయి డిజిపిగా నియమించింది. డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తా సిఎంను ఉండవల్లి నివాసంలో సోమవారం కలిశారు. ఈ సందర్భంగా డిజిపికి సిఎం శుభాకాంక్షలు తెలిపారు. పోలీసింగ్‌లో ఆధునీక సాంకేతికంశాలను పూర్తిగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా చంద్రబాబు ఆయనకు సూచించారు.కీలకంగా విమెన్ అగెనేస్ట్ క్రైమ్ నియంత్రణ,శక్తియాప్ వినియోగంపై స్త్రీలకు అవగాహన కల్పించడం చేయాలన్నారు.సీసీ కెమెరా వినియోగం,డ్రోన్ టెక్నాలాజీని ఉపయోగించుకోవాలన్నారు.

# ఉద్యోగుల సాధారణ బదలీల గడువు 9వ తేదీ వరకు పొడిగింపు

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఉద్యోగుల బదలీలపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల సాధారణ బదలీల గడువు జూన్ 9వ తేదీ వరకు పొడిగించింది. ఉద్యోగుల బదలీలపై మే15వ తేదీన మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. మే 16వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు ఏపీలో ఉద్యోగుల బదలీలకు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది. ఆయా శాఖల బదలీల్లో అర్హతలపై ఇప్పటికే మార్గదర్శకాలను ఎపి ప్రభుత్వం జారీ చేసిన విషయం తెలిసిందే. మరో ఏడు రోజుల పాటు బదలీలకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. బదలీల గడువును పెంచాలని ప్రభుత్వాన్ని ఇప్పటికే ఉద్యోగ సంఘాల నేతలు అభ్యర్థించారు.ఒకే చోట ఐదేళ్లు పూర్తి అయిన ఏపీ ఉద్యోగులను ఖచ్చితంగా బదలీ చేయాలని ఆదేశించింది.

పదోన్నతి పొంది ఒకే ప్రాంతంలో ఐదేళ్లు పూర్తి చేసిన వారిని బదలీ చేయనుంది.ఐదేళ్లలోపు సర్వీసు ఉన్న ఉద్యోగులకు వ్యక్తిగత విన్నపం మేరకు బదలీలపై ఎపి ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. వచ్చే ఏడాది మే 31వ తేదీలోపు రిటైర్‌మెంట్ అయ్యే ఉద్యోగులకు బదలీ నుంచి మినహాయింపు ఇచ్చింది.అంధులైన ఉద్యోగులకు బదలీల్లో ఎపి ప్రభుత్వం ప్రాధాన్యం కల్పించింది.మానసిక రుగ్మత ఉన్న పిల్లల తల్లిదండ్రులకు వినతి మేరకు బదలీల్లో ప్రాధాన్యం ఇచ్చింది. ట్రైబల్ ఏరియాలో రెండేళ్ల కంటే ఎక్కువ కాలం పనిచేసిన ఉద్యోగులకు బదలీల్లో ప్రాధాన్యం కల్పించింది. మెడికల్ గ్రౌండ్‌లో భాగంగా ఉద్యోగుల వినతి మేరకు బదిలీ చేయనుంది. వితంతు ఉద్యోగుల వినతి మేరకు బదలీల్లో ప్రాధాన్యం ఇచ్చింది.స్పౌజ్ ఉద్యోగులకు బదలీల్లో ఒకే చోట లేదా దగ్గరి ప్రాంతాల్లో బదలీ చేసేలా ప్రాధాన్యం కల్పించింది.

# జెఇఇ అడ్వాన్స్డ్ ఫలితాల్లో తిరుమల విద్యార్థుల ప్రభంజనం

## జాతీయస్థాయిలో 2 వ ర్యాంకు సాధించిన ప్రణీత్

## తిరుమల విద్యా సంస్థల ఛైర్మన్ నున్న తిరుమల రావు



ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఛైర్మన్ నున్న తిరుమలరావు తదితరులు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, జూన్ 2 (ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన జెఇఇ అడ్వాన్స్డ్ పరీక్షా ఫలితాలలో తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ కాతేరు తిరుమల ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించి జాతీయ స్థాయిలో రెండవ ర్యాంకు సాధించినట్లు తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు.వివిధ కేటగిరీలలో జాతీయస్థాయిలో తమవిద్యార్థులు కేప్రణీత్ రెండవ ర్యాంకు, కె.యశ్వంత్ సాత్విక్ ఎనిమిదవ ర్యాంకు,ఇ.వర్షిత్ 12వ ర్యాంకు,యమ్. సుమంత్ దొర 38వ ర్యాంకు,మజ్జి పురుషోత్తమ రావు 39వ ర్యాంకు, కె అభినవ్ 42వ ర్యాంకు, జి సుజోష్ రాజ 43వ ర్యాంకు,జి అఖిల్ సాయి 45వ ర్యాంకు, తుమాటి పూజిత అఖిల్ రాజ్ కుమార్ 85వ ర్యాంకు,ఆర్ చరణ్ తేజ 86వ ర్యాంకు,కప్పల వెంకట రామ వినీష్ 127వ ర్యాంకు,పాతపాటి వెంకట వివేక్ వర్మ 132వ ర్యాంకు, ముప్పల లిఖిత 137వర్యాంకు సాధించారని తిరుమలరావు తెలిపారు వీరితో పాటుగా 165,174,193,195,226,231,238,243,245,246,270,272,275,276.. ర్యాంకులు సాధించారన్నారు. వెయ్యిలోపు 99 మంది, 3000 లోపు 272 మంది,5000 లోపు 452 మంది,10000 లోపు 641 మంది ర్యాంకులు సాధించారని 400 మంది పైగా విద్యార్థులు ఐఐటిలో సీట్లు సాధించగలరని ఆయన తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ నున్న తిరుమల రావు, అకాడమిక్ డైరెక్టర్ జి.సతీష్ బాబు, ప్రిన్సిపాల్ వి.శ్రీహరిలతో కలిసి ఆయన అభినందించారు.

# భారత్-పరాగ్వే ఉమ్మడిపోరు

>> కున్నారు. దక్షిణ అమెరికా దేశం అయిన పరాగ్వే దేశ అధ్యక్షుడి హోదాలో రెండోపర్యటన కాగా పెనా మొదటిసారి భారత్‌లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. లాటిన్ అమెరికన్ ప్రాంతంలో భారతదేశానికి పరాగ్వే ఒక ముఖ్యమైన వాణిజ్య భాగస్వామి అని ఆటోమొబైల్ మరియు ఫార్మాస్యూటికల్స్ రంగాలలోని అనేక భారతీయ కంపెనీలు పరాగ్వేలో తమ ఉనికిని కలిగి ఉన్నాయని మోడీ గుర్తుచేసారు. డిజిటల్ టెక్నాలజీ, కీలకమైన ఖనిజాలు, శక్తి, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రక్షణ, రైల్వేలు, అంతరిక్షం మరియు మొత్తం ఆర్థిక భాగస్వామ్యం వంటి రంగాలలో సహకారానికి కొత్త అవకాశాలను మేము చూస్తున్నామని మోడీ అన్నారు. దక్షిణ అమెరికా వాణిజ్య కూటమి మెర్కోసూర్‌తో న్యూఢిల్లీ యొక్క ప్రాధాన్యత వాణిజ్య ఒప్పందాన్ని కూడా ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ మరింత విస్తరించడానికి మనం కలిసి పని చేయవచ్చని ఆయన అన్నారు. మెర్కోసూర్ లేదా కామన్ మార్కెట్ ఆఫ్ ది సౌత్ అనేది అర్జెంటీనా, బ్రెజిల్, పరాగ్వే మరియు ఉరుగ్వేలతో కూడిన వాణిజ్య కూటమి. పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి మార్గాలపై కూడా ఇద్దరు నాయకులు చర్చించారు.భారతదేశం మరియు పరాగ్వే ఉగ్రవాదంపై పోరాటంలో ఐక్యంగా ఉన్నాయి. సైబర్ నేరాలు, వ్యవస్థీకృత నేరాలు మరియు మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి ఉమ్మడి సవాళ్లకు వ్యతిరేకంగా పోరాడటానికి సహకారం అపారమైన అవకాశం ఉందిచి" అని మోడీ అన్నారు. పరాగ్వేను గ్లోబల్ సౌత్‌లో అంతర్భాగంగా ప్రధాని అభివర్ణించారు. భారతదేశం మరియు పరాగ్వే 1961 సెప్టెంబర్ 13న దౌత్య సంబంధాలను ఏర్పరచుకున్నాయి, రెండు దేశాల మధ్య వెచ్చని మరియు స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించుకున్నాయి. అప్పటి నుండి రెండు దేశాలు వాణిజ్యం, వ్యవసాయం, ఆరోగ్యం, ఔషధాలు మరియు సమాచార సాంకేతికతతో సహా వివిధ రంగాలలో సహకారాన్ని అభివృద్ధి చేసుకున్నాయి. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకారం, ఐక్యరాజ్యసమితి సంస్కరణలు, వాతావరణ మార్పు, పునరుత్పాదక ఇంధనం మరియు ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం వంటి వివిధ అంతర్జాతీయ అంశాలపై రెండు దేశాలు ఉమ్మడి అభిప్రాయాలను పంచుకుంటాయి.

# కాలువల్లో జలరవాణా

>> కోశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.రాష్ట్రంలో జల రవాణాతో కూడిన టూరిజంను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందన్నారు..రాష్ట్రంలోని విశాలమైన తీర, నదీ పరివాహక ప్రాంతాలను వినియోగించుకుని పలు రూట్లలో టూరిజం,ఇన్ ల్యాండ్ వాటర్ వేస్‌లను అభివృద్ధి చేయనున్నాము. పిపిపి మోడల్‌లో ద్వారా జల రవాణా ట్రాన్స్ పోర్టు వ్యవస్థను మరింత సమర్థవంతంగా పనిచేసేలా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులును ఆకర్షించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నాము...రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న జల రవాణా మార్గాలను మూడింతలు పెంచేలా చర్యలు చేపట్టి రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం..విజయవాడ ప్రకాశం బ్యారేజీ ఎగువ నుంచి రాజధాని అమరావతి వరకు జల రవాణా మార్గాలను అభివృద్ధి చేస్తాం.రవాణా ద్వారా పలు మార్గాల్లో బొగ్గు, సిమెంట్, రవాణాను చేపడతాం.జల రవాణా మార్గాల ద్వారా ఎగుమతి దిగుమతులను అత్యంత తక్కువ వ్యయంతో చేపట్టే వేసులుబాటు ఉంటుంది.జల రవాణా మార్గాలు పర్యావరణానికి అత్యంత అనుకూలంగా ఉంటాయి.జల రవాణా మార్గాల ద్వారా ఎగుమతులు దిగుమతులు పెరిగితే తద్వారా రోడ్ రైల్ మార్గాల్లో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందన్నారు. బోట్ మారథాన్ పాల్గొన్న విద్యార్థిని,విద్యార్థులతో మంత్రి గ్రూప్ ఫోటో దిగదారు.



# విత్తన బంతులతో సామాజిక వనాలు పెంచడం అవసరం

మన దేశీయ విత్తనాలను పరిరక్షించండి వేసవిలో
మనం తినే పండ్ల విత్తనాలతో విత్తన బంతులు చేయండి
విఎంఆర్ డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

వివరాలు 8లో..



# 2047 లక్ష్యంగా.. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

## ఇదీ ముఖ్యమంత్రి విజన్
## స్పెషల్ సీఎస్ ఎం.టి. కృష్ణబాబు



**విశాఖపట్నం, జూన్ 2, ప్రభాత వార్త :** 2047 నాటికి రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని స్పెషల్ సీఎస్ ఎం.టి. కృష్ణబాబు అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. యోగా ప్రారంభమై పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి విశాఖపట్నం లో కార్యక్రమంలో పాల్గొనడానికి అంగీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రపంచ స్థాయిలో ఘనంగా జరపడానికి ముఖ్యమంత్రి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ప్రజలందరికీ యోగ విలువను తెలియజేయడం కోసం, యోగా ప్రజల జీవన శైలిలో భాగమవాలని అన్నారు. అప్పుడు మాత్రమే ఆరోగ్య ప్రయోజనాలు సమాజానికి నిజంగా లభిస్తాయని అన్నారు. ముఖ్యమంత్రి యోగాను ప్రజలలో ప్రాచుర్యం పొందించేలా చర్యలు తీసుకుంటున్నారని, ఎందుకంటే యోగా ని నిత్యం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌ను ఆరోగ్యంగా, ఆనందంగా ఉండే రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి 2047 స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ కూడా ఉందని అన్నారు. యోగా వల్ల ప్రజల ఆరోగ్యం, ఆనందం మెరుగవడానికి అవసరమైన వాతావరణం ఏర్పడుతుందని, దీన్ని సాధించేందుకు ముఖ్యమంత్రి "యోగ ఆంధ్ర" ప్రచారాన్ని

తరువాయి 8లో..

# పుట్టగొడుగుల్లా.. ఎమ్మెల్యే స్టిక్కర్లు..

మనల్ని ఆపేదెవడు... అడిగేదెవడు... కారు మీద "సర్కారు" స్టిక్కర్ ఉంటే కాళ్లకు గులాం చేస్తారు... వంగి వంగి సలాములు కొడతారు... కాదని ప్రశ్నిస్తే శంకరగిరి మాన్యాలు పట్టించేస్తాం... ఇది నేటి రాజకీయ చోటామోటా నేతల దాదాగిరి... వీరి ఆగడాలకు కొందరు అధికార ప్రతినిధులు సైతం ఊతమిస్తున్నారు... ఇబ్బడి ముబ్బడిగా వాహనాలకు ప్రభుత్వ స్టిక్కర్లు అంటిస్తూ దర్జా దర్పం ప్రదర్శిస్తున్న వైనంపై "ప్రభాతవార్త"అందిస్తున్న ప్రత్యేక కథనం...

చింతల భాస్కరరావు, గోపాలపట్నం, విశాఖ.

ఎన్నికైన రాజకీయ ప్రతినిధులకు (ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ...) ప్రభుత్వం తరపున ఏటా "మూడు"వాహన పాసులు అధికారికంగా జారీ చేయడం ఆనవాయితీ. వివిధ సందర్భాలలో ఆయా ప్రతినిధులు సకాలంలో కార్యక్రమాలకు చేరుకోవడానికి వెసులుబాటుగా ఈ తరహా ప్రక్రియను (పాసుల జారీ) గత కొన్నేళ్లుగా చేపడుతూ వస్తున్నారు. అయితే ఇదే ఇప్పుడు ప్రాసనంగా మారి వక్రమార్గానికి వంత పాడుతూ అధికార ఉల్లంఘనకు దారితీస్తుంది.

**ఎక్కడ చూసినా ఎమ్మెల్యే స్టిక్కర్లే:**

ఇటీవల కాలంలో ఏ రోడ్డు మీద చూసిన అధిక సంఖ్యలోని నాలుగు చక్రాల వాహనాలకు ఎమ్మెల్యే స్టిక్కర్లే దర్శనమిస్తున్నాయి. వైట్ అండ్ వైట్ డ్రెస్ కోడ్ తో కారు ముందు ఎమ్మెల్యే స్టిక్కర్ తో ధర్పం కొడుతూ ఇష్టారాజ్యంగా వాహనాలను పోనిస్తున్న దృశ్యాలు తరచూ కనబడుతున్నాయి. వాస్తవానికి ప్రభుత్వం నుంచి అధికారికంగా అందుతున్న స్టిక్కర్ల సంఖ్యకు రోడ్లమీద దర్శనమిస్తున్న స్టిక్కర్ల సంఖ్యకు అసలు పొంతన ఉండటం లేదు. ఒక నియోజకవర్గాన్ని లెక్కలోకి తీసుకుంటే వీటి సంఖ్య వందల్లో నే ఉంటుందన్న వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి.

**నకిలీలు అధికం:**

అధికారికంగా జారీ చేసిన పాసులకు బదులుగా నకిలీలు తయారు చేయించేస్తున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి. దీనిని నిరోధించేందుకు హెూలోగ్రామ్ తో కూడిన పాసులను జారీ చేస్తున్నారు. టెక్నాలజీ పరుగులు పెడుతున్న ఈ రోజుల్లో వీటికి కూడా నకిలీలు చేయించడం పెద్ద విశేషమేమీ కాదన్నది నిజం. అలాగే ప్రభుత్వం జారీ చేసిన పాసులపై నిర్దిష్ట కాల పరిమితి ఉంటుంది. ఇలా కాలం చెల్లిన పాసులను

తరువాయి 8లో..

- రాజముద్రలతో "వాహన" రాజసం
- నకిలీ పాసులతో నకరాలు
- చోట మోటా నేతల రుబాబు
- అనుకోనిది జరిగితే నేతలకు "వాతలే"



# క్రీడలకు అధిక ప్రాధాన్యత

## ఎంపీ శ్రీభరత్

మరో 10 స్టేడియంల ఏర్పాటుకు కృషి
గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్





**గాజువాక,జూన్ 02,ప్రభాతవార్త:** క్రీడలకు అధిక ప్రాధాన్యత నిస్తున్నామని, క్రీడా హబ్ గా గాజువాకను తీర్చిదిద్దుతామని విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. జీవీఎంసీ 65 వ వార్డు వికాస్ నగర్ లో రూ.9 కోట్ల జీవీఎంసీ నిధులతో ఆధునీకరించిన ఇండోర్ స్టేడియం,ఈత కొలను,ఓపెన్ ఆడిటోరియంలను ఎం పి భరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్,జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎంపీ భరత్ మాట్లాడుతూ విశాఖ నగరంలో గాజువాక ప్రాంతానికి ఒక

తరువాయి 8లో..

# అక్రమం బరితెగించింది పాపం పండింది..

చింతూరులో ఏ సి బి కి చిక్కిన రెండు అవినీతి చేపలు.
ఉపాధ్యాయుడి ఇంక్రిమెంట్ అరియర్స్ చెల్లించటానికి రూ. 200000 లంచం డిమాండ్.
చింతూరు చరిత్రలో ఇది 2వ ఘటన.



**చింతూరు జూన్ 2 ప్రభాతవార్త.** అక్రమం బరితేగించింది, ఇద్దరు అవినీతి అధికారుల పాపం పండింది. సోమవారం రెండు అవినీతి తిమింగలాలు ఏసీబీ వలకు చిక్కాయి. చింతూరు చరిత్రలో ఇది రెండొవ ఘటన. గతంలో చింతూరు యం పి డి ఓ కార్యాలయంలో ఏ సి బి దాడి జరిగింది. ఇపుడు తాజా ఘటన.ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడి పది సంవత్సరాల ఇంక్రిమెంట్ ఏరియర్స్ బిల్లులు చేయడానికి చింతూరు ట్రీజరి అధికారులు రెండున్నర లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేశారు.ఆ ఉపాధ్యాయుడు అంత చెల్లించుకోలేను, రూ లక్ష ఇస్తాను అని ప్రాధేయపడిన కనికరించకపోవటంతో గత్యంతరం లేని పరిస్థితిలో ఏ సి బి అధికారులను ఆశ్రయించాడు. దాంతో ఏ సి బి అధికారులు వలపన్నారు. ఇద్దరు అవినీతి అధికారులు పట్టుబడ్డారు.ఈ ఘటన కు సంబంధించి ఏసీబీ అధికారులు వెల్లడించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎస్. పకీర్ దొర స్కూల్ అసిస్టెంట్, జిటిడబ్ల్యూఏహెచ్ పాఠశాల (బాలుర), నరసింహపురం పాఠశాలలో పనిచేయు చున్నాడు.అతనికి

తరువాయి 8లో..

# కూటమి ప్రభుత్వంలో ప్రజలకు సుపరిపాలన...

జూన్ 4 పండుగలా చేసుకుందాం..
సంక్రాంతి-దీపావళి కలబోసిన వేడుక..
వాడ వాడలా వేడుకల కార్యక్రమాలు.
ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్...



**ఎలమంచిలి ,జూన్ 2, ప్రభాతవార్త:** పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ సుపరిపాలన మొదలై ఏడాది అయిందని. ఈ సంవత్సరకాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. పిడ విరగడ ఏడాది ఆయన సందర్భంగా పండుగల చేసుకుందామని

తరువాయి 8లో..

# ఇంటర్నేషనల్ పోటీలలో మెరిసిన గిరిజన ముత్యం




**హుకుంపేట,జూన్ 2, ప్రభాతవార్త:** ఇంటర్నేషనల్ మాస్టర్ అథెటిక్స్ మీట్ లో మెరిసిన గిరిజన ముత్యం. అల్లూరి జిల్లా హుకుంపేట మండలం ములియాపుట్టు గ్రామానికి చెందిన కూడా మత్స్య కొండ అనేగిరిజన మహిళ గత నెల 25వ తేదీన మలేషియాలో జరిగిన 37వ ఇంటర్నేషనల్

తరువాయి 8లో..

# రౌడీ షీటర్‌కు మద్దతుగా ఆందోళనా..

## మాజీ ఎమ్మెల్యే గణేష్ పై టీడీపీ శ్రేణులు ఫైర్



**నర్సీపట్నం, జూన్ 2, ప్రభాత వార్త :** 9 కేసుల్లో ఉన్న రౌడీషీటర్ కు మద్దతుగా నిలబడి, వారిని వెనకేసుకుంటూ వస్తూ, ప్రెస్ మీట్లు ఏర్పాటు చేయడమేంటని టీడీపీ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్ పై విరుచుకుపడ్డారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 24వ వార్డ్ కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు మాజీ ఎమ్మెల్యే గణేష్‌పై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో నీవు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఆ వ్యక్తిపై ఐదు కేసులు నమోదయ్యాయని, వాటిలో ఒకటి చీటింగ్ కేసు

తరువాయి 8లో..



# మధురవాడలో అంగరంగ వైభవంగా వైశ్యరాజు జ్యూయలర్స్ నూతన షోరూము ప్రారంభం

వివరాలు 8లో..

## శ్రీ విశ్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ



**విశాఖపట్నం, జూన్ 2, ప్రభాత వార్త :**

జెఈఈ అడ్వాన్స్ - 2025 ఫలితాల్లో శ్రీ విశ్వ విద్యార్థులు విజయ దుందుభి మ్రోగించారు. సోమవారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో శ్రీవిశ్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఉత్తరాంధ్రలోనే అత్యధిక రాంక్స్ సాధించి విజయకేతనం ఎగుర వేశారు. విశాఖపట్నం విద్యాసంస్థ శ్రీవిశ్వ విద్యార్థులు వివిధ కేటగిరిలలో బి. నవదీప్ రాజ్ (255013091), 31 రాంక్, ఎ. తారక రామ్ (255011143) 151 రాంక్, ఎల్. హరికేష్ ( 255007515) 519 రాంక్, సీహెచ్. వెంకట హేమవర్ధన్ ( 255007074) 592 రాంక్, కె. బలరామ్ (255008191) 706 రాంక్, బి. షణ్ముకనాయుడు ( 255012009) 765 రాంక్, యు. జయంత్ కుమార్ (255004452) 953 రాంక్, వై. రాజశేఖర్ ( 25007505) 1522 రాంక్, డి. రవి రాజ్ (255007385) 1917 రాంక్, పి. నితీష్ కుమార్ (255005146) 2396 రాంక్ సాధించారు. సాధారణ విద్యార్థులతో శ్రీ విశ్వ కాలేజీ అసాధారణ ఫలితాలు సాధించింది. 1000 లోపు రాంక్ 7 గురు, 5000 లోపు రాంక్ 30 మంది, 10000. లోపు రాంక్ 52 మంది విద్యార్థులు ఈ ఘనత సాధించారు. దాదాపు 297 మందికి పైగా విద్యార్థులు ప్రముఖ ఐఐటీ, నిట్, ఐఐఐటీ లలో సీటు పొందే రాంక్ తెచ్చుకోవడం విశేషం. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో శ్రీవిశ్వ విద్యాసంస్థల చైర్మన్ కె. ధర్మరాజు పాల్గొని ఈ ఘనత సాధించిన విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు మరియు అధ్యాపక, అధ్యపకేతర సిబ్బందిని అభినందించారు.

# 2047 లక్ష్యంగా..
# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

(7వ పేజీ నుంచి తరువాయి)

ప్రారంభించారని తెలిపారు. ని, వారికి శిక్షణ ఇవ్వడం కోసం క్యాస్కేడ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా, ఢిల్లీ వారు 3000 మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారని, ఆ మాస్టర్ ట్రైనర్లు గ్రామ, వార్డు సచివాలయాల నుండి వచ్చిన 1.4 లక్షల మందికి శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఈ శిక్షకులు ఇప్పుడు మహిళలు, విద్యార్థులు, రైతులు, యువత తదితర విభిన్న గ్రూపులకు శిక్షణ ఇస్తారని, శిక్షణ మూడు రోజులు జరుగుతుందని, చివరికి డిజిటల్ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని తెలిపారు. జూన్ 3 నుండి 16 వరకు గ్రామ, వార్డు స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని, ఈ కాలంలో 2 కోట్ల మందికి శిక్షణ ఇవ్వడం లక్ష్యంగా ఉందని అన్నారు 26 జిల్లాల్లో 26 రకాల థీమ్స్‌తో థీమాటిక్ యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయని, రైతులు, వ్యాపారులు, రోడ్ సైడ్ వ్యాపారులు, వృద్ధులు తదితరుల కోసం ప్రత్యేక యోగా కార్యక్రమాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలోని 103 పర్యాటక ప్రాంతాల్లో కనీసం 1000 మందితో యోగా కార్యక్రమాలు నిర్వహించబడతాయని, గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో యోగా పోటీలు జరుగుతున్నాయని, రాష్ట్ర స్థాయిలో విజేతలు విశాఖపట్నంలో ప్రధానమంత్రితో కలిసి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. విశాఖపట్నం కార్యక్రమంలో సుమారు 5 లక్షల మంది పాల్గొంటారని, ఆర్కే బీచ్ నుంచి గింజల మార్గంలో 2.5 లక్షల మంది పాల్గొంటారుబీ మిగతా 2.5 లక్షల మంది ఇతర ప్రాంతాల్లో పాల్గొంటారని, రాష్ట్ర స్థాయి విజేతలకు ప్రత్యేక స్థానం కల్పించబడుతుందని అన్నారు. అన్ని శాఖలు టీషర్ట్స్, యోగా మ్యాట్స్, ఎల్ఈడీ స్క్రీన్‌లు, మెడికల్, టాయిలెట్ వంటి ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు.

# క్రీడలకు అధిక ప్రాధాన్యత

(7వ పేజీ నుంచి తరువాయి)

ప్రాధాన్యత ఉందన్నారు.క్రీడాకారులకు అనువైన వేదికగా స్టేడియం నిలుస్తోంది అన్నారు.ఏపీ టీడీపీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ గాజువాకలో మరో 10 క్రీడా ప్రాంగణాలను సిద్ధం చేస్తున్నట్లు,ఇప్పటికే 7చోట్ల గుర్తించామని తెలిపారు. జాతీయ అంతర్జాతీయ క్రీడలకు గాజువాక వేదిక కావాలని ఆకాంక్షించారు. మేయర్ పీలా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటలతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుంది అన్నారు. కౌన్సిల్ లో ప్రతిపాదించిన వెంటనే నిధులు కేటాయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు గండి బాబ్జి,డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి,గాజువాక ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్,కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్,పల్లా శ్రీనివాస్,రౌతు శ్రీనివాస్,లేళ్ల కోటేశ్వరరావు,రాజాన రామారావు,బట్టు సూర్య కుమారి,జోనల్ కమిషనర్ శేషాద్రి,పుచ్చా విజయ్ కుమార్,తిప్పల రమణారెడ్డి,రట్టి వాసు,బైపిల్లి గాంధీ,గోమాడ వాసు,కృష్ణ,స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు,నాగేశ్వరరావు,స్వరూపా రాణి,మంగ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమం బరితెగించింది
# పాపం పండింది..

(7వ పేజీ నుంచి తరువాయి)

సంభందించిన 10 సంవత్సరాల ఇన్‌క్రిమెంట్ అరియర్స్ బిల్లు (రూ.11,54,254/-)ని ప్రాసెస్ చేసి ఆమోదించినందుకుగాను, మరియు 2 నెలల పెండింగ్ ఇన్‌క్రిమెంట్ అరియర్స్ బిల్లు (రూ.43,500/-)ను ప్రాసెస్ చేయడానికి గాను మొత్తం రూ.2,00,000/- లంచం ఇవ్వాలని ట్రెజరి అధికారులు డిమాండ్ చేశారు. దాంతో మొదటి దఫగా సోమవారం ట్రెజరి అధికారులు రూ.1,00,000/- లంచం తీసుకుంటూ ఉండగా ఏ సి బి అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఫిర్యాదుదారుని నుండి లంచంగా తీసుకున్న నగదును ఎడమ చేతితో తీసుకుని, కట్టలని తన కుడి చేతికి మార్చి, తన ట్రౌజర్ కుడివైపు ముందు జేబులో ఉంచాడని, రసాయన పరీక్షలో, ఏ.ఓ.2 చేతి వేళ్ల పై పాజిటివ్ ఫలితాలు వచ్చినట్లు నిర్ధారణ అయిందని, లంచంగా తీసుకున్న రూ.1,00,000/- నగదు ఏ.ఓ.2 చెప్పిన ప్రదేశం నుండి, అతని ట్రౌజర్ నుండి స్వాధీనం చేసుకునట్టు తెలిపారు.ఈ కేసులో జి.డి. వంశీ కళ్యాణ్, సబ్ ట్రెజరీ అధికారి, డివిజనల్ సబ్ ట్రెజరీ ఆఫీస్, చింతూరు. ఎన్.వి.ఎం.ఎస్. సాముయేల్, సీనియర్ అకౌంటెంట్, డివిజనల్ సబ్ ట్రెజరీ ఆఫీస్, చింతూరు, ఇద్దరి పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్టు ఏ సి బి డి ఎస్ పి నాగేశ్వరావు విశాఖపట్నం వారు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో
# ప్రజలకు సుపరిపాలన...

(7వ పేజీ నుంచి తరువాయి)

సంక్రాంతి-దీపావళి కలబోసిన వేడుక అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన సాగించిన వైసీపీ పార్టీని రాష్ట్ర ప్రజల తరిమివేసి ఏడాది పూర్తయిందని. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పూటను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సుపరిపాలన ఒక వసంతం పూర్తయిందని, ఈ శుభకర్ణాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలోనూ పండుగ చేసుకుందామని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పులుపునిచ్చారని అన్నారు. ఈ వేడుకలు రంగవల్లులతో అలంకరిద్దామని మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్నట్లు, ఆయన తెలిపారు. పిడ విరగడై ఏడాది అయినా సందర్భముగా సాయంత్రం దీపావళి మాదిరిగా దీపాలు వెలిగించండి అని, నాలుగో తేదీ నా నియోజకవర్గంలో గ్రామాలలో సంక్రాంతి దీపావళి పండుగను కలిపి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీనివాసరావు, జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, పిట్టా శ్రీనివాసరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు అన్నం బాబ్జి, పాల్గొన్నారు.

# విత్తన బంతులతో సామాజిక వనాలు పెంచడం అవసరం

- మన దేశీయ విత్తనాలను పరిరక్షించండి
- వేసవిలో మనం తినే పండ్ల విత్తనాలతో విత్తన బంతులు చేయండి
- వీఎంఆర్ డిఎ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం, జూన్ 2, ప్రభాతవార్త :**

విత్తనబంతులతో సామాజిక వనాలు పెంచడం అవసరం అని వీఎంఆర్ డిఎ చైర్మన్ ఎం వి. ప్రణవ్ గోపాల్ అన్నారు. సోమవారం ఉదయం వీఎంఆర్డిఏ, సిఫా, గ్రీన్ అంబాసిడర్స్, ఎస్ ఆర్ యు - జివిఎంసి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జిఒ ల నేతృత్వంలో 20 వేల విత్తన బంతులు చల్లిన అనంతరం ఆయన మాట్లాడారు. విత్తన బంతులతో సామాజిక వనాలు పెంచడం అవసరం అన్నారు. ఔషధ గుణాలు ఉన్న, పక్షులు గూళ్ళు పెట్టుకునే, పక్షులకు ఇతర జీవులకు ఆహారాన్ని ఇచ్చే చెట్ల విత్తనాలతో విత్తన బంతులు తయారు చేయించడం అవసరం అని వివరించారు. పది వేల సంవత్సరాల క్రితం వ్యవసాయం చేయడం ప్రారంభించిన కాలం లో విత్తన బంతులు తయారు చేసి తమకు అవసరమైన చోట వనాలు పెంచారని, ఆ విధానాన్ని మన కైలాస గిరి మీద కూడా అనుసరించామన్నారు. మన దేశీయ విత్తనాలను పరిరక్షించడం ఆనంద దాయకం అన్నారు. మెట్రో పాలిటిన్ కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ వేసవిలో మనం తినే పండ్ల విత్తనాలతో విత్తన బంతులు చేయాలి. అడవులు జీవరాశికి ఊపిరితిత్తుల వలే పని చేస్తాయి. కాబట్టి అడవులు కాపాడే బాధ్యత మనది. దేశీయ ఆవు పేడ, ఒండ్రు మట్టి, బూడిద దేశీయ అడవి జాతి, ఔషధ గుణాలు కలిగిన, పక్షులు గూళ్ళు పెట్టుకునే, పశుపక్ష్యాదులకు ఆహారాన్ని ఇచ్చే చెట్లు విత్తనాలు తో ఈ విత్తన బంతులు తయారు చేయడం జరిగిందిన్నారు. సిఫా ట్రస్ట్ సిఇఒ డాక్టర్ శసిప్రభ మాట్లాడుతూ విత్తన బంతులు విషయానికి వస్తే సిరిమాను, అడ్డాకు, బుస, మర్రి, రావి, జువ్వి, నేరేడు, మారేడు, కరక్కాయ, తానికాయ, ఉసిరికాయ, పొగడ, దేవకాంచన, ఇండియన్ చెర్రీ, పొన్న, కుంకుడు,అంకుడు, కొడిస్స, మామిడి, వేప, గచ్చ, రేగు, సీమచింత, గుగ్గిలం, కోయిల్, కానుగ, వెదురు, బిల్, చింత, పనస విత్తనాలు వినియోగించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ పివి ముకుంద రావు, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ శ్రీనివాసరావు, ఎస్ ఆర్ యు - జివిఎంసి ప్రాజెక్ట్ ఇంజనీర్ దాట్ల వివేక్ వర్మ, వీఎంఆర్డిఏ అధికారిని సుజాత శివాని, కైలాసగిరి హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, ఎస్ ఆర్ యు జీవీఎంసీ ప్రాజెక్ట్ ఇంజనీర్ దాట్ల వివేక్ వర్మ, గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జే వి రత్నం, గ్రీన్ వాలంటీర్ ఐ కృష్ణకుమారి, ఎస్ ఆర్ యు జీవీఎంసీ ప్రతినిధి మంగరాజు, గ్రీన్ అంబాసిడర్స్ సంస్థ ప్రతినిధులు పుష్ప, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టగొడుగుల్లా
# "ఎమ్మెల్యే"స్టిక్కర్లు

(7వ పేజీ నుంచి తరువాయి)

కూడా వినియోగించేస్తూ రాజకీయ నేతలు, వారి బంధువులు ధర్పాన్ని ప్రదర్శించేస్తుండడం విమర్శలకు దారితీస్తుంది.

**అవాంఛనీయ సంఘటనలతో నేతలకు "వాతలు"**

కాగా ఏదైనా చట్టవ్యతిరేక, అసాంఘిక సంఘటనలు చోటు చేసుకున్న కొన్ని సందర్భాలలో వినియోగించే కార్ల మీద కూడా ఇటువంటి అధికారిక, అనధికారిక పాసులు దర్శనమిస్తుండటం ఇటీవల చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో సంబంధిత అధికార ప్రతినిధి "బద్నాం"కావడం జరుగుతూ వస్తుంది. ప్రత్యేకంగా వివరణ ఇచ్చుకోవాల్సిన పరిస్థితిని ఎదుర్కొన్న సంఘటనలు అనేకం. ఇది వారికి పెద్ద తలనొప్పిగా పరిణమించే అవకాశం ఉంది. అందువలన వీటి నియంత్రణ, నాయకులు, బంధువుల తప్పుడు వాహనాలను అరికట్టే అవసరం సదరు ప్రజా ప్రతినిధికి ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**పోలీసులు దృష్టి సారించాల్సి ఉంది:**

అధికార ప్రతినిధుల పేరిట పాసులు అంటించుకుని వాహనాలను నడుపుతున్న వారిపై పోలీసులు ఒక కన్నేయ్యాల్సిన అవసరం ఉంది. లేదంటే ఇదే వాహనాలను వినియోగించి అసాంఘిక కార్యకలాపాలకు, సంఘ వ్యతిరేక పనులకు ఉపక్రమించే ప్రమాదముంది. అసలు లెక్కకు మించి, నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న వాహనాలను సీజ్ చేస్తే ఈ సమస్యకు పరిష్కారం ఉంటుందన్న వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. అలాగే ప్రజా ప్రతినిధులు కూడా తమకు తలనొప్పిగా సంక్రమించే ఈ తరహా చర్యలపై దృష్టి సారించి భవిష్యత్తులో రానున్న అప్రతిష్టను ఆదిలోనే అడ్డుకునేలా చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

## ఇంటర్నేషనల్ పోటీలలో
## మెరిసిన గిరిజన ముత్యం

(7వ పేజీ నుంచి తరువాయి)

మాస్టర్ అథ్లెటిక్స్ మీట్ జావెలిన్ త్రో విభాగంలో భారతదేశం తరఫునపాల్గొని మొదటి స్థానం కైవసం చేసుకుని దేశానికే గర్వకారణంగా నిలిచింది.55 సంవత్సరాలు వయస్సు కలిగిన ఈమె చిన్నప్పటినుండే క్రీడలపై మక్కువ పెంచుకొని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అకాడమీ విశాఖపట్నం ఆధ్వర్యంలో శిక్షణ పొంది,గత నెల 5 ,6 తేదీలలో రాజస్థాన్లో జరిగిన నేషనల్ విభాగంలో ఎంపికై మలేషియాలో జరిగిన అథ్లెటిక్స్ లో పాల్గొంది. అయితే మలేషియా వెళ్లడానికి ఆర్థికంగా సహాయం చేసిన జెసి అభిషేక్ గౌడకు మత్య కొండ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అల్లూరు జిల్లా తరఫున పాల్గొని దేశానికి గర్వకారంగా నిలిచిన ఆమెను పలువురు అభినందిస్తున్నారు. విషయం తెలిసిన సొంత గ్రామమైన ముల్యా పుట్టు ఆనందంలో మునిగిపోయింది.

# రౌడీ షీటర్‌కు మద్దతుగా ఆందోళనా..

(7వ పేజీ నుంచి తరువాయి)

కాగా మరొకటి మహిళను మోసం చేసి బంగారం అపహరించిన కేసు ఉందని అన్నారు. అలాంటి వ్యక్తిని గౌరవంగా చూస్తూ, ఈ నెల నాలుగో తేదీన బైక్ ర్యాలీ నిర్వహించాలనుకోవడమేంటని ప్రశ్నించారు. ఆ ర్యాలీలో పాల్గొనబోయే వైసీపీ నాయకులు ఒక్కసారైనా ఆలోచించాలని సూచించారు. ఎన్నికల సంఘ నిబంధనలకు విరుద్ధంగా వాలంటీర్లతో సమావేశాలు పెట్టడమేంటని ప్రశ్నించిన మధు, "నువ్వు అధికారంలో ఉన్నప్పుడే నేను ఒక్కడినే మీ సమావేశానికి వెళితే పారిపోయావు. ఇప్పుడు మేము అధికారంలోకి వస్తే నెలలోనే నన్ను, మా టీడీపీ కార్యకర్తలను పారేస్తానంటావా? టీడీపీని ఎవ్వరూ భయపెట్టలేరు," అని ఘాటుగా వ్యాఖ్యానించారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో 45 సంవత్సరాలుగా నిజాయితీగా సేవలందిస్తున్న మా స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెనుక మేమున్నామని, ఏ కష్టమైనా ఎదుర్కొంటామని తెలిపారు. ప్రస్తుతం మేము విజయ్ రాజేష్ నాయకత్వంలో పనిచేస్తున్నామని, మీలాంటి 16 నెలల ఆర్థిక నేరగాళ్లతో నేడు మేము ఏ విధంగా పోల్చబడలేమని మధు మండిపడ్డారు. 'మీ తాటాకు చప్పులు, ఉడత ఊపులకు మేము భయపడము," అంటూ ఆయన సవాల్ విసిరారు. ఈ సమావేశంలో రుత్తల కృష్ణ, లాలం మురళీకృష్ణ, కోరుప్రోలు శ్రీను, మార్కెట్ రాజా, రాజేశ్వరరావు, దాసు, శ్రీకాంత్, మత్ర అప్పలరాజు, రిషి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే ధ్యేయం

## ఒకే రోజు 2 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం
## జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్:



**పాడేరు,జూన్2, ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా ఈనెల 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒకరోజు రెండు లక్షల మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. ఈ సామూహిక మొక్కల పెంపకం కార్యక్రమం వనం-మనం కార్యక్రమంలో భాగంగా, ప్రపంచ థీమ్ "ప్లాస్టిక్ కాలుష్యాన్ని ఓడించండి"కి అనుగుణంగా, చర్యలు తీసుకోవాలని డివిజనల్ అటవీ అధికారి పీ వీ సందీప్ రెడ్డిని ఆదేశించారు. అటవీ శాఖ తరఫున 1,00,000 మొక్కలు నాటాలని, అదే విధంగా అటవీ అభివృద్ధి సంస్థ 50 వేల మొక్కలు, ఐటీడీఏల ప్రాజెక్టు అధికారులు, సబ్ కలెక్టర్లు, డ్వామా సంయుక్తంగా 50 వేల మొక్కలు నాటాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఆయా విభాగాలు ప్రాథమిక లక్ష్యాన్ని దాటి ముందుకు సాగాలనిమరియు రాబోయే మూడు రోజుల్లో, 4 లక్షల మొక్కలను నాటదానికి ప్రయత్నించాలని కలెక్టర్ కోరారు. మొక్కలు మరియు సీడ్ బాల్స్ సేకరణ కోసం ఎన్ జి ఓ లతో సమన్వయం చేసుకోవాలన్నారు. 20,000 సీడ్ బాల్స్ మరియు 10,000 మొక్కలను సరఫరా చేయడానికి ట్రస్ట్ (సెంటర్ ఫర్ హ్యూమానిటేరియన్ యాక్షన్)తో ఒప్పందం జరిగిందన్నారు. అందులో భాగంగా "బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్" థీమ్‌కు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణతో పాటు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిరుత్సాహపరుస్తూనే పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలని సూచించారు. సిల్వర్ ఓక్ వంటి అన్యదేశ జాతుల కంటే దేశీయ జాతులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అర్ఓఎఫ్అర్ కింద క్లియర్ చేయబడిన రోడ్ల వెంట తోటల పెంపకాన్ని చేపట్టాలన్నారు.

## మధురవాడలో అంగరంగ వైభవముగా వైశ్యరాజు జ్యూయలర్స్ నూతన షోరూము ప్రారంభం

**విశాఖపట్నం, జూన్ 2, ప్రభాత వార్త :**

మధురవాడ మెయిన్ రోడ్, కార్ షెడ్డ్ జంక్షన్ వద్ద సోమవారం వైశ్యరాజు జ్యూయలర్స్ వారి నూతన షోరూము అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. నగర ప్రముఖులు కొవ్వూరి పుండరీకాక్ష రెడ్డి చేతులమీదగా ప్రారంభించడం జరిగింది. మొదటి కొనుగోలును మరో ప్రముఖ వ్యక్తి జామి భోజరాజు చేసారు. ఈ సందర్భంగా వైశ్యరాజు జ్యూయలర్స్ మేనేజింగ్ డైరక్టర్ వైశ్యరాజు భద్రగిరి రాజు మాట్లాడుతూ, మధురవాడ మరియు చుట్టువున్న ప్రాంతాలవారికి అనువుగా మెయిన్ రోడ్డుకి దగ్గరగా యీ షోరూమును ఏర్పాటుచేయడము జరిగిందని అన్నారు వినూత్నమైన కలక్షనులతో ప్రారంభోత్సవ ఆఫర్ గా అన్ని రకాల 22 కే.టీ. బంగారు ఆభరణాలును నగదు, యూపీఐ, ఈ ట్రాన్స్ఫర్ ద్వారా ఫ్లాట్ 6% తరుగుకే ఆభరణాలును పొందవచ్చని తెలిపారు. అలాగే సాదారణ వెండి వస్తువులపై తరుగు లేదని, మజూరి కూడా లేదని, జీఎస్టీ ని కూడా మీ తరుపున మీమే చెల్లిస్తామని అన్నారు. అదనముగా కేజి వెండి వస్తువుల కొనుగోలు పై కేజి కి 12,000/- వరకు తగ్గింపు ఉంటుందని, ఈ ఆఫర్ కొన్ని రోజులు మాత్రమేనని, ప్రతి ఒక్కరూ షోరూముకి విచ్చేసి, మా ప్రత్యేకమైన డిజైనరీ కలక్షనులు ఎంపిక చేసుకొని, ఈ ఆఫర్ ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో వైశ్యరాజు జ్యూయలర్స్ చైర్మన్- వైశ్యరాజు ఫల్గుణరాజు, సంస్థ డైరక్టర్లు వైశ్యరాజు నరేష్, వైశ్యరాజు కిరణ్ కుమార్ రాజు పాల్గొన్నారు.

# హై వే ప్రయాణం... పై లోకాల కేనా?

## గోవుల యజమానుల నిర్లక్ష్యం వల్ల తరచూ ప్రమాదాలు
## చింతపల్లి సర్పంచ్ దురియాపుష్పలత.



**చింతపల్లి జూన్ 2 ప్రభాతవార్త.**

అభివృద్ధిలో భాగంగా నిర్మిస్తున్న నేషనల్ హైవే పై, చింతపల్లి పట్టణంలో గోవుల యజమానులు వాటి నుండి పాలన సేకరించి పని అయిపోయిందన్నట్టుగా వాటిని నిర్లక్ష్యంగా వదిలేయడం వలన రోడ్లపై ప్రయాణం చేసేవారికి తరచూ ప్రమాదాల సంభవిస్తున్నాయని మేజర్ పంచాయతీ చింతపల్లి సర్పంచ్ దురియ పుష్పలత అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ పశువుల యజమానులు వాటి నుండి పాలను తీసుకొని తర్వాత నిర్లక్ష్యంగా వాటిని వదిలి వేయడం వల్ల అవి రోడ్లపై చెత్తను తింటూ, రాత్రి వేళల్లో నేషనల్ హైవే రోడ్ల పైన నిద్రిస్తున్నాయన్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న నేషనల్ హైవే రోడ్లపై వాహనాలతో అత్యంత వేగంగా వాహనదారులు ప్రయాణిస్తున్నారన్నారు. గోవులు రోడ్లపై నిద్రించడం వలన తరచూ ప్రయాణికులు ప్రమాదానికి గురవుతున్నారన్నారు. జరుగుతున్న ప్రమాదాల వల్ల అటు మూగజీవాలు, ఇటు మనుషుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి అన్నారు. విశాఖపట్నం నుండి సీలేరు మీదుగా భద్రాచలం బస్సులు రద్దీగా తిరుగుతున్నాయని అటువంటి సమయాల్లో రోడ్లపై నిద్రిస్తున్న గోవులను తప్పించబోయి ప్రమాదానికి గురైనట్లయితే ప్రయాణికులకు ప్రాణహాని కలుగుతుందని, అలాగే ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారికి కూడా ప్రాణహాని కలుగుతుందన్నారు. ఇప్పటికైనా పశువుల యజమానులు మూగజీవాల మరియు మనుషుల ప్రాణాలు విలువను తెలుసుకుని తమ ఇళ్ల వద్ద వారి గోవులను కట్టవలసిందని ఆమె తెలిపారు. అలా చేయని వారిపై పశువులను గోశాలకు తరలించి వాటి యజమానులకు జరిమానా విధించడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు.

## జాతీయ రహదారి మధ్యలో అటవీ ప్రాంతాన్ని. డి. ఎఫ్ ఓ పరిశీలన



**రాజవొమ్మంగి, జూన్ 02, ప్రభాతవార్త**


జాతీయ రహదారి 516 ఈ నిర్మాణ పనుల్లో అటవీ అభ్యంతరాలు వల్ల పనులు ఆగిన ప్రాంతాలను సోమవారం డి. ఎఫ్. ఓ రవీంద్ర దామ పరిశీలించారు. రాజవొమ్మంగి రేంజ్ పరిధిలో గొండోలు, జడ్డంగి సూరంపాలెం సమీపంలో గల అడవులను చూసారు. అటవీక్షేత్రాధికారి ఉషారాణి రికార్డులు ప్రకారం అడ వులకు ఎంత నష్టం జరుగుతుందనే వివరాలతో బాటు మ్యాఫ్ లను కూడా చూపించారు. ఈకార్యక్రమంలో డి. ఎఫ్ ఓ రవీంద్రదామ, సబ్ డి. ఎఫ్. ఓ. జె. వెంకటసుబ్బారెడ్డి, రాజవొమ్మంగి అటవీ క్షేత్రాదికారి ఉషారాణి, సెక్షన్ ఆఫీసర్లు రాము, సుబ్బయమ్మ, అర్జునుడు, బీట్ ఆఫీసర్స్ సూర్యప్రసాద్, నరేష్, బాపిరాజు, బేస్ క్యాంపు సిబ్బంది విధులను నిర్వహించారు.

## అనేక వ్యాధుల నివారణకు ఉచితంగా దొరికే ఔషదం...
## వాటర్ యాపిల్



**రాజవొమ్మంగి, జూన్ 02, ప్రభాత వార్త**

అనేక వ్యాధులు నివారణకు ఖర్చులేని ఔషదంలో వాటర్ రోజ్ యాపిల్ ను ప్రధానంగా చెప్పవచ్చు. జడ్డంగి మడేరు అనకట్ట సమీపంలో జాతీయ రహదారి ప్రక్కనే నివాసం ఉంటున్న గుత్త గోపాలకృష్ణ చౌదరి నివాసం ప్రాంతంలో వాటర్ యాపిల్ గుత్తులుగా కాయడంతో స్థానికులకు ఉచితంగా ఇస్తున్నారు. వాటర్ యాపిల్ పండు 100 గ్రాములు ఉంటే దానిలో 90 గ్రాములు నీరు ఉంటుంది. ఇక విటమిన్ సి, ఎ తోబాటు పోషక విలువలు ఈ పండులో ఉంటాయి. బరువు తగ్గడానికి, షుగర్ వ్యాధి నివారణలో అధిక రక్తపోటు అదుపు చేయడానికి దోహద పడుతుంది. ఊబకాయం, డీహైడ్రేషన్, చర్మ సంభంద వ్యాదులు నివారణకు ఈపండు దోహద పడుతుందని శాంకేతిక సమాచారాన్ని బట్టి ఈపండ్లలో తక్కువ మొత్తంలో విటమిన్ ఎ, విటమిన్ ఇ, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం మరియు మాంగనీస్ కూడా ఉంటాయి, తెలుస్తుంది.వాటర్ యాపిల్స్ పిల్లలకు ఆరోగ్యకరమైన స్నాక్ ఎంపిక,ఎందుకంటే వాటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి మరియు అవసరమైన విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. వాటర్ యాపిల్ లో అధిక నీటి శాతం ఫైబర్ ఆరోగ్యకరమైన జీర్ణక్రియ, సాధారణ ప్రేగు కదలికలకు తోడ్పడతాయి. వాటర్ యాపిల్ ను ఏ సమయంలో నైన తీసుకోవచ్చు.



Main tab page 7_2_Main tab page 7_2.qxd 6/2/2025 11:48 PM Page 1






# అట్టహాసంగా రేషన్ డిపోలో సరుకులు పంపిణీ ప్రారంభం

## - ప్రజల సంతోషమే కూటమి లక్ష్యం "బోడపాటి"

**నక్కపల్లి ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొబైల్ వ్యాన్ ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేసే విధానానికి స్వస్తి పలికి నేరుగా రేషన్ డిపోల ద్వారా సరుకులు ఇచ్చే కార్యక్రమాన్ని పాయకరావుపేట మండలంలో వివిధ గ్రామాల్లో తాసిల్దార్ ఆధ్వర్యంలో అట్టహాసంగా ఆదివారం ప్రారంభించారు. మండలంలోని పెద రామభద్రపురం శ్రీరాంపురం గ్రామాల్లో పౌర సరఫరాల శాఖ రాష్ట్ర డైరెక్టర్ బోడపాటి శివ దత్త పాల్గొని రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా ఆయా డిపోల నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఆయనకు గ్రామస్తులు వినియోగదారులు స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మంత్రి నాదిడ్ల మనోహర్ నాయకత్వంలో ప్రధాన మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆలోచించి పాత విధానానికి జెండా ఊపారని అన్నారు. మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు గంపల చిట్టిబాబు, షాప్ నుండి సరుకులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో రామభద్రపురం టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు సింగంశెట్టి శ్రీను, మాజీ అధ్యక్షులు కలిగట్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు గంపల సుబ్బారావు, జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప సర్పంచ్ మంచి కంటి రాజు, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బెల్లాల అచ్చారావు, మాజీఎంపీటీసీ వాసంశెట్టి రమణ ,జనసేన నాయకులు అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, యలమంచిలి చంద్రరావు, రాజు బంగారి, బత్తిన గోవిందరావు, గన్నియ్య, గంపల సత్తిబాబు, నూకరాజు గంపల జ్యోతి కుమార్, నందికి యతేష్, కోర్టు గణేష్, వెంకటప్పయ్య, గోవింద్, జయరాజ్ పాల్గొన్నారు.





## మృతురాలు కుటుంబానికి జనసేన ఆర్థిక సాయం

**చోడవరం, జూన్ 2, ప్రభాతవార్త**



చోడవరం మండలం గౌరీపట్నం గ్రామానికి చెందిన కోరుకొండ లక్ష్మి కొంత కాలం క్రితం కరెంటు షాక్ తో మృతి చెందిన్నది ఈమె జనసేన పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం వలన లక్ష్మీ కుటుంబానికి జనసేన పార్టీ ప్రమాద బీమా 5,00,000 భీమా చెక్ ను సోమవారం ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చేతులు మీదగా వారి కుమారులు కోరుకొండ అప్పల నాయుడుకు అందజేశారు. విజయవాడ మంగళగిరి పార్టీ ఆఫీసులో జరిగిన ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు గూనూరు మూలునాయుడు పట్టణ అధ్యక్షులు కర్రి రమేష్ గ్రామ పార్టీ కన్వీనర్ యేసు గణేష్ పాల్గొనారు.

## శ్రీవారి అక్షయపాత్ర ఆధ్వర్యంలో అన్న సమారాధన

**చోడవరం, జూన్2, ప్రభాతవార్త**



చోడవరం కోపరేటివ్ కాలనీలో గల ఆపదహార శ్రీనివాస క్షేత్రంలో శ్రీవారి అక్షయపాత్ర ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి ఆదివారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సుమారు 400 మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వింజమూరు శంకర్, తాడిపనసారెడ్డి వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులందరూ ప్రతినెల మొదటి ఆదివారం అన్న సమారాధనలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించవలసినదిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో జలుమూరి కాశీరాజు, దేవరపల్లి వెంకట అప్పారావు, పందిరి శ్రీను, పప్పు శ్రీను, విసు, పార్థు, లలితా మహిళా మండలి సభ్యులు, శ్రీవారి సేవకులు, టి శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కోన తాతారావును సత్కరించిన తోట నగేష్

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఉమ్మడి విశాఖ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ గా విశాఖపట్నంలో బాధ్యతలు చేపట్టిన కోన తాతారావును జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ తోట నగేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఆ సందర్భంలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తోపాటు పార్లమెంటు సభ్యులు, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ లను నగేష్ కలిసి కొన్ని విషయాలు మాట్లాడారు.





## విద్యార్థినికి సత్కారం


**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి పట్టణానికి చెందిన మేడిశెట్టి శ్రీనివాసరావు (కండక్టర్ శ్రీను )మేనకోడలు ప్రగడ పల్లని మాన్య ను రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ ఘనంగా సత్కరించారు. జాతీయ స్థాయిలో జరిగిన జేఈఈ అడ్వాన్స్ లో 254 ర్యాంకు సాధించి నక్కపల్లి కి ఒక మంచి పేరు తెచ్చిన విద్యార్థిని ఘనంగా గ్రామస్తులు సత్కరించారు. సత్కరించిన వారిలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ,వార్డు సభ్యులు గొడుగుల బంగారాజు, ముద్దా సన్యాసిరావు, ముద్దా శ్రీనివాసరావు,మాస్టర్ లంక సత్తిబాబు, అల్లాడ కొండబాబు, దేవవరపు వెంకట సత్తయ్య తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

## కోన తాతారావు ను సత్కరించిన "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఉమ్మడి విశాఖ జిల్లా డిసిసిబి బ్యాంక్ చైర్మన్‌గా ఎన్నికైన కోన తాతారావును మర్యాదపూర్వకంగా కలిసి ప్రమాణ స్వీకారం సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు ఘనంగా సత్కరించారు. కోన తాతారావును కలిసిన వారిలో జిల్లా జనసేన పార్టీ సహాయ కార్యదర్శి కురం దాసు అప్పలరాజు, ఎలమంచిలి చంద్రరావు, శ్రీను, బంగారి రాజు, బత్తిన గోవిందు, సాయి, పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు ఉన్నారు.

## అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ ఎంపి

**ఎలమంచిలి, జూన్ 2, ప్రభాతవార్త**



మండలంలోని లైన్ కొత్తూరు గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎంపీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభయ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ నాయకులు ఈత్తం శెట్టి సన్యాసినాయుడు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల నానాజీ, కరణం రవికుమార్, లైన్ కొత్తూరు మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

**ఎలమంచిలి, జూన్ 2, ప్రభాతవార్త**

మండలంలోని లైన్ కొత్తూరు గ్రామంలో అభయ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వాదం పొందారు. అనంతరం స్వామి వారి చేత ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు,మున్సిపల్ జనసేన నాయకులు ఉటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గంధం శివ, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల వేదికలో 30 ఫిర్యాదులు

### - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, జూన్ 2, ప్రభాతవార్త**



జిల్లా పోలీసు కార్యాలయం లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు మొత్తం 30 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ వివాదాలు మరియు చీటింగ్ తదితర అంశాలు ఉన్నాయి. ప్రతి సోమవారం నిర్వహించే ఈ వేదికలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్వయంగా హాజరై, ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీక రించి, వారితో ప్రత్యక్షంగా మాట్లాడారు. ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణమే విచారణ చేపట్టి చట్టపరమైన పరిష్కారం అందించాలని సూచించారు. "ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా పరిష్కరించడానికి పోలీసు శాఖ కట్టుబడి ఉంది. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటాం," అని ఎస్పీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, ఎస్సై డి.వెంకన్న సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్‌షాపును ప్రారంభించిన టిడిపి మండల ప్రెసిడెంట్ ప్రదీప్

**పాయకరావుపేట రూరల్, జూన్ 2, ప్రభాతవార్త**



మండలంలోని శ్రీరాంపురంలో 29 వ రేషన్ షాపుకు ఇటీవల రెవెన్యూ అధికారులు కొత్త డీలరుగా నేతల నాగవేణిను నియమించారు. ఈ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ చించలపు ప్రదీప్ (పద్దు) ఈ రేషన్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త రేషన్ డీలరు నాగవేణికి పద్దు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చించలపు పద్దు మాటాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్, తహశీల్దారు గారా ఆనందరావు, ఆర్ఐ టి త్రినాధ్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ఎల్ రాజేంద్రప్రసాద్, తహశీల్దారు కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ రెడ్డి దుర్గా సూర్య ప్రకాష్ , వీఆర్వో టి శ్రీనివాసరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్ , తెలుగుదేశం పార్టీ పాయకరావుపేట టౌన్ ప్రెసిడెంట్ యాళ్ల వరహాలబాబు, పార్టీ సీనియర్ నాయకులు పెదిరెడ్డి చిట్టిబాబు, బొందు కాశీ విశ్వనాద్, జూరెడ్డి ప్రసాద్, వేములపూడి అప్పారావు, తలారి రాజా, శ్రీనివాస రాజు, చించులపు వెంకట కృష్ణ, తెలుగుదేశం పార్టీ శ్రీరాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడు కురందాసు రమణ, గోవిందు, పి మల్లిబాబు, బంగారి, ధార, పెంటయ్య, చించలపు సన్యాసమ్మ, కురందాసు సుబ్బలక్ష్మి, గుడబంటి శాంతమ్మ, జి అన్నవరం, గుడబంటి అన్నవరం, సూరి చంద్ర, భూషణం, శివ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్అండ్ఆర్ ప్యాకేజీపై రీ సర్వే నిర్వహించండి

### : "కొప్పిసెట్టి"కి వినతి




**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా నిర్వాసితులకు ఇస్తున్న ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సక్రమంగా లేదని, తిరిగి సర్వే చేయాలని ,ఈ విషయాన్ని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకువెళ్లాలని, అక్కడ నిర్వాసితులు నక్కపల్లి పార్టీ కార్యాలయంలో టీడీపీ పార్టీ నియోజక వర్గం కన్వీనర్ కొప్పిసెట్టి వెంకటేష్ ని వేంపాడు, అమలాపురం రెవెన్యూ పరిధిలో ఉన్న భూములు ఇచ్చిన రైతులు కలసి వినతి పత్రం అందజేశారు. అమలాపురం పంచాయితీ శివారు ములపర్ర గ్రామంలో ఏపీఐఐసీ ఆర్ అండ్ ఆర్ ఎంపిక ప్రకటనలో ఇచ్చిన గ్రంకంతం సర్వే నంబర్ 383/5, రాస్తా386/1 సర్వే నంబరులో ఉన్న ఇళ్లకు నష్టపరిహారం సక్రమంగా నిర్ణయించలేదని ఆయన ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు10 లక్షలు ఉన్న ఇంటికి 34 లక్షలు రికార్డు చేశారని, మరి కొన్ని ఇళ్ళకి 8 లక్షలు విలువ ఉన్న చాలా తక్కువ విలువ 4 లక్షలు విలువ కట్టారని అన్నారు .5 లక్షలు విలువ గల ఇంటికి 1 లక్ష రూపాయలు రికార్డు చేశారని చెప్పి లబోదిపోమన్నారు.మరల రీ సర్వే చేసి న్యాయం చేయాలని ప్యాకేజీ వివాహం అయిన ఆడపిల్లలకి వర్తింప చేయాలని కోరారు. స్పందించడం వెంకటేష్ ఈ విషయం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్తానని న్యాయం జరిగేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. వెంకటేశం కలిసిన వారిలో సర్పంచ్ పెదపూడి శంకర్రావు, సర్పంచ్ నర్సింగరావు, మత్స్యకార నాయకులు ఎరుపల్లి అప్పలరాజు ఉన్నారు.

## విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు పంపిణీ

**అనకాపల్లి, జూన్ 2, ప్రభాతవార్త**



మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకే వాసవి క్లబ్ రూరల్ పచ్చిగోళ్ళ కుటుంబం ఇంటర్నేషనల్ వారి సహకారంతో విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ లను అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పచ్చి కూర రాము, శ్రీ నూకాంబిక ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగ శ్రీను చేతుల మీదుగా ప్రోత్సాహంగా బహుమతులను అందజేశారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో సమాజానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రత్యేకతలు తీసుకొచ్చే విధంగా ఉన్నతమైన విద్యను అభ్యసించి ముందంజలో ఉండాలని అతిధులు ప్రోత్సహించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఓరిగంటి నాగమణి, ప్రోగ్రాం చైర్మన్లు బిజెపి సీనియర్ నాయకులు గంగుపాం నాగేశ్వరరావు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కాండ్రేగుల దుర్గాప్రసాద్, పివిఎన్ నాగజ్యోతి, అమరజీవి పొట్టి శ్రీరాములు భవనం నిర్మాణ నిర్వాహకులు పి ఎం ఎల్ నరసింహ మూర్తి పాల్గొని విజయవంతం చేపట్టారు.

## రేషన్ సరుకులు పంపిణీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని ఉపమాక శివారు మన బాల వాణి పాలెం గ్రామంలో రేషన్ డిపోల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ మళ్లీ చేపట్టిన సందర్భంగా ఆదివారం రేషన్ డీలర్ హరి ఆధ్వర్యంలో జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాము గణేశ్వరరావు, సత్తిబాబు, గొర్ల రమణ, దేవుళ్ళు, గొర్ల రవి, కెవి రమణ ,గొర్ల రాజు, తాతాజీ తదితరుల చేతుల మీదుగా వినియోగదారులకు పంపిణీ చేశారు.

## వృద్ధుల ఇళ్లకు రేషన్ సరుకులు అందజేసిన డీలర్ పిక్కి గంగరాజు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రేషన్ డిపోల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాజయ్యపేట గ్రామంలో డీలర్ పిక్కి గంగరాజు పలువురు వృద్ధులు, వికలాంగులు ఇంటికి వెళ్లి రేషన్ సరుకులు అందజేశారు. ఈ ఎన్నాళ్ళకు మళ్ళీ మా ఇళ్లకు వచ్చి సరుకులు అందజేస్తున్నారు అంటూ సంతోషం వ్యక్తం చేశారు.

## సాయి మెరైన్ పై చర్యలు తీసుకోవాలని ఆందోళన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మెరైన్ రొయ్యల కంపెనీ గుడివాడ గ్రామానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సోమవారం గుడివాడ గ్రామ పంచాయతీ ప్రజలు సాయి మెరైన్ కంపెనీ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఎస్. రాయవరం మండలం గుడివాడ రెవెన్యూ పరిధిలో సాయి మెరైన్ ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ 2 కంపెనీ 2018 సంవత్సరంలో నిర్మించారు. ఈ కంపెనీ నిర్మాణం కొరకు ఆనాడు ఉన్న గుడివాడ గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేయడం జరిగింది. తీర్మానంలో పొందుపరిచిన అంశాలు కానీ ఆనాడు కంపెనీ యాజమాన్యం గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలు కానీ నేటికీ అమలు చేయలేద న్నారు. కంపెనీ ఏర్పాటు చేసిన దగ్గర నుండి ప్రజలకు పర్యావరణానికి నష్టం కలిగించే విధంగా కంపెనీ యాజమాన్యం చర్యలు బాధపడకండి ఆరోపించారు. కంపెనీలో వాడిన వ్యర్ధ జలాలను విచ్చలవిడిగా కంపెనీ చుట్టూ ఉన్న చెరువులు, పంటకాలవలు, పంట భూములలో వదులు తున్నారు దాని కారణంగా సుమారు 250 ఎకరాలు పంట భూములు పంటల పండకుండా బీడు భూములుగా మారిపోయాయి అన్నారు,పశువుల సైతం నీరు తాగడానికి అవకాశాలను లేని పరిస్థితులు ఏర్పడ్డాయని అప్పల రాజు అన్నారు. కంపెనీ నుండి వస్తున్న వ్యర్థ జలాలు, వాయు కాలుష్యం వల్ల చుట్టూ ఉన్న గ్రామప్రజలు అనేక రకాల వ్యాధులు బారిన పడుతున్నారు వీటిని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల కంపెనీలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన హులక అనిత కుటుంబానికి రెండు లక్షల యాభై వేలు ఇ నష్ట పరిహారం చెల్లించడం చాలా దారుణమైన చర్యని దానిని 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లుతో కూడిన వినతి పత్రాన్ని కంపెనీ జనరల్ మేనేజర్‌కు అందజేశారు. ప్రస్తుతం కంపెనీ చైర్మన్ స్థానికంగా అందుబాటులో లేరని ఈనెల తొమ్మిదో తేదీన కంపెనీకి వస్తారని ఆ సందర్భంగా చర్చించి సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు.ఈ విష యం గ్రామస్తులు తొమ్మిదో తేదీ వరకు వాయిదా వేసుకున్నారు. తొమ్మిదో తేదీన సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.రాయవరం ఎస్.ఐ. విభూషణ్ రావు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధూళి శ్రీనుబాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అప్పలరాజు మండల కార్యదర్శి ఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఒత్తిడిని తగ్గించవచ్చు: డిటిసి జి మనోహర్

**అనకాపల్లి, జూన్ 2, ప్రభాతవార్త**



రోజు ప్రాణాయామం, ధ్యానం చెయ్యడం వల్ల ప్రయాణాల్లో వచ్చే మానసిక ఒత్తిడిని తగ్గించవచ్చు ప్రతి ఒక్కరూ డ్రైవర్ విధిగా రోజు యోగ సాధన చేసినట్లయితే డ్రైవర్లు రోగాలు బారిన పడకుండా ప్రశాంతంగా జీవిస్తారని జిల్లా రవాణా శాఖ అధికారి జి. మనోహర్ అన్నారు. యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా సోమవారం అనకాపల్లి పట్టణం రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఉదయం ఏడు గంటలకు జిల్లా రవాణా శాఖ సిబ్బంది మరియు ఆటో, టాక్సీ డ్రైవర్లతో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగ గురువులు మంగియ్య, బి.అప్పారావు, ఈ కార్యక్రమాన్ని నడిపిస్తూ యోగాలోని ఆసనాలు బ్రీతింగ్ టెక్నిక్స్ అన్నీ కూడా చేసి చూపించి అందరితో చేయించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి జి. మనోహర్ మాట్లాడుతూ డ్రైవర్లు ఎక్కువ సమయం వాహనాల్లో గడిపే కారణంగా శారీరక, మానసిక ఒత్తిడికి గురవుతారు. అలాంటి పరిస్థితుల్లో యోగా అనేది ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది అని తెలిపారు. నర్సీపట్నం ప్రాంతీయ్య రవాణా శాఖ అధికారి ఎన్ రమేష్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేసినట్లయితే అందరూ ఆరోగ్యంగా జీవిస్తారని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతారన్నారు. రాబోయే జూన్ 21 వ తారీఖున విశాఖపట్నంలో జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవం కి అందరూ సమాయత్తం కావాలని ప్రతి ఒక్కరితో యోగా యాప్ లో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని సూచించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ప్రకాష్‌రావు, రాజన్న, వెంకట రావు, పరిపాలన అధికారి బాల జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

Main tab page 6_Main tab page 6.qxd 6/2/2025 11:48 PM Page 1






# ట్రైబల్ కమ్యూనిటీ యోగా విజయవంతం చేయండి

## - జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**పాడేరు, జూన్ 2, ప్రభాతవార్త**

యోగాంధ్రలో భాగంగా ఈనెల 4వ తేదీన రంపచోడవరం డివిజన్లో 5,000 మంది ట్రైబల్ కమ్యూనిటీతో యోగాను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లాలోని ఐటీడీఏల ప్రాజెక్ట్ అధికారులు, ఎంపీడీవోలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్లో కలెక్టర్ మాట్లాడుతూ అన్ని జిల్లాలలో థిమ్ బేస్డ్ యోగాలు నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మన జిల్లాలో ట్రైబల్ కమ్యూనిటీ యోగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యోగాలో 5000 వరకు రెబెల్ కమ్యూనిటీ భాగస్వాములు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రంపచోడవరం డివిజన్ గంగవరం మండలంలో జిల్లా పరిషత్ హై స్కూల్, జూనియర్ కాలేజ్ మైదానంలో యోగ సాధనకు ఏర్పాట్లు చేయాలని ఎస్ డి సి అంబేద్కర్ను, డి ఎల్ డి వో కోటేశ్వరావును ఆదేశించారు. మూడవ తేదీన అరకులో పర్యాటక యో గఈనెల మూడవ తేదీన అరకు ట్రైబల్ మ్యూజియంలో వెయ్యి మందితో పర్యాటక యోగ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. యోగాంధ్రలో భాగంగా జిల్లాలో నాలుగు రోజులపాటు పర్యాటక యోగాకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో గత నెల 29వ తేదీన అనంతగిరి మండలం బొర్రా గుహల వద్ద 1100 మందితో యోగ సాధన నిర్వహించడం జరిగింది. అదే స్ఫూర్తితో మూడవ తేదీన అరకులో యోగ సాధన నిర్వహించాలన్నారు. అదేవిధంగా ఈనెల 11వ తేదీన మారేడుమిల్లిలో, 17వ తేదీన చాపరాయి జరపాతాల వద్ద పరిగెటక యోగ నిర్వహించినట్లు కలెక్టర్ వివరించారు. యోగసాధనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, యోగ సాధన దినచర్యలో భాగం కావాలని సూచించిన కలెక్టర్ ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని వ్యాప్తంగా రెండు కోట్ల మందితో యోగ కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. అందులో భాగంగా మన జిల్లా నుండి 4,32,545 మంది యోగ కార్యక్రమంలో నమోదు చేసుకోవాలని లక్ష్యం నిర్దేశించగా, ఇప్పటివరకు 3,91,032 మంది నమోదు చేసుకున్నారని కేవలం మరో 9 మిగిలి ఉన్నందున మండలాల ఎంపీడీవోలు యోగ లక్ష్యసాధన పై దృష్టి సారించాలని ఆదేశించారు. అదే విధంగా కొన్ని సచివాలయాల పరిధిలో యోగ పోటీలు నిర్వహించకపోవడం లేదా పోర్టల్ లో అప్లోడ్ చేయకపోవడం జరిగిందని, నేటితో గ్రామస్థాయి పోటీలు పూర్తయినందున ఆయా పోటీలు వివరాలను వెంటనే అప్లోడ్ చేసి నివేదిక సమర్పించాలని, రేపటినుండి మండల స్థాయి పోటీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్లో జెసి డాక్టర్ అభిషేక్ గౌడ, ప్రాజెక్ట్ అధికారులు కే సింహాచలం, అపూర్వ భరత్, సబ్ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా అధికారులు, జిల్లా యోగా నోడల్ అధికారి ఎంవిఎస్ లోకేశ్వరరావు, అన్ని మండలాల ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.



# మాతృమూర్తికి పుట్టెడు దుఃఖం..

*- మూడు నెలల ఆడశిశువు మృతి..*

*- పి.హెచ్.సి లో కనీస సౌకర్యాలను పట్టించుకొని అధికారులు*

**రాజవొమ్మంగి, జూన్ 2, ప్రభాతవార్త**

జన్మనిచ్చిన మూడు నెలల. శిశువు మరణంతో ఆ మాతృమూర్తి పుట్టెడు దుఃఖంతో కన్నీటి పర్యం తమవుతోంది. జడ్డంగి పి. హెచ్. సి పరిధిలో గల వాతంగి గ్రామానికి చెందిన సంపంగి రాఘవ రెండో కాన్పుగా జన్మనిచ్చిన మూడు నెలలు అడశిశువు రంపచోడవరం ఆసుపత్రిలో సోమవారం ఉదయం తొమ్మిది గంటలు సమయంలో మరణించింది. జడ్డంగి పి.హెచ్.సి వైద్యాధికారి డా నాగార్జునను ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా ఈరోజు



ఉదయం ఐదు గంటలు సమయంలో శ్వాస సమస్యతో ఆ శిశువుని తీసుకొని వచ్చారన్నారు. ఆక్సిజన్ పెట్టడానికి విద్యుత్ లేకపోవడంతో బాటు ఎక్సరే అవసరమని గుర్తించి అడ్డ తీగల ఆసుపత్రికి వెంటనే పరీక్షలు చేసి రిఫర్ చేసామన్నారు. అక్కడ నుండి రంపచోడవరం ఆసుపత్రికి రిఫర్ చేయగా రంపచోడవరం ఆసుపత్రిలో శిశువు మరణించిందని అన్నారు.పి. హెచ్.సిలో కనీస సౌకర్యాలను పట్టించుకోని అధికారులు రాజవొమ్మంగి మండలంలో మూడు పి.హెచ్.సిలకు ముగ్గురే వైద్యులు ఉన్నారు. జడ్డంగి పి. హెచ్.సి ఆవరణలో రోగులకు త్రాగునీరు, అవసరాలకు చేతి పంపు లేదు. పి.హెచ్.సికి బర్త్ వెయిటింగ్ హాలు మంజూరైనా నేటికీ పనులు ప్రారంభించలేదు. నైట్ వాచ్ మెన్ లేరు. అడ్డతీగల, రాజవొమ్మంగి పి. హెచ్. సి పరిధిలో రోగులు ఇక్కడికే వైద్యసేవలకు వస్తారు. మందులు సరిపోని పరిస్థితి ఏర్పడుతుంది. జడ్డంగి పి. హెచ్. సి లో మే నెలలో 10 ప్రసావాలు జరగాల్సి ఉండగా అన్నీ రిఫర్ చేయాల్సి వస్తోంది. పి.హెచ్.సి ప్రసావాలుతో బాటు మాతా శిశు సంక్షేమం పై గత ఉమ్మడి జిల్లాల్లో జిల్లా స్థాయి, కాని ఐటిడి ఏపి.ఓ స్థాయి అధికారులు రివ్యూ చేయడం జరిగేది. పి.హెచ్.సి ఆపురేషన్ థియేటర్ లో కనీస ఆటో క్లావ్ లేదు. అధికారులు జిల్లా, డివిజన్ కేంద్రాలకే పరిమితం అవ్వడంతో గిరిజనులు ఆరోగ్యానికి కనీస సౌకర్యాలు లేని పరిస్థితులు కొనసాగుతున్నాయి.



## అరకు ఎంపి తనూజ రాణికి కిండంగి ప్రజలు కృతజ్ఞతలు

**పాడేరు,జూన్2, ప్రభాతవార్త**

పాడేరు మండలం కిండంగి పంచాయతీ కిండంగి గ్రామంలో శ్రీరామశరణ బాబాజీ స్థాపిత శ్రీ సీతారాముల ఆలయానికి ప్రహరీ నిర్మాణానికి అరకు ఎంపీ తనూజరాణి ఎంపీ గ్రాంట్స్ నుంచి నిధులు మంజూరు చేశారు. ఈ నిధులు మంజూరు చేసిన ఎంపి తనూజరాణి కి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అలాగే ఈ నిధులు మంజూరుకు సహకరించిన విశ్రాంత అడిషనల్ రిజిస్టర్, కోఆపరేటివ్ మెంబర్,ఏపీ కోఆపరేటివ్ ట్రిబ్యునల్ ఓంద్రు రామమూర్తి సహాయసహకారాలు అందజేయడంతో కిన్నదగి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీ వర్కర్ కుటుంబానికి యూనియన్ సహాయం

**రాజవొమ్మంగి, జూన్ 2, ప్రభాతవార్త**

కింద్ర కాలనీ గ్రామ అంగన్ వాడీ వర్కర్ బి. రాజులమ్మ అనారోగ్యంతో గత నెల 24 తేదీన ఇంటి వద్ద మరణించడం జరిగింది. సోమవారం రాజవొమ్మంగి యూనియన్ లీడర్ కలింకోట వెంకటలక్ష్మికి యూనియన్ తరుపున రూ. 10 వేలు సహాయాన్ని కుటుంబీకులకు అందించారు. కార్యక్రమంలో వెంకటలక్ష్మి, సెక్టార్ లీడర్ మంగ, వర్కర్స్ సత్యవేణి, వరలక్ష్మి, సత్యవతి, పూర్ణమ్మ, రత్నకుమారి,విశ్రాంతి, ఎర్రయ్యమ్మ పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ సోలార్ విద్యుత్తుపై అవగాహన కల్పించండి

### - జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



**పాడేరు,జూన్ 2, ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి సూర్య ఘర్ సోలార్ విద్యుత్తుపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేసారు. సోమవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి ఐటిడి ఏ పి ఓలు, ట్రాన్స్కో, గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్, ఎంపిడి ఓలు, తాహశీల్దారులతో పీ ఎం సూర్య ఘర్ సోలార్ విద్యుత్తు ప్యానెల్స్ ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిపై కప్పుపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం రాయితీలు ఇస్తుందన్నారు. విద్యుత్తు వినియోగదారులు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం వలన విద్యుత్తు పోతుందనే టెన్షన్ ఉండదన్నారు. పట్టణ, గ్రామీణ ప్రజలు సోలార్ ప్యానెల్సుకు అర్హులన్నారు. ఇంటిపై కప్పుపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడానికి స్థలం ఉన్న ప్రతీ ఒక్కరూ పి. ఎం. సూర్య ఘర్ పథకానికి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పాడేరు, రంప చోడవరం, చింతూరు ఐటిడి ఏపిఓలు డా. ఎం. జె. అభిషేక్ గౌడ, కట్టా సింహాచలం, అపూర్వ భరత్ ట్రాన్స్కో ఎస్. ఇ. ప్రసాద్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్.రజని, జిల్లా పంచాయతీ అధికారి బి. లవరాజు, 22 మండలాల ఎంపిడిఓలు, తాహశీల్దారులు పాల్గొన్నారు.

## 22కిలోల గంజాయి పట్టివేత.. ఇద్దరు అరెస్ట్

**చింతూరు, జూన్ 2, ప్రభాతవార్త**



ఒరిస్సా నుండి అక్రమంగా గంజాయిని గుంటూరు కు తరలిస్తున్న ఇద్దరు యువకులను చింతూరు పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ లక్షన్నార విలువైన 22కిలోల గంజాయి, ఒక బైక్, రెండు మొబైల్ లు స్వాధీనం చేసుకున్నారు.చింతల కృష్ణ, పల్లీల దుర్గాప్రసాద్ అనే ఇద్దరు యువకులను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్టు చింతూరు ఎస్ ఐ రమేష్ తెలిపారు.

## పాడేరు డీఎఫ్ఓ కార్యాలయంలో యోగా సాధన

**పాడేరు, జూన్ 2, ప్రభాతవార్త**





యోగాంధ్ర కార్యక్రమం భాగంగా పాడేరు డివిజనల్ అటవీ శాఖ అధికారి పీవీ సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో పాడేరు డివిజనల్ కార్యాలయం ఆవరణలో యోగా సాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు అటవీ పరిధి అధికారి లావణ్య, ఆర్. రాజేశ్వరరావు, ఆర్.అప్పలనాయుడు,రేంజ్అధికారులు వెంకయ్య చౌదరి మరియు అటవీ సిబ్బంది అందరూ పాల్గొని యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు డీ ఎఫ్ ఓ పీవీ సందీప్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజూ యోగా సాధన చేయడం వలన వాటి ఉపయోగాలు వివరిస్తూ ఈ నెల 21 వ తేదీన అంతర్జాతీయ అంతర్ యోగా గురించి డీఎఫ్ఓ వివరించారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాతో ఏకాగ్రతను పెంపొందించుకోండి

### - ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి.గౌరీ శంకర్

**పాడేరు, జూన్ 2, ప్రభాతవార్త**



యోగాతో ఆధ్యాత్మికత ఏకాగ్రత పెంపొందించుకోవచ్చు అని యువతి యువకులు యోగ సాధనకు ముందుకు రావాలని ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి జి గౌరీశంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పాడేరు డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు యోగ సాధన వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కళాశాల ప్రధాన చార్యులు డాక్టర్ వనము చిట్టబ్బాయి ఆదేశాల మేరకు విద్యార్థిని విద్యార్థులకు యోగాంధ్ర పై వ్యాసరచన వకృత్వ క్విజ్ పోటీలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు కళాశాలలో వారికి బహుమతులు ప్రధానం చేస్తామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జానకిరామ్ తెలియజేశారు. కావున విద్యార్థిని విద్యార్థులు యోగా దినోత్సవం నాడు విధిగా అందరూ హాజరు కావాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ ఇంచార్జ్ డి.డి.రజనిని భర్తరఫ్ చేయాలి..!

*- జువెనైల్ జస్టిస్ కమిటీ హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆదేశాలు సహితం బేఖాతర్!*

*- దండకారణ్య ఉద్యోగ సమితి(డి.ఇ.ఒ) ధనంజయ్*

*- జిల్లా అధ్యక్షులు పాతుని చిట్టిబాబు ప్రధాన కార్యదర్శి*

**పాడేరు, జూన్ 2, ప్రభాతవార్త**

ప్రస్తుతం జరుగుతున్న సాధారణ ఉపాధ్యాయ, ఉద్యోగ బదిలీలలో పాడేరు ఐ.టీ.డి.ఏ ఇంచార్జి డి.డి రజని ఘోరమైన అవకతవకలకు పాల్పడటమే కాకుండా జువెనైల్ జస్టిస్ కమిటీ, హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అదేశాలను సహితం తుంగలో తొక్కి తనకు నచ్చినట్టు వ్యవహరిస్తు ఉపాధ్యాయ ఉద్యోగులను హక్కులను హరించివేస్తుందని దండకారణ్య ఉద్యోగ సమితి జిల్లా అధ్యక్షులు ధనంజయ్ తీవ్రంగా విమర్శించారు. జువెనైల్ జస్టిస్ కమిటీ, హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అదేశాల ప్రకారం బాలికలను లైంగిక వేధింపుల నుండి రక్షించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో బాలికల పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను మాత్రమే నియమించాలని, ఒకవేళ అర్హతగల మహిళా ఉపాధ్యాయులు లేని పక్షంలో ఏభై సంవత్సరాలుపై బడిన పురుష ఉపాధ్యాయులను నియమించాల్సి ఉన్నది. బాలికల పాఠశాలలో పని చేయుటకు ఆశక్తిగల అర్హత గల మహిళా ఉపాధ్యాయులున్నప్పటికి ఇంచార్జి డి.డి రజని మాత్రం పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడి పురుష ఉపాధ్యాయులను బాలికల పాఠశాలలో నియమించడం గమనార్హం. పాఠశాలల్లో విద్యార్థులకు పాఠలు చెప్పకుండా తప్పతాగి రోడ్లు వెంట తిరిగే కొంత మంది ఉపాధ్యాయుల సహకాంతో జువెనైల్ జస్టిస్ కమిటీ ఆదేశాలను సహితం ఏమాత్రం పట్టించుకోకుండా బేఖాతర్ చేస్తుందని డి.ఇ.ఓ నాయకులు విమర్శించారు. ఇంచార్జి డి. డి రజని ఆగడాలు గురించి ఇటీవల డి.ఎల్.ఓ కరపత్రం విడుదల చేసిందని అయినా సిగ్గు, శరం లేకుండా గిరిజన సంక్షేమ విద్యావ్యవస్థ ను నాశనం చేస్తున్నా చోటా గాళ్ల సహకారంతో తన అవినీతి ఆగడాలను కొనసాగిస్తుందని కనుక తక్షణమే జిల్లా కలెక్టర్ మరియు గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ జోక్యం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని, గిరిజన సంక్షేమ సాధారణ ఉపాధ్యాయ బదిలీల్లో కోర్టు ఆదేశాలు సహితం ధిక్కరించి అక్రమాలకు పాల్పడుతున్న డి.డి.రజనిని వ్యవహార శైలిని సుమోటోగా స్వీకరించి భర్తరఫ్ చెయ్యాలని, గిరిజన సంక్షేమ ఆశ్రమలను అవినీతి మయం చేసిన ఇంచార్జీ డి.డి రజని పై దండకారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ జాతీయ ఎస్టీ కమిషన్ కు ఆధారాలతో పిర్యాదు చేసిందని స్వీకరించిన జాతీయ ఎస్టీ కమిషన్ త్వరలో నే డిడి రజనిని సమన్లు ఇచ్చి విచారణకు పిలవనుందని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ బదిలీల్లో జరిగిన అక్రమాలపై డి.ఇ.ఓ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్కు ఫిర్యాదు చేస్తామని డి.ఇ.ఒ నాయకులు జి.దనుంజయ్, పాతుని చిట్టిబాబు తెలిపారు.

## మెగా డిఎస్సీలో ఏజెన్సీ పోస్టులు మినహాంచాలి

### - ఆదివాసి స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

### - ఆదివాసి గిరిజన సంఘం జీపు జాత డిమాండ్

**అరకులోయ, జూన్ 2, ప్రభాతవార్త**



ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీలో గిరిజన ప్రాంత పోస్టులు మినహా యింపు చేసి, గిరిజన ప్రాంత అభ్యర్థులకు ప్రత్యేక డిఎస్సి నిర్వహించాలని ఆదివాసి గిరిజన సంఘం జీపు జాతా లో డిమాండ్ చేసింది. ప్రత్యేక డిఎస్సి సాధన కై జరుగుతున్న జీపు జాత సోమవారం అరకులోయకు చేరుకుంది. ఈ సందర్భంగా శరభగుడ గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ అశోక్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వి మహేశ్వరావులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు గిరిజన ప్రాంతాల్లో నిరుద్యోగ అభ్యర్థులకు అనేక హామీలు ఇచ్చిందన్నారు. మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ టీచర్ పోస్టులును మినహాయించి గిరిజన ప్రాంతానికి ప్రత్యేక డిఎస్సి ఇవ్వాలని,100శాతం గిరిజన అభ్యర్థులతో నియామకాలు చేయాలని, ప్రస్తుతం ప్రకటించిన డీఎస్సీలో గిరిజన అభ్యర్థులకు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రాంత నిరుద్యోగుల సమస్యలు పరి ష్కారం చేయకుండా మొండిగా వ్యవహరిస్తే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున గిరిజన ప్రాంత నిరుద్యో గులంతా ప్రజలను కలుపుకొని పోరాటాలకు సిద్ధపడతామని తెలిపారు. జీపు యాత్ర లో నిరుద్యోగులను కదిలించేందుకు, చైతన్య పరిచేందుకు ఉపయోగపడతాయని, భవిష్యత్తు లో అన్ని గిరిజన సంఘాలు కలిసి నిరుద్యోగ సమస్యలపై గిరిజన ప్రాంతం లో ఐక్యంగా పోరాటాలకు ముందుకు వెళతామని తెలిపారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం ముగుస్తున్న గిరిజన ప్రాంతాల్లో సమస్యలు మాత్రం పరిష్కారం చేయలేదని, నిర్లక్ష్యం విడనాడి వెంటనే సమస్యలు పరిష్కారానికి చొరవ తీసు కోవాలని డిమాండ్చేశారు.కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షుడు జి బుజ్జి బాబు, మగన్న, సహదేవ్, రామారావు, ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షులు చట్టు మోహన్, ఏజెన్సీ డిఎస్సీ సాధన కమిటీ కన్వీ నర్ కిల్లో జగనాథం,కోకన్వీనర్ అశోక్ కుమార్, గుజ్జెల సురేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు, పద్మాపురం యూత్ అధ్యక్షులు విజయ్ కేశవరావు, చిన్న పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### - మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ

**ముంచంగిపుట, జూన్ 2, ప్రభాతవార్త**



మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రతి గ్రామానికి పక్కా రహదారి, గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, త్రాగునీరు వంటి మోలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య) అన్నారు. అరకు నియోజకవర్గం ఇన్చార్జి, ఎపి.ఎస్. ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ సివేరి. దొన్ను దొర ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని కుమడ పంచాయితీ దిగువ కుమడ గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఒకలక్ష 50వేల రూపాయల నిధులతో ప్రభుత్వం మంజూరు చేసిన మంచినీటి బోరు నిర్మాణానికి స్థానిక ఎంపీటీసీ కె. రాములమ్మ, సర్పంచ్ టి. భాస్కర రావు తో కలిసి ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మారుమూల గ్రామాలకు పక్కా రహదారి, ప్రతి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, మంచినీటి సౌకర్యం, విద్య వైద్యం వంటి మోలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మారుమూల గ్రామాలకు సకాలంలో మోలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి ఫలాలు పారదర్శకంగా అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, అధ్యక్షురాలు సన్యాసమ్మ అన్నారు. అదేవిధంగా కుమడ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పట్టిపీడిస్తోందని గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న తమ గ్రామంలో డ్రైనేజీ సమస్య తీరలేదని ఆయా గ్రామాల ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని ఈ విషయాన్ని ఉన్నతాధికారులతో చర్చించి గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడే విధంగా చర్యలు చేపడుతామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి గడ్డంగి. రామ్మూర్తి, ఆర్.కొండలరావు, ఎల్. సిద్ధేశ్వరరావు, టి. సత్యం బి. ఈశ్వర్ గ్రామస్తులు వి.ఆనందరావు కె. శంకర్ రావు వి. సుబ్బరావు కె. లింగన్న గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## వెన్నుపోటుదినం పోస్టర్ను ఆవిష్కరించిన వైకాపా

### - పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు, పార్టీ శ్రేణులు

**ముంచంగిపుట్టు, జూన్ 2, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు నియోజక వర్గం, ముంచంగిపుట్టు మండల కేంద్రంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు అధ్యక్షతన, ఆయన పార్టీ శ్రేణులతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జూన్ 4న వెన్నుపోటు దినం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా వైఎస్ఆర్సిపి జెసిఎస్ ప్రధాన కార్యదర్శి ఆరబీరు జగబంధు, వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పార్టీ బలోపేతానికి అభివృద్ధికి కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకి ప్రత్యేక గుర్తింపు,అవకాశం తప్పకుండా ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి అధికారంలోకి వచ్చి జూన్ 4వ తేదీకి ఏడాది పూర్తి చేసుకున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలోవిఫలం చెందిందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. ఎండియూ వాహనాలు 9260 వాహనాలు రద్దుచేసి 20,000మంది కుటుంబాలు జీవనోపాధిని కోల్పోయి రోడ్డున పడ్డారన్నారు. దీంతో గిరిజన ప్రాంతంలో కొండలు గుట్టలు ఎక్కి ఎంతో శ్రమించి డి ఆర్ డిపోలకు వెళ్లి రేషన్ బియ్యం తీసుకునే పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం కార్యాలయం పనుల నిమిత్తం గ్రామాల ప్రజలకు మండల కేంద్రాలకు పంపించి అధికారుల చుట్టూ తిప్పుతున్నారని వారు దుయ్యబట్టారు. మారుమూల గ్రామాలలో మిషన్ కనెక్టివిటీ రోడ్లు మరియు బ్రిడ్జిలు కల్వర్టులు వైసిపి ప్రభుత్వంలోనే ప్రారంభమై పూర్తి దశకు చేరుకున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా జె సి ఎస్ ప్రధాన కార్యదర్శి అరబీరు జగబందు ,అల్లూరి జిల్లా వైసిపి గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు జి .అర్జున్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వెంగడ .రమేష్ , గ్రామ పంచాయతీ సర్పంచులు దొర నీల కంఠం, వంతల గంగాధరమ్, మండి. బాబురావు, పంచాయితీ సెగ్మెంట్ ఎంపీటీసీలు మజ్జి. సుబ్బలక్ష్మి, తమర్బా గణపతి, కోడా నబ్బో మండల ప్రధాన కార్యదర్శి గొల్లోరి సన్యాసి రావు, మినుముల అప్పారావు, మండల పార్టీ నాయకులు సోనియా తిరుపతి రావు, జనం తిరుపతిరావు, వంతల దామోదరం, వంతల మోహన్ రావు, రోబ్బ రాజారావు పాల్గొన్నారు.

## ఇల్లులు, షాపులు పోతున్న గిరిజనులకు ప్రత్యామ్నాయం చూపాలి

### - గిరిజన సంఘం గౌరవ అధ్యక్షులు చిన్నయ్య పడాల్

**చింతపల్లి, జూన్ 2, ప్రభాతవార్త**



గిరిజన చట్టాలు హక్కులను అనుసరించి షాపులు, ఇల్లులు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నయం చూపించిన తర్వాతనే కాళీ చేయించాలని. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు. బోనంగి చిన్నయ్య పడాల్ అధికారులకు సూచించారు. అల్లూరి జిల్లాలో రోడ్ల విస్తరణలో పనులలోభాగంగా చింతపల్లి మండల కేంద్రంలో కూడా రోడ్డు విస్తరణ చేపట్టారు. ఆర్ అండ్ బి స్థలమైతే 40 మీటర్లు. పంచాయితీ స్థలం అయితే. 30 మీటర్లు ఇప్పుడున్న మెయిన్ రోడ్ నుంచి చుట్టుపక్కల ఉన్న షాపులు ఇల్లులు ఖాళీ చేయాలని ప్రభుత్వం కోర్టు ఆదేశించిందన్నారు.శనివారం చింతపల్లిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపులు, ఇళ్ల యజమానులకు నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించడం జరుగుతుందని అధికారులు తెలిపారు అన్నారు. సోమవారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో చింతపల్లి డిప్యూటీ తాసిల్దార్కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇది ఐదవ షెడ్యూల్ గిరిజన ప్రాంతమని సర్వ అధికారాలు గిరిజన సలహా మండలి సూచనతో రాష్ట్ర గవర్నర్కి, రాష్ట్రపతికి తప్ప పరిపాలిస్తున్న ప్రభుత్వాలకి గిరిజన చట్టాలు హక్కులు భూమిపైన అధికారం లేదని గతంలో సమత స్వచ్ఛంద సంస్థ, బిర్లా కంపెనీ మధ్య జరిగిన చర్చలో సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ అని గుర్తు చేశారు. అటువంటప్పుడు ప్రభుత్వం చెప్పిందని కోర్టు ఆదేశించిందని. ఆదివాసి గిరిజన షాపులు ఇల్లులు ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఇల్లులు భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇచ్చి ప్రత్యామ్నాయం చూపినప్పుడే తొలగింపులు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని చిన్నయ్య పడాల్ కోరారు, లేకపోతే బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆఫీస్కి వస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన షాపు ఇల్లులు బాధితులు .వసుపరి హంసరాజు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ సంపరి రమణ, సాగిన రామరాజు. నరేష్. ఉమా. గంగన్నపడాల్. జల్లి సుధాకర్. మరియు బాధితులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ నేరస్తులు అరెస్ట్

- రెండు పేటల బంగారు గొలుసు, పల్సర్ బైక్ స్వాధీనం
- దొంగతనాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచనలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్లకు పాల్పడిన ఇద్దరు నేరస్తులను పోలీసులు అరెస్ట్ చేశారు.. పోలీసుల సమాచారం మేరకు గత నెల 26వ తేదీ రాత్రి భోజనం అనంతరం ఉరుకుటి నూకలమ్మ (60) హాలులో కిటికీ దగ్గర నిద్రిస్తుండగా ఆమె కుమారుడు, కోడలు, వారి పిల్లలు బెడ్‌రూమ్‌లో నిందించారు..అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో, ఆమె గాఢనిద్రలో ఉండగా, ఒక గుర్తు తెలియని వ్యక్తి కిటికీ దగ్గరికి వచ్చి, ఆమె మెడలో ఉన్న రెండు పేటల బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడు.ఆమె అరుపులు విని, ఆమె కుమారుడు సన్యాసిరావు బయటకు వచ్చి, పల్సర్ బైక్‌పై ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు పారిపోతున్న దృశ్యం చూశాడు. వారిని పట్టుకునేందుకు ప్రయత్నించినా, బంగారు గొలుసుతో పరారయ్యారు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది.. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.పోలీస్ కమిషనర్ శంఖబ్రత ఆదేశాల మేరకు, క్రైమ్ డిసిపి కె.లతా మాధురి, క్రైమ్ ఎడిసిపి మోహన్ రావు పర్యవేక్షణలో, జోన్ -2 క్రైమ్ ఏసిపి డి. లక్ష్మణరావు, సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ సీఐ






ఇన్స్పెక్టర్ శ్రీ కె. శ్రీనివాస్ రావు ఆధ్వర్యం లో ఎస్సై మన్మథరావు సిబ్బంది కలిసి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి క్లూస్ సేకరించారు. దర్యాప్తులో నైపుణ్యం ప్రదర్శించి నిందితుల సమాచారం సేకరించారు.ఈ మేరకు స్రాచింగ్ లకు పాల్పడిన నేరస్తులు గాజువాక ప్రాంతానికి చెందిన చేపల ఆనంద్(24), పెదగంట్యాడకు చెందిన కంబాల శ్రీరాజు(22)లను ఆదివారం రాత్రి 8 గంటలకు అరెస్ట్ చేశారు.వారి నుండి రెండు పేటల బంగారు గొలుసు , పల్సర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు చెడు అలవాట్లు,లగ్జరీ జీవితానికి అలవాటుపడి, సులభంగా డబ్బు సంపాదించాలని భావించి, స్నాచింగ్‌కు పాల్పడినట్లు విచారణలో తేలింది...వీరిపై పలు కేసులు ఉన్నాయి..అలాగే సస్పెక్ట్ షీట్స్ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు..

**దొంగతనాల పట్ల అప్రమత్తం అవసరం**

దొంగతనాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని నగర పోలీసులు సూచించారు.. ఒంటరిగా ఉన్న మహిళలు , వృద్ధులు బంగారు ఆభరణాలు ధరించకుండా ఉండాలన్నారు..వెలుగు లేని చోట్లలో, రాత్రివేళ ఒంటరిగా నడవకుండా ఉండాలని సూచించారు..బైక్‌లో అనుమానాస్పదంగా వెంబడించేవారు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు..హ్యాండ్బ్యాగ్‌ను రోడ్డుకి అతి దగ్గర కాకుండా లోపల వైపు పెట్టుకోవాలన్నారు..సీసీ కెమెరాలు ఉన్న ప్రాంతాల్లో నడవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు..112 నెంబర్‌ను స్మార్ట్‌ఫోన్‌లో హాట్‌కీగా సెట్ చేసుకొని అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తక్షణమే డయల్ 112 కు కాల్ చేయాలన్నారు.ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు ఎల్ హెచ్ఎంఎస్ యాప్ తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారు.విలువైన వస్తువులను బీరువాల్లో ఉంచి తాళం వేసి భద్రంగా ఉంచాలన్నారు.డబ్బులు, వస్తువులు దిండు కింద లేదా బయట దాచే అలవాటును మానుకోవాలన్నారు.ప్రధాన కాలనీల్లో స్థానికులు కలసి సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

## పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లు

**మర్రిపాలెం అన్న క్యాంటీన్ సందర్శించిన కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల వరప్రసాద్,జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము**




మాధవధార :జూన్ 02 ప్రభాతవార్త

పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లను సీఎం చంద్రబాబు నాయుడు పునః ప్రారంభించారని కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల వరప్రసాద్,50వ వార్డు టీడీపీ అధ్యక్షులు,విశాఖ జిల్లా టీడీపీ పార్లమెంటరి అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ అన్నారు.సోమవారం మర్రిపాలెంలో గల అన్న క్యాంటీన్ ను జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము తో కలిసి సందర్శించారు.ఇందులో భాగంగా వరప్రసాద్ జోనల్ కమీషనర్ తో కలిసి అల్పాహారం రుచి చూసారు.అనంతరం అక్కడ నెలకొన్న పరిస్థితులను గమనించారు. ముఖ్యంగా ఆహారం శుచిగా ఉందా లేదా అన్న విషయమై ఆహారం స్వీకరిస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు.అయితే సుచిగా, వేడిగా, రుచికరమైన ఆహారం లభిస్తుందని వారు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.సోమవారం ఒక్కరోజే 380మంది అల్పాహారంకు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. పేదల ఆకలి తీర్చేందుకు చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లు పెడితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దుర్మార్గపు చర్యతో పేద ప్రజల కడుపు కొట్టే ప్రయత్నం చేసి అన్న క్యాంటీన్లను తొలగించిందని దుయ్యబెట్టారు. మరలా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పేద ప్రజలు కడుపు నింపేందుకు అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించారని, ప్రతి ఒక్కరూ అన్న క్యాంటీన్లను వినియోగించుకోవాలని సూచించారు.

## విశాఖ మరింత అభివృద్ధికి కృషి


**నగర్ మేయర్ పీలా శ్రీనివాస్**

గాజువాక,జూన్ 02,ప్రభాతవార్త:



విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జీవీఎంసీ 87వ వార్డులో జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు పర్యటించారు. 87వ వార్డు పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పనులు పట్ల నాణ్యత పాటించి పూర్తి చెయ్యాలని కాంట్రాక్టర్ లకు ఆదేశించారు. వార్డులో ప్రధాన రహదారికి నిధులు మంజూరు చేయించి పూర్తయ్యే విధంగా కృషి చేయాలని, ప్రధాన గెడ్డకు సిద్ధార్థ నగర్ కి ఆనుకొని ఉన్న స్థలాన్ని స్పోర్ట్స్ కాంప్లెక్స్ గా అభివృద్ధి చేయుటకు నిధులు మంజూరయాయి అని ఆ పనులు పూర్తయ్యే విధంగా కృషి చేయాలని వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్ కోరగా సకాలంలో అన్నీ పనులు జరిగేటట్లు కృషి చేస్తామని మేయర్ హామీ ఇచ్చినట్లు బొండా జగన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ -6 జోనల్ కమిషనర్ శేషాద్రి నాయుడు, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, శానిటరీ సిబ్బంది, ఆర్పీలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూర్మన్న పాలెం అర్చ్ వద్ద గుర్తు తెలియని మృతదేహం



గాజువాక,జూన్ 02,ప్రభాతవార్త:

కూర్మన్న పాలెం అర్చ్ వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. దువ్వాడ పోలిస్టేషన్ పరిధిలో ఈ సంఘటన చోటు చేసుకుంది. దువ్వాడ సి ఐ తెలిపిన వివరాలు ప్రకారం....గుర్తు తెలియని సుమారు 54 %శీ% 60 సంత్సరాలు, 5.7 అడుగు ఎత్తు, చామాన చాయ రంగు గల బైక్షాటన చేయనుకోనే వ్యక్తి జూన్ 1వ తేది సాయంత్రం సుమారు 06:00 గంటల ప్రాంతములో కూర్మన్న పాలెం ఆర్చ్ వద్ద చనిపోయి ఉన్నారని స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని దువ్వాడ సి ఐ తెలియజేసారు.

## విశాఖ పోలీస్ కమిషనర్ పిజిఆర్ఎస్ కు 121 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 121 ఫిర్యాదులు వచ్చాయి.. ఈ సందర్భంగా సిపి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడారు.. వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. జా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## డాన్స్ కాంపిటేషన్ మొదటి బహుమతి పొందిన కూచిపూడి నృత్యకారిణి అపర్ణ

**- తెలుగు ఇండస్ట్రీ యశ్వంత్ మాస్టర్ చేతులు మీదగా ట్రోఫీ ప్రదానం**

(మధురవాడ - ప్రభాతవార్త)



విశాఖపట్నం, జీవీఎంసీ,7వ వార్డు పిలకవానిపాలెంకు చెందిన నాగోతి నర్సింగరావు మనవరాలు,కూచిపూడి నృత్యకారిణి ఎస్.ఎస్.వి' అపర్ణ మహబూబ్ నగర్ లో ఆదివారం నిర్వహించిన డాన్స్ కాంపిటేషన్లో మొదటి బహుమతి పొందారు..తెలుగు ఇండస్ట్రీ యశ్వంత్ మాస్టర్ చేతులు మీదగా నృత్యకారిని అపర్ణ ట్రోఫీతో పాటు మెడల్ ను అందుకున్నారు.. ఈ సందర్భంగా విశాఖ నగరంలోని 104 ఏరియాలో ఆమె చదివే నేవీ స్కూల్ ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు నృత్యకారిణి అపర్ణను అభినందించారు.. ఇదిలా ఉండగా అపర్ణ ఇప్పటికే పలు రాష్ట్రాల్లో 500కు పైగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇచ్చి, పలు అవార్డులు సొంతం చేసుకున్నారు. ఇటీవల బెంగుళూరులో సౌత్ ఇండియా ఉమెన్ ఎచీవర్ అవార్డు పొందారు. అలాగే దూస్రా దశక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సినీ నటి మయూరి సుధాచంద్రన్ చేతుల మీదుగా నారీశక్తి అవార్డును అందుకున్నారు..లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డు, మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఎక్సలెన్స్ బుక్ ఆఫ్ రికార్డ్స్, సౌత్ ఇండియా ఆర్ట్ అండ్ కల్చర్ బుక్ ఆఫ్ రికార్డ్స్లో సైతం తన పేరు నమోదు చేసుకుంది. అలాగే నాట్య కుసుమల ప్రతిభా పురస్కారం, స్వామి వివేకానంద కళా పురస్కారం, గరుడ కీర్తి పురస్కారం, నృత్య ప్రతిభా పురస్కారం, ఉగాది నృత్య ప్రభా పురస్కారం వంటి అనేక అవార్డులు అందుకుంది. వీటితో పాటు శివనంది, నాట్య కిన్నెర, నాట్య సాదక్, కీర్తి కిరణం, నాట్య కౌముది, భారత కళా తిలక్, నాట్య త్రిపుర, ఇందిరా ప్రియదర్శిని, నాట్య మయూరి, నాట్య కళా మయూరి, టాలెంట్ ఐకాన్, నాట్య శిరోమణి, శ్రీనాదంగి, నృత్య విపంచి అవార్డులు అందుకుంది. రామ్ చరణ్ ట్రోఫీ, స్పెషల్ జ్యూరీ అవార్డు, మిలాన్-2023, 2024లలో ప్రతిభ చాటుకుంది. ఎన్టీఆర్, ఏఎన్ఆర్ శత జయింతి ఉత్సవాలలో పద్మశ్రీ చిరంజీవి చేతులు మీదుగా ప్రత్యేక సత్కారం అందుకుంది.

## విశాఖ టూ శ్రీకాకుళం

**పౌల్ట్రీలకు తరలిపోతున్న రేషన్ బియ్యం -అక్రమంగా తరలిస్తున్న టన్ను బియ్యం పట్టివేత**



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం, పౌల్ట్రీ లకు తరలిపోతుంది.. విశాఖ నుంచి రేషన్ బియ్యాన్ని శ్రీకాకుళం పౌల్ట్రీలకు అక్రమంగా తరలిస్తుండగా ఫోర్త్ టౌన్ పోలీసులు పట్టుకున్నారు..రైల్వే న్యూ కాలనీ ప్రాంతంలో గుట్టు చప్పుడు కాకుండా చౌక దుకాణం బియ్యాన్ని తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఫోర్త్ టౌన్ పోలీసులు సోమవారం నిఘా వేసి లోడ్ చేస్తున్న సమయంలో టన్ను రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.. బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న పూర్ణ మార్కెట్ ప్రాంతానికి చెందిన శివ, అభిషేక్ కుమార్, సుంకరి ఈశ్వరరావు, పోలా శ్రీనివాస్, అలపన అసిరి నాయుడు, సూర్యనారాయణ అనే ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.. వీరు రేషన్ బియ్యాన్ని శ్రీకాకుళంలోని పౌల్ట్రీ ఫామ్ కు తరలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు..ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



చెట్టుకు ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగు చూసింది.. గాజువాక మండలం, గొల్ల జగ్గరాజు పేటలో గుర్తు తెలియని వ్యక్తి చెట్టుకి ఉరేసుకొని మృతి చెందాడు.. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న దువ్వాడ పోలీసులు మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీలో భద్రపరిచారు..మృతుని వివరాలు తెలియాల్సి ఉందనీ, దర్యాప్తు చేస్తున్నట్లు దువ్వాడ పోలీసులు తెలిపారు..మృతుని వివరాలు ఎవరి కైనా తెలిస్తే దువ్వాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ 9440796053 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు

## మైనర్ బాలిక మైనర్ ఆత్మహత్య



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న తమ కుమార్తెను శవమై కనిపించడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించిన విషాద ఘటన ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్కయ్యపాలెం సమీపంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. మనస్తాపం చెంది మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకుంది.. డ్రైవర్ గా పని చేస్తున్న ఓ వ్యక్తికి ఓ బాబు, ఏడో తరగతి చదువుతున్న మరో కుమార్తె ఉన్నారు. ఆదివారం బాలిక తండ్రి విధులకు, తల్లి ఓ వేడుక నిమిత్తం ఆనందపురం ప్రాంతానికి, బాలిక అన్నయ్య స్నేహితుల వద్దకు వెళ్లిపోయారు. సాయంత్రం అందరూ తిరిగొచ్చేసరికి తలుపులు మూసి ఉన్నాయి. స్థానికుల సాయంతో తలుపులు తెరిచి చూడగా మైనర్ బాలిక ఆత్మహత్యకు పాల్పడినట్టు గుర్తించారు. పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి అన్ని విధాలుగా ఆరా తీయగా హాస్టల్లో చేరడం ఇష్టం లేకనే ఆ బాలిక ఇలా ఆత్మహత్యకు పాల్పడినట్టు ప్రాథమికంగా గుర్తించారు., కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పీఎం జన్ మన్ గృహాలు గ్రౌండింగ్లో ఎందుకు జాప్యం

**ఇంజనీరింగ్ అధికారుల పనితీరుపై అసంతృప్తి: జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:**

పాడేరు,జూన్2, ప్రభాతవార్త:



ప్రధాన మంత్రి జన్ మన్ గృహాలు గ్రౌండింగ్లో ఎందుకు జాప్యం చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేసారు. గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసారు. గృహ నిర్మాణాలలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రౌండింగ్ మేళా పెట్టి మంజూరు చేసిన ప్రతి ఇంటి నిర్మాణాన్ని గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి గృహ నిర్మాణ శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, మైనింగ్ అధికారులు, పరిశ్రమల శాఖ అధికారులు, ఎపి ఇపిడిసి ఎల్, సహకార శాఖ, 22 ఎంపిడి ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత ఇంటిని తొలగించ కుండా కొత్త ఇంటి నిర్మాణానికి స్థలం కేటాయించాలని సూచించారు. పాత ఇంటిలో హెూం స్టేలు ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. మండలంలో వెయ్యి గృహాలు ఉంటే మూడు వారాలు, వెయ్యికి తక్కువగా ఉంటే రెండు వారాల్లో గ్రౌండింగ్ ప్రక్రియ ప్రారంభించాలని పేర్కొన్నారు. పూర్తి చేసిన 11,470 గృహాలకు ఈనెల 12 వ తేదీన గృహ ప్రవేశాలు పూర్తి చేయాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులను గృహ ప్రవేశాలకు ఆహ్వానించాలని ఆదేశించారు. హర్ ఘర్ జల్ పథకంలో లో నిర్మాణాలు పూర్తి తాగునీటి పథకాలను డిక్లరేషన్ చేయాలని చెప్పారు. 372 గ్రామాలకు 17 గ్రామాలలో మాత్రమే డిక్లరేషన్ చేసారని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతీ 15 రోజులకు ఒక సారి డిక్లరేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. జల్ జీవన్ మిషన్ మంజూరు చేసిన పనులు వేగంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎం ఎస్ ఎం ఇ కార్య క్రమాల పర్యవేక్షణకు ఇండస్ట్రియల్ అసిస్టెంట్ ప్రమోషన్ అధికారిగా ఇంజనీరింగ్ అసిస్టెంటకు శిక్షణ ఇచ్చి నియమిస్తామన్నారు. జిల్లాలో 120 ఎం ఎస్ ఎం ఇ యూనిట్లు నెల కొల్పాలని చెప్పారు. పాడేరు డివిజన్ లో 60 యూనిట్లు, చింతూరు 20, రంపచోడవరం డివిజన్లో 40, యూనిట్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జిల్లా లో ఉన్న ఇసుక రీచ్లపై అడిగి తెలుసు కున్నారు. 40 వేల గృహ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటికి ఇసుక ఎక్కడ నుండి తరలిస్తున్నారని ఆరా తీసారు. మండల వారీగా ఇసుకు అవసరాల పై నివేదిక సమర్పిచాలని అన్నారు. దివ్యాంగులకు నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించి 15 శాతం పురోగతి సాధించాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. లోవోల్టేజి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. లోవోల్టేజీ సమస్యలపై ఎంపిడి ఓలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఉన్న విద్యుత్తు సమస్యలపై ప్రజల నుండి ప్రతి స్పందన సేకరించి పరిష్కరించాలని చెప్పారు. విద్యుత్తు సమస్యలపై ప్రభుత్వానికి ప్రతిపాదిస్తామన్నారు. ఈ సమావేశంలో పాడేరు ఐటిడి ఏ పి ఓ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, రంపచోడవరం పి ఓ కె. సింహాచలం, గృహ నిర్మాణ శాఖ ఇ ఇ బి. బాబు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, జిల్లా పరిశ్రమల అధికారి జి.రవిశంకర్, జిల్లా సహకార అధికారి ఎం.వి. రామకృష్ణంరాజు, ఎడి మైనింగ్ ఎం. ఆనంద్, సిపి ఓ ఎస్. ఎస్. ఆర్. కె. పట్నాయక్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, 22 మండలాల ఎంపిడి ఓలు, మైనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 90శాతం రాయితీపై వ్యవసాయ శాఖ అందిస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి.

**మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు.**



చింతపల్లి జూన్ 2 ప్రభాతవార్త.

90% రాయితీపై రైతులకు వ్యవసాయ శాఖ అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం లంబసింగి గ్రామంలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం కూటమి నాయకుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలను రైతులందరూ సద్వినియోగం చేసుకొని నేల సారాన్ని పెంచుకొని అధికమైన నాణ్యమైన దిగుబడులు సాధించాలని ఆయన తెలియజేశారు. ఈ పచ్చి రొట్ట విత్తనాలను వ్యవసాయ శాఖ 90% రాయితీపై రైతులకు అందిస్తుందన్నారు. మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ శ్రీమతి రావుల నాగమణి, మండల స్థాయి జనసేన నాయకుడు బుజ్జిబాబు, బిజెపి నేత సాగిన బాలకృష్ణ, లంబసింగి గ్రామ కూటమి నాయకులు మరియు పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు, ఉద్యాన సహాయకులు ఎస్ . కైలాష్ పాల్గొన్నారు.

## చింతూరులో రోడ్లకు ఇరువైపుల ఆక్రమణలు తొలగించడానికి అధికారుల సన్నాహాలు.

**నోటీసులు జారీ ప్రక్రియ ప్రారంభం. - మిగతా ప్రాంతలకు కూడా ఏసరు.**




చింతూరు జూన్ 2 ప్రభాతవార్త.

చింతూరులో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణ తొలగించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే రెవెన్యూ అధికారుల సమక్షంలో చింతూరులో నోటీసులు జారీ ప్రక్రియ ప్రారంభమైంది చింతూరు తో పాటు చింతూరు మండలంలోని మోతుగూడెం, తులసిపాక,చట్టి, సర్వేల, ఏడుగురాళ్లపల్లి తుమ్మల గ్రామాలతో పాటు కూనవరం మండలం కేంద్రం తో పాటు నెల్లిపాక వరకు ఈ ప్రక్రియకు శ్రీకారం చూడుతున్నారు. చాలా ప్రాంతాల్లో ఇప్పటికే నోటీసులు జారీ చేసి ఉన్నారు. అధికారుల అలసత్వాన్ని అడ్డం పెట్టుకున్న కొందరు అక్రమార్కులు తమ వ్యాపార సముదాయాలను రోడ్లపైకి తీసుకొని రావడంతో పాటు తారు రోడ్డుపై సరుకు లు పెట్టి అమ్మటం గమనార్హం. చింతూరు సెంటర్లో ఈ పరిస్థితి మరి దారుణం. అధికారులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చింతూరులో డ్రైనేజీలు దాటి తారు రోడ్డుపై బోర్డు పెట్టి అమ్మకాలు కొనసాగిస్తున్నారంటే ఏ మేరకు వ్యాపారులు బరితెగించారో అర్థం చేసుకోవాలి. ఇటువంటి ఒకరిద్దరి వల్ల మిగతా వారికి కూడా ఇబ్బందులు కలిగే పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు పోలవరం సర్వేలు, మరో నెల రోజుల్లో వరదలు వచ్చే అవకాశం ఉండటంతో ములుగుతున్న నక్కపై తాటిపండు పడ్డట్టు రెవెన్యూ అధికారుల నోటీసులు స్థానికులను కలవరపెడుతున్నాయి. ఇది వాస్తవ పరిణామమైన కొందరు అక్రమార్లు చేస్తున్న ఘనకార్యం అందరికీ ఇబ్బందికరంగా మారుతుంది. ఇప్పటికైనా రోడ్లపైకి వ్యాపార సముదాలను తీసుకొచ్చి రోడ్లకు అడ్డంగా వ్యాపారులు నిర్వహించే వ్యాపారులు తమ మనసత్వాన్ని మార్చుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ మేరకు వెనక్కి ఉండాలో ఆ మేరకు ఉంటే అందరికీ శ్రేయస్కారమే, కానీ వాటికి విరుద్ధంగా కొందరు ప్రవర్తించడం అందరి పాలిట శాపంగా మారుతుంది అటువంటి వారిపై రెవెన్యూ, పోలీస్, పంచాయతీ అధికారులు కఠిన చర్యలు చేపట్టి ఇటువంటి పరిస్థితిని మళ్లీ పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల పైన కూడా ఉందనేది అందరూ గమనించాల్సిన అంశం.చింతూరులో ఏ టీ యం పేరుతో గొడుగులు, బోర్డులు తారు రోడ్డు పై పెట్టి నిత్యం ట్రాఫిక్ ఇబ్బది కారణం అవుతున్న వారు పంచాయతి అధికారులకు, పోలీసులకు, రెవెన్యూ అధికారులకు కనిపించడం లేదా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎక్కడ చూసిన డ్రైనేజ్ ఆక్రమణలు, మరి వారికీ పంచాయతి అధికారులు ఎప్పుడైనా ఫైన్ వేశారా? ఇలానే ఉంటె ఏదో ఒకరోజు ఏదైనా వాహనం బ్రేక్స్ ఫెయిల్ అయితే పెను ప్రమాదమే. సో చేతులు కాలిన తరువాత ఆకులు పెట్టుకోకుండా ముదస్తు చర్యలు తీసుకోవటం అందరికి మంచిదే.సో రోడ్లను ఆక్రమిస్తున్న ప్రజలు తాము చేస్తుంది తప్పు అని గమనించాలి.

విజయనగరం వార్త
పార్వతీపురం మన్యం

# అప్పుడు అలా! .. ఇప్పుడు ఇలా...!

## నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం...రూ.125 కోట్లుతో అభివృద్ధి పనులు
### ఎమ్మెల్యే 'కోళ్ల' నిరంతర కృషి

శృంగవరపుకోట, జూన్ 2 ప్రభాతవార్త:ఎస్.కోట నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి నిరంతరం కృషి చేస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కాలంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ఆమె శ్రీకారం చుట్టారు. సుమారు 125 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు. బీటీ, సీసీ రోడ్ల నిర్మాణాలు,




కాలువలు, చెక్ డ్యాం నిర్మాణాలు తదితర అభివృద్ధి పనులు చేపట్టారు. కోళ్ల ఎస్.కోట నియోజకవర్గం నుంచి మూడు దఫాలుగా ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికీ నియోజకవర్గంలో కొంత స్థాయిలో అప్పుడు అభివృద్ధి జరిగింది. అయితే గతంలో కన్నా ఈసారి కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం అదేవిధంగా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో ఆమె నియోజకవర్గంలో సుమారు 125కోట్లుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం విశేషం. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో విశాఖ పార్లమెంటు పరిధిలో ఉన్న ఎస్.కోట నియోజకవర్గ అభివృద్ధికి ఒకపక్క విశాఖ ఎంపీ భరత్ సహాయ సహకారాలు అందిస్తున్నారు. మరోపక్క కోళ్ల ముఖ్యమంత్రి చంద్రబాబును అలాగే విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబును తరుచూ కలుస్తూ నియోజకవర్గ సమస్యలు అలాగే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విన్నవించుకునే సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఏది ఏమైనా మొత్తం మీద ఈసారి ఎమ్మెల్యే కోళ్ల నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిదనడంలో ఎటువంటి సందేహం లేదు. మరో నాలుగేళ్ళలో ఎమ్మెల్యే కోళ్ల నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## బ్రాహ్మణులకు అండగా ఉంటాం: రాష్ట్ర బ్రాహ్మణ ప్రచార కార్యదర్శి గన్నవరపు శ్రీనివాస్

గజపతినగరం, జూన్ 2 ప్రభాతవార్త: బ్రాహ్మణులకు అన్నివేళలా కష్టకాలంలో అండగా నిలుస్తామని రాష్ట్ర బ్రాహ్మణ ప్రచార కార్యదర్శి గన్నవరపు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఎం.వెంకటాపురం గ్రామానికి చెందిన పురోహితులు కొడుకుళ్ళ వెంకటసూర్యనారాయణ గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఇటీవల ప్రైవేట్ హాస్పిటల్లో చేరారు. వైద్యుల సూచనతో సూర్యనారాయణకు అత్యవసర పరిస్థితుల్లో ఫేస్ మేకర్ ఏర్పాటు చేశారు. ఈ విషయం జిల్లా బ్రాహ్మణ సమాఖ్య దృష్టికి రావడంతో, సమాఖ్య అధ్యక్షులు టీవీ శ్రీనివాస్, సమాఖ్య జనరల్ సెక్రటరీ గన్నవరపు శ్రీనివాస్ సూర్యనారాయణ సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, తమ వంతు ఆర్థిక సహాయంగా 40000 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా గన్నవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ, జిల్లాలో



బ్రాహ్మణులకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కూరెళ్ల సరోజినీ, సమాఖ్య సభ్యులు భమిడపాటి రామకుమార్, ఇనగంటి సురేష్ కుమార్, ముద్దు శ్రయన్ శర్మ,భళ్లమూడి సూర్యనారాయణ, టేకుముళ్ల కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సౌకర్యం కల్పించండి : ఎమ్మెల్యేకు వినతి

కురుపాం, జూన్ 2 ప్రభాతవార్త: కురుపాం నియోజకవర్గంలో మారుమూల గిరిజన గ్రామమైన ద్రాక్షణి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జగదీశ్వరిని కలిసి కొండచిలకం జంక్షన్ నుండి ద్రాక్షిణి గ్రామం వరకు రోడ్డు సౌకర్యం



కల్పించాలని కోరారు. గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రికి వెళ్ళడానికి కూడా చాలా ఇబ్బంది పడుతున్నామని అన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టేకు చెట్లు వేలంపాట



శృంగవరపుకోట, మే 2 ప్రభాతవార్త: ఎస్.కోటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బహిరంగంగా టేకు చెట్లు వేలం పాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.కేశవరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల వద్ద మహిళా వసతి గృహ నిర్మాణ స్థలంలో ఉన్న టేకు చెట్లతో పాటు ఇతర చెట్లను వేలం పాట నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 4వ తేదీ ఉదయం పది గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నామని వేలం పాటలో పాల్గొనే వారు ఈనెల 3వ తేదీన ఐదు వేల రూపాయలు ముందుగా డిపాజిట్ చెల్లించాలన్నారు.ప్రిన్సిపాల్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల్, శృంగవరపుకోట పేరున చలానా ద్వారా డిపాజిట్ చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కేశవరావు తెలిపారు.

## 'యోగాతోనే మెరుగైన ఆరోగ్యం'

నెల్లిమర్ల, జూన్ 2 ప్రభాతవార్త: యోగాతోనే మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని ఇన్చార్జి ఎంపీడీఓ సుదర్శనం అన్నారు. మండలంలోని రామతీర్థంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో సోమవారం యోగాంధ్ర



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామతీర్థం కళ్యాణ మండపం ఆవరణలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుదర్శనం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని అన్నారు. యోగాతో మంచి ఆరోగ్యంతో పాటు వ్యాధులకు కూడా దూరంగా ఉండవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఉద్యోగులు, కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పదోన్నతిపై ఇఒ బదిలీ



మక్కువ, జూన్ 2 ప్రభాతవార్త: మండల కేంద్రం మక్కువ మేజర్ పంచాయతీ ఇంచార్జ్ ఈఓగా పనిచేసిన కంది సురేష్ గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శిగా పదోన్నతిపై కురుపాం మండల కేంద్రంలో రెగ్యులర్ ఈఓగా బదిలీ అయ్యారు. మండలంలో మక్కువ గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్గా చేస్తూ రెండుమార్లు అదనపు బాధ్యతలు ఈ.ఒ గా పని చేశారు. అలాగే తూరుమామిడి బంగారు వల సవససత్ర, కాశీపట్నం, వెంకంపేట, బ, కన్నంపేట పంచాయతీలలో పంచాయతీ సెక్రటరీగా సుమారు పది సంవత్సరాలు స్థానికంగానే పనిచేశారు. ప్రస్తుతం మక్కువ ఈఓగా వేపాడ మండలం నుంచి చెందిన బెహరా శ్రీనివాసరావును నియమించినట్లు తెలిసింది.

## క్షీర భాగ్య పాలపొడిలో ఎన్నో పోషకాలు : మంత్రి సంధ్యారాణి

సాలూరు, జూన్ 2 ప్రభాతవార్త: చిన్నారుల పోషకాహార లోపం నివారణకు కొత్తగా ప్రభుత్వం క్షీరభాగ్య పాలపొడిని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తుందని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేసారు. సోమవారం ఉదయం ఐసిడిఎస్ పిడి కనకదుర్గ పర్యవేక్షణలో ఇన్చార్జ్ పీఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో



పట్టణ వై.టి.సి. ప్రాంగణం వేదికగా పాలపొడి పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చేతుల మీదుగా గిరిజన గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు. ఇంకా పట్టణంలో ఉన్న 102 అంగన్వాడీ కేంద్రాల అంగన్వాడి కార్యకర్తలకు ఇండెక్షన్ స్టవ్‌లు అలాగే పాలపొడి ప్యాకెట్లు అందజేసారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రతి తల్లి, చిన్నారి ఆరోగ్యంగా ఉండాలని కూటమి ప్రభుత్వ లక్ష్యమని అలాగే ఫైలట్ ప్రోజెక్టుగా రంపచోడవరం, అనంతగిరి అలాగే పాచిపెంట ఆదివాసి ప్రాంతాలలో ప్రారంభించామని మంత్రి తెలిపారు. ఐసిడిఎల్ జిల్లా పీడి కనకదుర్గ, కమీషనర్ కృష్ణారావు, నిమ్మాది చిట్టి, పరమేష్, గుల్ల వేణు, సూపర్వైజర్లు అనురాధ, ధనలక్ష్మి, భారతి, రవణమ్మ, టీడీపీ పట్టణ మండల నాయకులు, అంగన్వాడీ టీచర్స్ గర్భిణీ బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జగదేశ్వరి

కురుపాం, జూన్ 2 ప్రభాతవార్త : వృద్ధులకు వికలాంగులకు నిత్యావసర సరుకులు ఇంటి వద్దకే అందజేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. ఆదివారం కురుపాం నియోజకవర్గంలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రాలలో పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ పథకాన్ని రేషన్ డిపోల వద్ద ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధులు, వికలాంగులైన గాంధీనగర్ వీధిలో కమిడి



బోడమ్మ, కమిడి అప్పలమ్మ, దొనక రాములమ్మ వారి ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రమణమ్మ మాట్లాడుతూ కురుపాంలో డిపోకు వెళ్లి సరుకులు తెచ్చుకోలేని వృద్ధులు, వికలాంగులు 80 మంది ఉన్నారని వీరికి రేషన్ ఇంటివద్దకే తీసుకెళ్లి ఇస్తారని అన్నారు. ఉదయం 8 నుండి 10 వరకు మరల 2నుండి సాయంత్రం 4వరకు డిపోలు వద్ద రేషన్ అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కలిసేటి కొండయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, సుకేశ్ చంద్ర పండా, కర్రి శ్రీను, కోలా చిరంజీవి, ఆకుల రమేష్, కూటమి నాయకులు ధుళికేశ్వరరావు, అనిల్, శ్రీను, శ్రీరామ్మూర్తి నాయుడు, డిప్యూటీ తహాశీల్దార్, వీఆర్వో, డిపో డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## 'నీతి కథలతో మంచి నడవడిక'



శృంగవరపుకోట, జూన్ 2 ప్రభాతవార్త: నీతి కథలు వినడం ద్వారా మంచి నడవడిక వస్తుందని ఎల్.కోట జిల్లా పరిషత్ హైస్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పి.కాశీవిశ్వనాథం తెలిపారు. ఎస్.కోట గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతుల కార్యక్రమంలో సోమవారం ఉపాధ్యాయులు కాశీవిశ్వనాథం పాల్గొని విద్యార్థులకు నీతి కథలు బోధించడం వారితో కథలు చెప్పించడం జరిగింది. అనంతరం విద్యార్థులు క్యారంబోర్డు, చదరంగం ఆటలు ఆడారు. ఈకార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీహెచ్, హెల్పర్లకు శిక్షణ



కురుపాం, జూన్ 2 ప్రభాతవార్త: మండలంలో పాఠశాలల పిల్లలకు మధ్యాహ్న భోజనం వంట చేస్తున్న సిసిహెచ్‌లకు, హెల్పర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం కురుపాం జడ్పీ హైస్కూల్లో మండల విద్యాశాఖ అధికారులు ఎన్.సత్యనారాయణ, ఎన్.రాధాకృష్ణ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన సిసిహెచ్‌లకు, హెల్పర్స్ లకు ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ సపోర్టుతో టాటా ట్రస్ట్ వారి సమక్షంలో విజయ వంతంగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుపాం ప్రోగ్రాం అసోసియేట్ సిహెచ్ చక్రధర, జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి.శంకర్‌రావు పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి'

పార్వతీపురం, జూన్ 2 ప్రభాతవార్త: పథకాలపై ప్రభుత్వం ఇచ్చే రాయితీని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని టిడిపి సీనియర్ నేత మాజీ వైస్ ఎంపీపీ గొట్టాపు వెంకటరమణ



అన్నారు. సోమవారం మండలంలో నర్సిపురం గ్రామంలో ప్రభుత్వం 50 రాయితీపై అందిస్తున్న పశువుల దానాలు పశు వైద్య కేంద్రం వద్ద రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు పశుదాణాపై 50శాతం రాయితీ అందిస్తుందని గ్రామంలో ఉన్నటువంటి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపడుతుందని రైతులందరికీ మంచి రోజులు వచ్చాయని అన్నారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర రైతులకు అండగా ఉంటూ ప్రభుత్వం తరపున రైతులకు అందాల్సిన లబ్ధిని అందిస్తూ గ్రామంలో ప్రతి ఒక్క సమస్యను తీరుస్తూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. కూటమి నాయకులు, పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## 'విద్యార్థులకు రామాయణం, మహాభారతం చదివించడం ద్వారా జ్ఞానాభివృద్ధి'


రామభద్రపురం, జూన్ 2 ప్రభాతవార్త: శాఖా గ్రంధాలయం రామభద్రపురంలో వేసవి విజ్ఞాన తరగతుల కార్యక్రమంలో భాగంగా ముందుగా విద్యార్థినీ విద్యార్థులు పుస్తక పఠనం చేయడం జరిగింది. తదుపరి రామాయణ, మహాభారతం వంటి ఇతిహాసాలనే కాకుండా కథల పుస్తకాలు, భాషలకు సంబంధించిన పుస్తకాలు, విజ్ఞాన, సాంఘీక, సాహిత్య చరిత్రలకు, దేశ నాయకులకు సంబంధించిన పుస్తకాలనే కాకుండా పోటీ పరీక్షలకు



సంబంధించిన అపురూపమైన పుస్తకాల మాలికతో పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థుల శారీరక ఉల్లాసానికి వాలీబాల్,మెదడుకు పదును పెట్టే క్యారమ్స్, లూడో, వైకుంఠ పాళీ వంటి ఆటలు ఆడించడం జరిగింది.

## పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ జగన్మోహన్


పార్వతీపురం, జూన్2 ప్రభాతవార్త : మనం చేసే దానం చిన్నది అయినా అవతల వారికి ఉపయోగకరంగా ఉండాలని ఆర్.బిఎస్.కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు అన్నారు. సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా అందుబాటులో ఉన్న అనాధలకు నిత్యావసర



వస్తు రూపంలో దానం చేయాలనే సదుద్దేశంతో మున్సిపల్ పరిధిలోని కొత్తవలస శివారున గల ఆశాజ్యోతి ఆశ్రమంలో గల 34 మంది అనాధ బాలురకు స్టీల్ వాటర్ బాటిళ్లు, రిఫండ్ ఆయిల్, కందిపప్పు, నిత్యావసర సరుకులు, పండ్లు చిన్నారులకు పంచి పెట్టి వారితో కాసేపు సరదాగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అనాథలకు, పేదలకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు. అనంతరం అక్కడి పిల్లలకు ఆరోగ్య పరిశీలన చేసి తగు సూచనలు చేసారు. కార్యక్రమంలో ఆశ్రమ ఇంచార్జి ఎస్.లలిత, ఆరోగ్యశాఖ సిబ్బంది సన్యాసిరావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 'వెన్నుపోటు దినం'కు తరలి రావాలి: జడ్పీటిసి గదల సన్యాసినాయుడు

నెల్లిమర్ల, జూన్ 2 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వ పాలనకు నిరసనగా వైసిపి ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన పూసపాటిరేగలో వెన్నుపోటు దినం పేరిట తలపెట్టిన నిరసన కార్యక్రమానికి నెల్లిమర్ల మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని వైసీపీ మండల కమిటీ అధ్యక్షుడు, జెడ్పిటిసి గదల సన్యాసినాయుడు పిలుపు నిచ్చారు. నెల్లిమర్లలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. పూసపాటిరేగలో నియోజక వర్గ



స్థాయి నిరసన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. తహాశీల్దార్ కార్యాలయానికి చేరుకుని మాజీ ఎంఎల్ఏ బడుకొండ అప్పలనాయుడు చేతుల మీదుగా వినతి పత్రం అందజేయడం జరుగుతుందని వివరించారు. వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, జిల్లా పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షుడు వైస్ ఎంపిపీ సారిక వైకుంఠం, వైసిపి ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు చనమల్లు తులసి, కొండవెలగాడ పిపిసిఎస్ మాజీ అధ్యక్షుడు కోట్ల పైడినాయుడు, బొప్పడం ఎంపీటీసీ బొంతు పురుషోత్తమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో మంత్రి 'కొండపల్లి' పూజలు

దత్తిరాజేరు, జూన్ 2 ప్రభాతవార్త: మండలంలోని టీ బూర్జవలస గ్రామంలో శ్రీదుర్గా దేవి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన ధ్వజస్తంభం ప్రతిష్ట ప్రారంభానికి రాష్ట్ర ఎమ్మెస్ ఎంఇ ఎన్ఆర్ఐ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే



కే.ఏ.నాయుడు పాల్గొన్నారు గ్రామస్తులతో కలిసి పురోహితులు మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారు ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామాల్లో అమ్మవారి ఆలయాలు ఉండడం వల్ల గ్రామానికి ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెజవాడ రాజేశ్వరి, ఆలయ నిర్వాహకులు బెజవాడ రామానాయుడు, మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## 'వెన్నుపోటు దినం'కు ఆహ్వానం : రాజన్నదొర

సాలూరు, జూన్ 2 ప్రభాతవార్త: వైసిపి అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్‌లో 175 నియోజకవర్గాలలో ఈనెల జూన్ 4 అంటే బుధవారం వెన్నుపోటు దినోత్సవం నిర్వహిస్తున్నామని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. సోమవారం ఉదయం



ఆయన నివా సం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కూటమి సర్కార్ అభివృద్ధి సంక్షేమం వదిలేసి రెడ్ బుక్ పాలన సాగిస్తుందని విమర్శించారు. వైసిపి నాయకులకు వేధింపులు అలాగే అరెస్టులతో భయంధోళనలకు గురిచేయడం, అంతేకాకుండా ఉద్యోగులను బెదిరించి తీసివేయడం, సస్పెండ్ చేయడం పనిగా పెట్టుకుని ఏపీని అరెస్టుల ఆంధ్రప్రదేశ్ మార్చారని ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. అందువలన వెన్నుపోటు దినోత్సవం నిర్వహించి భారీ ర్యాలీ చేపడుతున్నామని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి పిలుపు నిచ్చారు. వైస్ చైర్మన్ అప్పలనాయుడు, గిరి, రఘు, దండి శ్రీను, పిరిడి రామకృష్ణ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బర్త్ డే వేడుకలు సింపుల్‌గా:** పుట్టినరోజు కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు, క్యాడర్ లీడర్లు, కార్యకర్తలు అభిమానులు అలాగే శ్రేయోభిలాషులకు మాజీ డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. చాలా సింపుల్‌గా బర్త్ డే వేడుకలు జరుపుకుందామని అనుకుంటే ఎక్స్పెక్ట్ చేయనంతగా నియోజకవర్గ ప్రజలు ప్రేమతో వచ్చి ఆశీర్వదించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.

## 'గ్రాట్యూటీ చెల్లింపుపై కోర్టు తీర్పును అమలు చేయాలి'

నెల్లిమర్ల, జూన్ 2 ప్రభాతవార్త: లేబర్ కోర్ట్ ఇచ్చిన తీర్పు మేరకు నెల్లిమర్ల జూట్ మిల్లు రిటైర్డ్ కార్మికులకు గ్రాట్యుటీ చెల్లింపులు చేసేలా చర్యలు చేపట్టాలని నెల్లిమర్ల తహాశీల్దార్‌ను బిజెపి మండల కమిటీ అధ్యక్షుడు మైపాడ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన స్థానిక తహాశీల్దార్ బి.సుదర్శన రావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మైపాడ ప్రసాద్‌తో పాటు వామపక్ష సంఘ నాయకులు



మొయిద పాపారావు, కిల్లంపల్లి రామారావు మాట్లాడుతూ 13 మంది రిటైర్డ్ కార్మికులకు తక్షణమే గ్రాట్యుటీ చెల్లింపు చేయాలని ఏడాది క్రితమే లేబర్ కోర్టు తీర్పునిచ్చిందని వివరించారు. దీనిపై కార్మికులు రెండు సార్లు కలెక్టర్ గ్రీవెన్స్ కు వెళ్లినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. కోర్టు తీర్పు అమలు చేయని నెల్లిమర్ల జూట్ మిల్లు యాజమాన్యంపై మండల మెజిస్ట్రేట్ హోదాలో క్రిమినల్ కేసు నమోదు చేయాలని ప్రసాద్, పాపారావు, రామారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు సురాల సూర్యనారాయణ, రిటైర్డు కార్మికులు, పాల్గొన్నారు.

## జిల్లా వైకాపా జనరల్ సెక్రెటరీగా వేణుగోపాల్ నాయుడు

బొబ్బిలి, జూన్ 2 ప్రభాతవార్త: విజయనగరం జిల్లా వైఎస్సార్‌సీపీ జనరల్ సెక్రెటరీగా సంబంగి వేణుగోపాలనాయుడుని రాష్ట్ర వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఈ నియామకం జరిగిందని జిల్లా పార్టీ అధ్యక్షులు కన్వీనర్ మజ్జి శ్రీనివాసరావు అందజేశారు. మరియు



ఎస్టీ విభాగం చేనేత విభాగం, సంస్కృతిక విభాగం, డాక్టర్ల విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారు. వైయస్సార్సీపి జిల్లా నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ఇలా నియామకం జరగడం సంతోషంగా ఉందని వేణుగోపాల్ నాయుడు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అన్న సంబంగి వెంకట అప్పలనాయుడు ఆశీస్సులతో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ పదవి అప్పజెప్పిన రాష్ట్ర అధినాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా కన్వీనర్ శ్రీనివాసరావు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఆశయాలకు అనుగుణంగా నా వంతు కృషి చేస్తానని అన్నారు.

## 'వెన్నుపోటు దినం' గోడ పత్రిక ఆవిష్కరణ

గజపతినగరం, జూన్ 2 ప్రభాతవార్త: ఈనెల 4వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను జెడ్పిటిసి గార తౌడు ఆధ్వర్యంలో పలువురు నాయకులు స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో




సర్పంచ్లు బెల్లాన త్రినాధరావు, కె.పైడిపునాయుడు, ఉప సర్పంచ్ కర్రీ రామనాయుడు, నాయకులు కర్రి నానాజీ, కరణం ఆదినారాయణ, ఆల్తి రామునాయుడు, బోద సింగి వాసు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మరడాంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభం

దత్తిరాజేరు, జూన్ 2 ప్రభాతవార్త: మండల పరిధిలో గల మరడాం జడ్పీ హైస్కూల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల అదనపు తరగతి గదులను గ్రామ పెద్దలు సోమవారం ప్రారంభించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ నిమిత్తం అడ్మిషన్లు జరుగుచున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ కే.సతీష్



తెలిపారు. మంచి అనుభవం ఉన్న అధ్యాపకులతో విద్యాబోధన అందిస్తారన్నారు విద్యార్థులకు అన్ని సదుపాయాలు కలిగి ఉన్నాయన్నారు. మండల కేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాలను రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కృషి వల్ల మరడాం గ్రామానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రావడం జరిగిందన్నారు. గ్రామ పెద్దలు ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి నాయకులు పోతల శంకరరావు ఆల మూరు నారాయణరావు, కర్రి అప్పలనాయుడు, యలగడ రామారావు, గోపి శంకర్రావు పాల్గొన్నారు.

# ఏఎస్‌పేటలో విషాదం

## -ఒకే కుటుంబంలో ముగ్గురికి పాముకాటు: యువతి మృతి



ఇచ్ఛాపురం, జూన్ 2 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధి అమీన్‌సాహెబ్‌పేటలో విషాదం చోటు చేసుకుంది. గ్రామంలో జరుగుతున్న చంద్రశేఖరస్వామి ఆలయ ప్రతిష్టకు పాల్గొనేందుకు వచ్చిన ఓ కుటుంబం పాముకాటుకు గురైంది. వంజరాన బొడ్డయ్య అనే వ్యక్తి ఇంటికి అతని కూతురు కుటుంబం కవిటి మండలం శవశానపుట్టుగ నుంచి ఆలయ పూజల నిమిత్తం వచ్చారు. అందరూ నిద్రిస్తుండగా తలగాన పూజ (27), వంజరాన జయరాం(10), గీత కృష్ణవేణి (17) ముగ్గురు నిద్రిస్తుండగా పాముకాటుకు గురయ్యారు. ఉదయాన్నే పూజకు వాంతులు రావడంతో హుటాహుటిన బరంపురం మెడికల్ కాలేజీకి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మిగిలిన ఇద్దరి పరిస్థితి కూడా విషమంగా ఉంది.

## రేషన్ షాపుల వద్ద ప్రజల పడిగాపులు!

రాజాం, మే 2 ప్రభాతవార్త: గత వైసిపి ప్రభుత్వంలో రేషన్ సరుకులు మొబైల్ వాహనాల ద్వారా ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఈ విధానం కొనసాగడం లేదు. దీనికి ప్రధాన కారణం ఈ మధ్యకాలంలో ఎండియు ఆపరేటర్లను తొలగించి మళ్లీ పాత విధానంలో రేషన్ డీలర్ల వద్దకు వెళ్లి సరుకులు తీసుకునే విధంగా చర్యలు చేపట్టింది. రాజాంలో లబ్ధిదారులు రేషన్ డిపోల వద్ద మండుటెండలో వరుసలో నిలబడి సరుకులు తీసుకునే పరిస్థితి నెలకొంది. దీనికి తోడు ఈపాస్ యంత్రాలు మొరాయించడంతో నానా అవస్థలు పడవలసి వస్తుందని వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం పునరాలోచన చేసి ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే విధంగా చర్య చేపట్టాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



## 'వెన్నుపోటు దినం'ను విజయవంతం చేయాలి

ఇచ్ఛాపురం, జూన్ 2 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 4న చేపట్టనున్న వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. ఈ మేరకు ప్రత్తి విజయ్‌కుమార్ ఫంక్షన్‌హాల్‌లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, పిలక సంతు, ప్రత్తి అన్వేష్, గువ్వాడ ప్రదీప్‌కుమార్, సాలిన గాంధీ, నీలాపు ఢిల్లీ, కాళ్ల సత్యరాజు యాదవ్, చాట్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఎంపీపీ బోర పుష్ప పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నర్తు నరేంద్ర యాదవ్, పిట్ట హేమలత, దుక్క ధనలక్ష్మి, ప్రియా నాయక్, కారంగి త్రినాథ్, ఉదయ్ బెహరా, గురుమూర్తి, పాపయ్య, ఆశి పురుషోత్తం, కారంగి మోహనరావు, పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, ఖోగయ్య, వాసు, బచ్చు జగన్, నూకయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 'ఇచ్ఛాపురంలో ఎక్స్‌ప్రెస్,సూపర్‌ఫాస్ట్ రైళ్లకు హాల్ట్ సౌకర్యం కల్పించండి'

ఇచ్ఛాపురం, జూన్ 2 ప్రభాతవార్త: _ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ మరియు సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్ట్ కల్పించాలని జెడ్‌అర్‌యుసిసి సభ్యులు శ్రీనివాస్, రంగా రౌలో కోరారు. ఈ మేరకు ఈస్ట్ కోస్ట్ రైల్వే భువనేశ్వర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.కె. గడంగ కి, వై.ఎన్.బాబు (ప్రిన్సిపాల్ చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్) కి, డాక్టర్ పాల్ (చీఫ్ కమర్షియల్ మేనేజర్) కి కలిసి వినతిపత్రం అందజేశారు. ఇచాపురం రైల్వే స్టేషన్‌లో యశ్వంత్‌పూర్, పూరి–అహ్మదాబాద్, సమతా ఎక్స్‌ప్రెస్ హాల్ట్ గురించి, మందసలో విశాఖ ఎక్స్‌ప్రెస్ హాల్ట్ గురించి, జాడుపూడి రైల్వేస్టేషన్, బారువాలో బరంపూర్–విశాఖ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ హాల్ట్ గురించి, ఇచ్ఛాపురం స్టేషన్ నార్త్‌సౌత్ వైపుల్లో రెండవ ప్లాట్‌ఫామ్‌పై నాలుగు రెస్ట్ షెడ్ల నిర్మాణం గురించి, అలాగే సోంపేట స్టేషన్‌లో నార్త్‌సౌత్ రెండో ప్లాట్‌ఫామ్‌పై రెండు షెడ్ల నిర్మాణం చేయాలంటూ వినతిపత్రం అందజేశారు. దీనిపై రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారు. సదానంద రౌలో, రత్నాల శ్రీనివాసరావు, రైల్ యూజర్ మెంబర్లు పాల్గొన్నారు.



## 'విద్యుత్ ప్రమాద బాధితులకు పరిహారం ఇవ్వండి'

కంచిలి, జూన్ 02 ప్రభాతవార్త: _గత నెల 26న కంచిలి మండలం, చిర్లపుట్టుగ గ్రామంలో దురదృష్టవశాత్తు జరిగిన ఎలక్ట్రికల్ షాక్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున నష్ట పరిహారం మంజూరు చేయాలని సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఈస్టర్న్ పవర్ డైరెక్టర్ ఆపరేషన్స్ టి.వి సూర్యప్రకాష్‌ని విశాఖపట్నం కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించి మంజూరు చేస్తామని తెలియజేసినట్లు చెప్పారు.





కంచిలి ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ కంచమ్మ తల్లి సంబరాల మహోత్సవం సందర్భంగా మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, అలాగే ధర్మాన కృష్ణదాసులను సోమవారం కంచిలి పెద్దలు ఆహ్వానం పలికిన చిత్రం ప్రభాతవార్త-కంచిలి:

## తడి, పొడి చెత్తపై అవగాహన

సంతబొమ్మాళి, జూన్ 2 ప్రభాతవార్త: సంతబొమ్మాళి మోడల్ ఎల్పీస్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీఓ పద్మజ, సర్పంచ్ కోలగట్ల లక్ష్మి ఆధ్వర్యంలో కార్యదర్శి శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది డోర్ టు డోర్ తిరిగి తడి పొడి చెత్త వేరు చేసే విధానం, ప్రభుత్వం నుంచి వచ్చే ఐవిఆర్‌ఎస్ కాల్స్‌పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్‌లో మానవ హారం ఏర్పడి ప్రజలలో అవగాహన కల్పించారు. అంతకు ముందు స్థానిక సంపద తయారీ కేంద్రం మోడల్ ఎల్పీస్ సెంటర్‌లో సచివాలయ సిబ్బందితో యోగాసనాలు వేయించారు.



## అర్హులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి : సిపిఐ



రాజాం, జూన్ 2 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకుంటున్న తరుణంలో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని ఆదేశించాలని గూడు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎమ్మార్వోకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కనకరాజు, జామి. అప్పారావు, గొండేల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

బూర్జ, జూన్ 2 ప్రభాతవార్త: మహిళలకు అన్ని రంగాల్లో స్వయం ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. బూర్జ మండలం పెద్దపేట గ్రామ సచివాలయంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కుట్టుమిషన్ల ద్వారా ఆర్థికంగా బలపడి, మరికొందరికి ఉపాధి ఇచ్చే విధంగా ఉండాలని మహిళలకు సూచించారు. తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు వావిలపల్లి రాంబీ ఎమ్స్ చైర్మన్ నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు కదగల కృష్ణ, ధూమ బాలకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు లంక జగన్మోహన్, పీరుకట్ల సీత బాబు మండల పార్టీ ఉపాధ్యక్షుడు పిల్ల కన్నంనాయుడు, సర్పంచ్ కోరికాన సీతారామరాజు, ఊరది శ్రీరామ్మూర్తి, ఎంపీడీవో తిరుపతిరావు తహశీల్దార్ పద్మావతి, ఏపి. శ్రీనివాసరావు మండల మహిళా సంఘం అధ్యక్షురాలు ఏపిఎం ఏపీఎమ్, సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు అత్యధిక సంఖ్యలో స్వయం శక్తి సంఘాల మహిళలు, సచివాలయం సిబ్బంది, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే డాక్టర్ 'బెందాళం' పరామర్శ



కంచిలి, జూన్ 2 ప్రభాతవార్త: ఇటీవల కంచిలి మండలం తలతంపర గ్రామపంచాయతీ సిర్లపుట్టుగలో కరెంటు షాక్‌కు గురై మరణించిన బాధిత కుటుంబానికి ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ బాబు సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం తరపున ఎల్లవేళలా సహాయం చేస్తానని తెలిపారు. పరామర్శలో బెందాళం దుర్గా శ్రీనివాస్ మరియు ఆంధ్ర రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు మద్రిపాటి పూర్ణచంద్రరావు, శివాజీ, స్థానిక సర్పంచ్ జగబంధు బిసాయి. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయం

### సంస్థ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే 'కూన'

ఆమదాలవలస, జూన్ 2 ప్రభాతవార్త: పేదలకు సేవ చేసేందుకు మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో గేటు ప్రాంతంలో చిట్టమ్మ క్వార్టర్స్‌లో ఉన్న మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ 9వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రవి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ చేసేందుకు సేవా సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో సేవాగుణం ఎంతో గొప్పదని, సేవ చేసేందుకు విమలమ్మ సేవా సంస్థ ముందుకు వచ్చి 9 సంవత్సరాలుగా నిరంతరం తమ సేవలను కొనసాగిస్తుందన్నారు. సేవా సంస్థ ఏర్పాటు చేసినప్పటి నుంచి పేదలకు వస్త్ర దానాలు, మెరిట్ స్కాలర్ షిప్పులు, ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి పేదలకు అండగా నిలుస్తుందన్నారు. కరోనా సమయంలో తమ సేవలను అందజేసి ఎంతోమందిని ఆదుకున్నారని తెలియజేశారు. ప్రతి ఏడాది వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మున్ముందు చేపట్టి అందరి మన్ననలు పొందాలని తెలియజేశారు. సమాజ సేవ ఎంతో గొప్పదని, ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వార్షికోత్సవ సందర్భంగా 30 మంది మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఎమ్మెల్యే రవికుమార్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మొదలవలస రమేష్, సంస్థ అధ్యక్షుడు మెండ శ్రీనివాసరావు, కార్యదర్శి శంకర్ ప్రసాద్, పాస్టర్లు రాడ విజయ్ కుమార్, కృపాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



## ఐఐటీ అడ్వాన్స్‌లో సత్తా చాటిన బోరుభద్ర విద్యార్థి



సంతబొమ్మాళి, జూన్ 2 ప్రభాతవార్త: ఐఐటి అడ్వాన్స్‌లో సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన మణిపాత్రుని వినయ్ కుమార్ సత్తా చాటాడు. ఈ విద్యార్థి ఓపెన్ కేటగిరిలో 9920 ర్యాంక్‌ను, ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో 1224 ర్యాంక్ సాధించాడు. ఈ విద్యార్థి విశాఖపట్నం నారాయణ విద్యా సంస్థల పాఠశాల, కళాశాలలో చదువుకున్నాడు. ఈ విద్యార్థి నాన్న శ్రీనివాస్ సంతబొమ్మాళి మండలంలో ప్రముఖ దినపత్రికలో సీనియర్ పాత్రికేయునిగా పనిచేస్తుండగా తల్లి సునీత గృహిణి. వీరి అక్క నవ్యశ్రీ కూడా కాకినాడలో బీటెక్ సిఎస్ఈలో థర్డ్ ఇయర్ చదువుతుంది. తన తాతగారు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత స్వర్గీయ మణిపాత్రుని నరసింహమూర్తి ఆదర్శంతో చదివి అడ్వాన్స్‌లో ర్యాంక్ సాధించానని వినయ్ కుమార్ తెలిపాడు.

## జెఇఇ అడ్వాన్స్‌లో సత్తా చాటిన రసజ్ఞ

వీరఘట్టం, జూన్ 2 ప్రభాతవార్త: జేఈఈ అడ్వాన్స్‌లో సోమవారం వెలువడిన ఫలితాల్లో వీరఘట్టం మండలం పనసనందివాడ గ్రామానికి చెందిన కొరికాన రసజ్ఞ తన సత్తాను చాటింది. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కొరికాన శ్రీనివాస్, రమణమ్మ దంపతుల కుమార్తె రసజ్ఞకు ఆలిండియా జనరల్ కేటగిరిలో 78వ ర్యాంకు, ఓబీసీలో 8వ ర్యాంకు సాధించి ఈ ప్రాంతానికి వన్నె తెచ్చింది. గతంలో విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కూడా ఆల్ ఇండియాలో 422వ ర్యాంకు, ఓబీసీ కేటగిరీలో 60వ ర్యాంక్ సాధించింది. 9, 10 తరగతులు గుడివాడలోని కేకేఆర్ గౌతమ్ పాఠశాలలోను, ఇంటర్మీడియట్ విజయవాడలోని శ్రీ చైతన్య కళాశాలలోను విద్యను అభ్యసించింది. ఇంతటి ఘన విజయం సాధించి, వీరఘట్టం మండలానికే వన్నె తెచ్చిన రసజ్ఞకు కుటుంబ సభ్యులు, పాలకొండ నగర పంచాయతీ కౌన్సిలర్ కోరికాన గంగునాయుడు, పనసనందివాడ మాజీ సర్పంచ్ కొరికాన సన్యాసినాయుడులతో పాటు పలువురు విద్యావేత్తలు అభినందనలతో ముంచేత్తారు.



## 'వెన్నుపోటు దినం'ను విజయవంతం చేయాలి: జిల్లా వైకాపా అధ్యక్షుడు 'ధర్మాన'

ఆముదాలవలస, జూన్ 2 ప్రభాతవార్త: ఒడౌరాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జూన్ 4న నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. సోమవారం వైకాపా నియోజవర్గం ఇంచార్జ్ చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలను మోసం చేసి ఆశలపై నీళ్లు చల్లిందన్నారు. ఈ బాధలను ప్రజల తరపున వెల్లడించేందుకు కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు జూన్ 4న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో వెన్నుపోటు దినం నిర్వహించాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారని ఆయన ఆదేశాల ప్రకారం ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో కూటమి ప్రభుత్వంపై నిరసన తెలిపి ప్రభుత్వానికి ఇచ్చిన హామీలను గుర్తు చేస్తామని అన్నారు. ఆచరణ కాని హామీలను ఇచ్చి గద్దెనెక్కి హామీలను మరిచిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ వెన్నుపోటు దినం ప్రజలతో ఉన్న మమకారాన్ని చాటే సమయం, అన్ని వర్గాల సమస్యలకు అండగా నిలవవలసిన సందర్భమని అన్నారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ఈ కార్యక్రమంలో ప్రభుత్వానికి ప్రజల వ్యతిరేకతను తెలియజేయాలని కృష్ణదాస్ కోరారు. ఈ వెన్నుపోటు కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి ఉత్సాహంగా పాల్గొని అధికారులకు వినతి పత్రం అందజేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ పరిశీలకులు, ఎమ్మెల్సీ కంబా రవి బాబు, బొడ్డేపల్లి రమేష్ కుమార్, ఖండాపు గోవిందరావు, దుంపల శ్యామలరావు, మాజీ సర్పంచ్ గురుగుబెల్లి శ్రీనివాసరావు, కొత్తవలస ఎంపీటీసీ ప్రతినిధి కూటికుప్పల సన్యాసిరావు, గురుగుబెల్లి అప్పలనాయుడు, నియోజవర్గం కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## కౌలు రైతులకు అవగాహన సమావేశం

జలుమూరు, జూన్ 2 ప్రభాతవార్త: జలుమూరు మండలంలోని కౌలు రైతులను గుర్తించి కౌలు కార్డులను ఇచ్చే విధంగా అవగాహన కల్పించాలని సమావేశం నిర్వహించినట్లు ఏవో కే.సురేష్ సోమవారం పేర్కొన్నారు. ఈ కార్యక్రమము తిమడాం, కొమనాపల్లి, యలమంచిలి పరిధిలో నిర్వహించడం జరిగింది. ప్రతి ఆర్‌ఎస్‌కే పరిధిలో 20 చొప్పున చేయడానికి గాను రైతులను గుర్తించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేసే విధముగా రైతులను ప్రోత్సహించాలని విఏఏలను కోరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు వెలమల చంద్రభూషణరావు, రైతులు పాల్గొన్నారు.



## సైలాడలో ఘనంగా శ్రీరామ మందిర ప్రతిష్ఠ మహోత్సవాలు

ఆముదాలవలస, జూన్ 2 ప్రభాతవార్త: మండలంలోని సైలాడ గ్రామంలో ఎంఎస్ఎస్ యూత్ మరియు గ్రామ ప్రజల సహకారంతో సుమారు రూ.40 లక్షలతో శ్రీరామ మందిరాన్ని అద్భుతముగా నిర్మించారు. గత మూడు రోజులుగా వేద పండితులు పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా శ్రీరాముల వారి ప్రతిష్టాపన మహోత్సవం సోమవారం జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ఎంఎస్ఎస్ యూత్ పిలుపుమేరకు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఇంతటి గొప్ప మహోత్సవం కార్యక్రమానికి రావడం చాలా అదృష్టమన్నారు. ఈ ఆలయాన్ని ఇంత అందంగా నిర్మించిన గ్రామస్తులందరికీ ధన్యవాదములు తెలిపారు. శ్రీరాముడు ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని అన్నారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆశీస్సులు పొందారు.



# శ్రీకాకుళం వార్త



## 'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'

### ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, జూన్ 2 ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం క్లాత్ బ్యాగ్‌లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కాలుష్య నివారణలో భాగంగా సాంప్రదాయ వనరులు నుంచి విద్యుత్, సౌర శక్తితో నడిచే వాహనాలను వినియోగించాలని తెలిపారు. జూట్ ఉత్పత్తులతో తయారుచేసిన సంచులను వాడాలని కోరారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని వెల్లడిరచారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. జూన్ 5వ తేదిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు క్లాత్ బ్యాగ్‌లను అవిష్కరించారు. కాలుష్యం నుంచి మన శ్రీకాకుళంను సంపూర్తిగా విముక్తి కలిగిద్దాం. ప్లాస్టిక్ బయో డిగ్రేడబుల్ కాదు. ప్రకృతిని నాశనం చేస్తుంది. పశువులు, పక్షులు, జలచరాలు, మన ఆరోగ్యానికి, ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు ప్రమాదకరమే. వర్షపు నీటిని భూమిలోకి ఇంకకుండా అవరోధన కలిగిస్తుంది, ప్లాస్టిక్ బ్యాగ్‌లు ఉన్న చోట మొక్కలు మొలకెత్తవు మరియు భూసారం దెబ్బతింటుందని, భవిష్యత్తు తరాల కోసం ఇవాళే నిర్ణయం తీసుకోండని, ప్లాస్టిక్ కవర్‌కి బదులు, జ్యూట్ లేదా క్లాత్ బ్యాగ్‌లు వాడండని ఆయన కోరారు.



## అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు

కోటబొమ్మాళి, జూన్ 2 ప్రభాతవార్త: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. టెక్కలి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తమ సమస్యలు మంత్రికి విన్నవించుకోగా సంబంధిత అధికారులతో మాట్లాడి వీలున్నంత త్వరగా ప్రజలకు మేలు చేసే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రధానంగా ప్రజలు నూతన నివాసాలు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు, రహదారులు మంజూరు, చెరువుల్లో పూడికలతీత తదితర పనులు చేయించాలని మంత్రిని కోరారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన నిధులు ఉన్నాయని, ఇప్పటికే నిధులు మంజూరు చేయడం జరిగిందని ఇచ్చిన సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే టెక్కలి నియోజకవర్గం, నందిగాం మండలం మొండిరాయవలస, కాపుతెంబూరు, వల్లభరాయిడుపేట మరియు టెక్కలి మండలం పాత నౌపాడ, శాసనం పంచాయతీలకు చెందిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు ఫీల్డ్ అసిస్టెంట్స్ నియామక పత్రాలు మంత్రి అచ్చెన్నాయుడు చేతులు మీదగా అందజేశారు



## కామేశ్వరరావుకు మంత్రి అచ్చెన్నాయుడు పరామర్శ

కోటబొమ్మాళి, జూన్ 2 ప్రభాతవార్త: మండల సీనియర్ తెదేపా నాయకులు వెలమల కామేశ్వరరావు మాతృమూర్తి, మాజీ ఎంపీపీ వెలమల విజయలక్ష్మి అత్తగారు సరియాపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ వెలమల అన్నపూర్ణమ్మ ఇటీవల స్వర్గస్తులైన కారణంగా ఆ కుటుంబాన్ని రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తర్ర రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా కంచమ్మ తల్లి సంబరాలు ప్రారంభం

కంచిలి, జూన్ 2 ప్రభాతవార్త: కంచిలి గ్రామంలో కంచమ్మ తల్లి అమ్మవారి సంబరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం అర్థరాత్రి అమ్మవారు తొమ్మిది కాళికలు, మూడు గంటలసేపు మందు గుండ సామగ్రి కాల్చుతూ మేళ తాళాలతో భాజా భజంత్రీలతో వేలాదిమంది భక్తులచే ఊరేగింపుగా తీసుకువచ్చి రైల్వేస్టేషన్ కూడలి వద్ద అమ్మవారి కోసం ఏర్పాటు చేసిన పీఠం వద్ద ఉంచారు. సోమవారం సాయంత్రం కంచిలి కళింగ కోమటి మహిళలచే కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలతో భారీగా ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి సేవలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు పాల్గొన్నారు.



**రైల్వే ప్రయాణికులు ఇబ్బందులు:** కంచమ్మ తల్లి అమ్మవారి సంబరాలు సందర్భంగా వివిధ రైళ్లలో దిగిన ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంబరాలు సందర్భంగా పోలీసులు ఆటోలకు ద్విచక్ర వాహనాలకు ఆంక్షలు వివరించడంతో రైళ్లో దిగిన ప్రయాణికులు రెండు కిలోమీటర్ల వరకు కాలినడకన వెళ్లాల్సివచ్చింది. అయితే ప్రయాణీకులకు ఎటువంటి సమాచారం ఇచ్చిన వారు కూడా లేకపోవడంతో ముఖ్యంగా వృద్ధులు వికలాంగులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.



# అప్పుడు అలా! .. ఇప్పుడు ఇలా...!

## నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం...రూ.125 కోట్లుతో అభివృద్ధి పనులు
### ఎమ్మెల్యే 'కోళ్ల' నిరంతర కృషి

శృంగవరపుకోట, జూన్ 2 ప్రభాతవార్త:ఎస్.కోట నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి నిరంతరం కృషి చేస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కాలంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ఆమె శ్రీకారం చుట్టారు. సుమారు 125 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు. బీటీ, సీసీ రోడ్ల నిర్మాణాలు, కాలువలు, చెక్ డ్యాం నిర్మాణాలు తదితర అభివృద్ధి పనులు చేపట్టారు. కోళ్ల ఎస్.కోట నియోజకవర్గం నుంచి మూడు దఫాలుగా ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికీ నియోజకవర్గంలో కొంత స్థాయిలో అప్పుడు అభివృద్ధి జరిగింది. అయితే గతంలో కన్నా ఈసారి కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం అదేవిధంగా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో ఆమె నియోజకవర్గంలో సుమారు 125కోట్లుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం విశేషం. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో విశాఖ పార్లమెంటు పరిధిలో ఉన్న ఎస్.కోట నియోజకవర్గ అభివృద్ధికి ఒకపక్క విశాఖ ఎంపీ భరత్ సహాయ సహకారాలు అందిస్తున్నారు. మరోపక్క కోళ్ల ముఖ్యమంత్రి చంద్రబాబును అలాగే విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబును తరుచూ కలుస్తూ నియోజకవర్గ సమస్యలు అలాగే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విన్నవించుకునే సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఏది ఏమైనా మొత్తం మీద ఈసారి ఎమ్మెల్యే కోళ్ల నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిదనడంలో ఎటువంటి సందేహం లేదు. మరో నాలుగేళ్ళలో ఎమ్మెల్యే కోళ్ల నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.





## బ్రాహ్మణులకు అండగా ఉంటాం: రాష్ట్ర బ్రాహ్మణ ప్రచార కార్యదర్శి గన్నవరపు శ్రీనివాస్

గజపతినగరం, జూన్ 2 ప్రభాతవార్త: బ్రాహ్మణులకు అన్నివేళలా కష్టకాలంలో అండగా నిలుస్తామని రాష్ట్ర బ్రాహ్మణ ప్రచార కార్యదర్శి గన్నవరపు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఎం.వెంకటాపురం గ్రామానికి చెందిన పురోహితులు కొడుకుళ్ళ వెంకటసూర్యనారాయణ గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఇటీవల ప్రైవేట్ హాస్పిటల్‌లో చేరారు. వైద్యుల సూచనతో సూర్యనారాయణకు అత్యవసర పరిస్థితుల్లో ఫేస్ మేకర్ ఏర్పాటు చేశారు. ఈ విషయం జిల్లా బ్రాహ్మణ సమాఖ్య దృష్టికి రావడంతో, సమాఖ్య అధ్యక్షులు టీవీ శ్రీనివాస్, సమాఖ్య జనరల్ సెక్రటరీ గన్నవరపు శ్రీనివాస్ సూర్యనారాయణ సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, తమ వంతు ఆర్థిక సహాయంగా 40000 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా గన్నవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ, జిల్లాలో బ్రాహ్మణులకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కూరెళ్ల సరోజినీ, సమాఖ్య సభ్యులు భమిడపాటి రామకుమార్, ఇనగంటి సురేష్ కుమార్, ముద్దు శ్రయన్ శర్మ,భళ్లమూడి సూర్యనారాయణ, టేకుముళ్ల కాశీ విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు సౌకర్యం కల్పించండి : ఎమ్మెల్యేకు వినతి

కురుపాం, జూన్ 2 ప్రభాతవార్త: కురుపాం నియోజకవర్గంలో మారుమూల గిరిజన గ్రామమైన ద్రాక్షణి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదేశ్వరిని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జగదీశ్వరిని కలిసి కొండచిలకం జంక్షన్ నుండి ద్రాక్షిణి గ్రామం వరకు రోడ్డు సౌకర్యం



కల్పించాలని కోరారు. గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రికి వెళ్ళడానికి కూడా చాలా ఇబ్బంది పడుతున్నామని అన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టేకు చెట్లు వేలంపాట



శృంగవరపుకోట, మే 2 ప్రభాతవార్త: ఎస్.కోటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బహిరంగంగా టేకు చెట్లు వేలం పాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.కేశవరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల వద్ద మహిళా వసతి గృహ నిర్మాణ స్థలంలో ఉన్న టేకు చెట్లుతో పాటు ఇతర చెట్లును వేలం పాట నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ నెల 4వ తేదీ ఉదయం పది గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నామని వేలం పాటలో పాల్గొనే వారు ఈనెల 3వ తేదీన ఐదు వేల రూపాయలు ముందుగా డిపాజిట్ చెల్లించాలన్నారు.ప్రిన్సిపాల్,ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, శృంగవరపుకోట పేరున చలానా ద్వారా డిపాజిట్ చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కేశవరావు తెలిపారు.

## 'యోగాతోనే మెరుగైన ఆరోగ్యం'

నెల్లిమర్ల, జూన్ 2 ప్రభాతవార్త: యోగాతోనే మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని ఇన్చార్జి ఎంపీడీఓ సుదర్శనం అన్నారు. మండలంలోని రామతీర్థంలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో సోమవారం యోగాంధ్ర



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామతీర్థం కళ్యాణ మండపం ఆవరణలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుదర్శనం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగాను దినచర్యలో భాగం చేసుకోవాలని అన్నారు. యోగాతో మంచి ఆరోగ్యంతో పాటు వ్యాధులకు కూడా దూరంగా ఉండవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఉద్యోగులు, కార్యదర్శులు, నచివాలయాల సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పదోన్నతిపై ఇఓ బదిలీ



మక్కువ, జూన్ 2 ప్రభాతవార్త: మండల కేంద్రం మక్కువ మేజర్ పంచాయతీ ఇంచార్జ్ ఈవోగా పనిచేసిన కంది సురేష్‌కు గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శిగా పదోన్నతిపై కురుపాం మండల కేంద్రంలో రెగ్యులర్ ఈవోగా బదిలీ అయ్యారు. మండలంలో మక్కువ గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్‌గా చేస్తూ రెండుమార్లు అదనపు బాధ్యతలు ఈ.ఓ గా పని చేశారు. అలాగే తూరుమామిడి బంగారు వల సపనసభద్ర, కాశీపట్నం, వెంకంపే ట, కన్నంపేట పంచాయతీలలో పంచాయతీ సెక్రటరీగా సుమారు పది సంవత్సరాలు స్థానికంగానే పనిచేశారు. ప్రస్తుతం మక్కువ ఈవోగా వేపాడ మండలం నుంచి చెందిన బెహరా శ్రీనివాసరావును నియమించినట్లు తెలిసింది.

## క్షీర భాగ్య పాలపొడిలో ఎన్నో పోషకాలు : మంత్రి సంధ్యారాణి

సాలూరు, జూన్ 2 ప్రభాతవార్త: చిన్నారుల పోషకాహార లోపం నివారణకు కొత్తగా ప్రభుత్వం క్షీరభాగ్య పాలపొడిని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తుందని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేసారు. సోమవారం ఉదయం ఐసిడిఎస్ పిడి కనకదుర్గ పర్యవేక్షణలో ఇన్చార్జ్ పీఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పట్టణ వై.టి.సి. ప్రాంగణం వేదికగా పాలపొడి పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చేతుల మీదుగా గిరిజన గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించారు. ఇంకా పట్టణంలో ఉన్న 102 అంగన్వాడీ కేంద్రాల అంగన్వాడి కార్యకర్తలకు ఇండెక్షన్ స్టవ్‌లు అలాగే పాలపొడి ప్యాకెట్లు అందజేసారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రతి తల్లి, చిన్నారి ఆరోగ్యంగా ఉండాలని కూటమి ప్రభుత్వ లక్ష్యమని అలాగే పైలట్ ప్రోజెక్టుగా రంపచోడవరం, అనంతగిరి అలాగే పాచిపెంట ఆదివాసి ప్రాంతాలలో ప్రారంభించామని మంత్రి తెలిపారు. ఐసిడిఎల్ జిల్లా పీడి కనకదుర్గ, కమీషనర్ కృష్ణారావు, నిమ్మాది చిట్టి, పరమేష్, గుల్ల వేణు, సూపర్వైజర్లు అనురాధ, ధనలక్ష్మి, భారతి, రవణమ్మ, టీడీపీ పట్టణ మండల నాయకులు, అంగన్వాడీ టీచర్స్ గర్భిణీ బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జగదేశ్వరి

కురుపాం, జూన్ 2 ప్రభాతవార్త : వృద్ధులకు వికలాంగులకు నిత్యావసర సరుకులు ఇంటి వద్దకే అందజేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. ఆదివారం కురుపాం నియోజకవర్గంలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రాలలో పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ పథకాన్ని రేషన్ డిపోల వద్ద ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధులు, వికలాంగులైన గాంధీనగర్ వీధిలో కమిడి బోడమ్మ, కమిడి అప్పలమ్మ, దొనక రాములమ్మ వారి ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమణమ్మ మాట్లాడుతూ కురుపాంలో డిపోకు వెళ్లి సరుకులు తెచ్చుకోలేని వృద్ధులు, వికలాంగులు 80 మంది ఉన్నారని వీరికి రేషన్ ఇంటివద్దకే తీసుకెళ్లి ఇస్తారని అన్నారు. ఉదయం 8 నుండి 10 వరకు మరల 2నుండి సాయంత్రం 4వరకు డిపోలు వద్ద రేషన్ అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కలిసేటి కొండయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, సుకేశ్ చంద్ర పండా, కర్రి శ్రీను, కోలా చిరంజీవి, ఆకుల రమేష్, కూటమి నాయకులు ధుళికేశ్వరరావు, అనిల్, శ్రీను, శ్రీరామ్మూర్తి నాయుడు, డిప్యూటీ తహశీల్దార్, వీఆర్వో, డిపో డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## 'నీతి కథలతో మంచి నడవడిక'



శృంగవరపుకోట, జూన్ 2 ప్రభాతవార్త: నీతి కథలు వినడం ద్వారా మంచి నడవడిక వస్తుందని ఎల్.కోట జిల్లా పరిషత్ హైస్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పి.కాశీవిశ్వనాథం తెలిపారు. ఎస్.కోట గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతుల కార్యక్రమంలో సోమవారం ఉపాధ్యాయులు కాశీవిశ్వనాధం పాల్గొని విద్యార్థులకు నీతి కథలు బోధించడం వారితో కథలు చెప్పించడం జరిగింది. అనంతరం విద్యార్థులు క్యారంబోర్డు, చదరంగం ఆటలు ఆడారు. ఈకార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీహెచ్, హెల్పర్లకు శిక్షణ



కురుపాం, జూన్ 2 ప్రభాతవార్త: మండలంలో పాఠశాలల పిల్లలకు మధ్యాహ్న భోజనం వంట చేస్తున్న సిసిహెచ్‌లకు, హెల్పర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం కురుపాం జడ్పీ హైస్కూల్లో మండల విద్యాశాఖ అధికారులు ఎన్.సత్యనారాయణ, ఎన్.రాధాకృష్ణ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన సిసిహెచ్‌లకు, హెల్పర్స్‌లకు ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ సపోర్టుతో టాటా ట్రస్ట్ వారి సమక్షంలో విజయ వంతంగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుపాం ప్రోగ్రాం అసోసియేట్ సిహెచ్ చక్రధర, జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి.శంకర్‌రావు పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకోవాలి'

పార్వతీపురం, జూన్ 2 ప్రభాతవార్త: పథకాలపై ప్రభుత్వం ఇచ్చే రాయితీని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని టిడిపి సీనియర్ నేత మాజీ వైస్ ఎంపీపీ గొట్టాపు వెంకటరమణ అన్నారు. సోమవారం మండలంలో నర్సిపురం గ్రామంలో ప్రభుత్వం 50 రాయితీపై అందిస్తున్న పశువుల దానాలు పశు వైద్య కేంద్రం వద్ద రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు పశుదాణాపై 50శాతం రాయితీ అందిస్తుందని గ్రామంలో ఉన్నటువంటి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపడుతుందని రైతులందరికీ మంచి రోజులు వచ్చాయని అన్నారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర రైతులకు అండగా ఉంటూ ప్రభుత్వం తరపున రైతులకు అందాల్సిన లబ్ధిని అందిస్తూ గ్రామంలో ప్రతి ఒక్క సమస్యను తీరుస్తూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. కూటమి నాయకులు, పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## 'విద్యార్థులకు రామాయణం, మహాభారతం చదివించడం ద్వారా జ్ఞానాభివృద్ధి'

రామభద్రపురం, జూన్ 2 ప్రభాతవార్త: శాఖా గ్రంథాలయం రామభద్రపురంలో వేసవి విజ్ఞాన తరగతుల కార్యక్రమంలో భాగంగా ముందుగా విద్యార్థినీ విద్యార్థులు పుస్తక పఠనం చేయడం జరిగింది. తదుపరి రామాయణ, మహాభారతం వంటి ఇతిహాసాలనే కాకుండా కథల పుస్తకాలు, భాషలకు సంబంధించిన పుస్తకాలు, విజ్ఞాన, సాంఘీక, సాహిత్య చరిత్రలకు, దేశ నాయకులకు సంబంధించిన పుస్తకాలనే కాకుండా పోటీ పరీక్షలకు సంబంధించిన అపురూపమైన పుస్తకాల మాలికతో పుస్తక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థుల శారీరక ఉల్లాసానికి వాలీబాల్,మెదడుకు పదును పెట్టే క్యారమ్స్, లూడో, వైకుంఠ పాళీ వంటి ఆటలు ఆడించడం జరిగింది.



## పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ జగన్మోహన్

పార్వతీపురం, జూన్2 ప్రభాతవార్త : మనం చేసే దానం చిన్నది అయినా అవతల వారికి ఉపయోగకరంగా ఉండాలని ఆర్.బిఎస్.కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు అన్నారు. సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా అందుబాటులో ఉన్న అనాథలకు నిత్యావసర వస్తు రూపంలో దానం చేయాలనే సదుద్దేశంతో మున్సిపల్ పరిధిలోని కొత్తవలస శివారున గల ఆశాజ్యోతి ఆశ్రమంలో గల 34 మంది అనాథ బాలురకు స్టీల్ వాటర్ బాటిళ్లు, రిఫండ్ ఆయిల్, కందిపప్పు, నిత్యావసర సరుకులు, పండ్లు చిన్నారులకు పంచి పెట్టి వారితో కాసేపు సరదాగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అనాథలకు, పేదలకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు. అనంతరం అక్కడి పిల్లలకు ఆరోగ్య పరిశీలన చేసి తగు సూచనలు చేసారు. కార్యక్రమంలో ఆశ్రమ ఇంచార్జి ఎస్.లలిత, ఆరోగ్యశాఖ సిబ్బంది సన్యాసిరావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



## 'వెన్నుపోటు దినం'కు తరలి రావాలి: జడ్పీటిసి గదల సన్యాసినాయుడు

నెల్లిమర్ల, జూన్ 2 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వ పాలనకు నిరసనగా వైసిపి ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన పూసపాటిరేగలో వెన్నుపోటు దినం పేరిట తలపెట్టిన నిరసన కార్యక్రమానికి నెల్లిమర్ల మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని వైసీపీ మండల కమిటీ అధ్యక్షుడు, జెడ్పిటిసి గదల సన్యాసినాయుడు పిలుపు నిచ్చారు. నెల్లిమర్లలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆయన ఆరోపించారు. పూసపాటిరేగలో నియోజక వర్గ స్థాయి నిరసన కార్యక్రమం జరుగుతుందని అన్నారు. తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని మాజీ ఎంఎల్ఏ బడుకొండ అప్పలనాయుడు చేతుల మీదుగా వినతి పత్రం అందజేయడం జరుగుతుందని వివరించారు. వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, జిల్లా పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షుడు వైస్ ఎంపిపీ సారిక వైకుంఠం, వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు చనమల్లు తులసి, కొండవెలగాడ పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కోట్ల పైడినాయుడు, బొప్పడం ఎంపీటీసీ బొంతు పురుషోత్తమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం వార్త
పార్వతీపురం మన్యం

## దుర్గాదేవి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో మంత్రి 'కొండపల్లి' పూజలు



దత్తిరాజేరు, జూన్ 2 ప్రభాతవార్త: మండలంలోని టీ బూర్జవలస గ్రామంలో శ్రీదుర్గా దేవి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన ధ్వజస్తంభం ప్రతిష్ఠ ప్రారంభానికి రాష్ట్ర ఎమ్మెస్ ఎంఇ ఎన్ఆర్ఐ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే కే.ఏ.నాయుడు పాల్గొన్నారు గ్రామస్తులతో కలిసి పురోహితులు మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారు ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామాల్లో అమ్మవారి ఆలయాలు ఉండడం వల్ల గ్రామానికి ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెజవాడ రాజేశ్వరి, ఆలయ నిర్వాహకులు బెజవాడ రామానాయుడు, మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## 'వెన్నుపోటు దినం'కు ఆహ్వానం : రాజన్నదొర

సాలూరు, జూన్ 2 ప్రభాతవార్త: వైసిపి అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్‌లో 175 నియోజకవర్గాలలో ఈనెల జూన్ 4 అంటే బుధవారం వెన్నుపోటు దినోత్సవం నిర్వహిస్తున్నామని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. సోమవారం ఉదయం ఆయన నివా సం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కూటమి సర్కార్ అభివృద్ధి సంక్షేమం వదిలేసి రెడ్ బుక్ పాలన సాగిస్తుందని విమర్శించారు. వైసిపి నాయకులకు వేధింపులు అలాగే అరెస్టులతో భయంధోళనలకు గురిచేయడం, అంతేకాకుండా ఉద్యోగులను బెదిరించి తీసివేయడం, సస్పెండ్ చేయడం పనిగా పెట్టుకుని ఏపీని అరెస్టుల ఆంధ్రప్రదేశ్ మార్చారని ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. అందువలన వెన్నుపోటు దినోత్సవం నిర్వహించి భారీ ర్యాలీ చేపడుతున్నామని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి పిలుపు నిచ్చారు. వైస్ చైర్మన్ అప్పలనాయుడు, గిరి, రఘు, దండి శ్రీను, పిరిడి రామకృష్ణ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**బర్త్ డే వేడుకలు సింపుల్‌గా:** పుట్టినరోజు కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు, క్యాడర్ లీడర్లు, కార్యకర్తలు అభిమానులు అలాగే శ్రేయోభిలాషులకు మాజీ డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. చాలా సింపుల్‌గా బర్త్ డే వేడుకలు జరుపుకుందామని అనుకుంటే ఎక్స్పెక్ట్ చేయనంతగా నియోజకవర్గ ప్రజలు ప్రేమతో వచ్చి ఆశీర్వదించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.

## 'గ్రాట్యూటీ చెల్లింపుపై కోర్టు తీర్పును అమలు చేయాలి'

నెల్లిమర్ల, జూన్ 2 ప్రభాతవార్త: లేబర్ కోర్ట్ ఇచ్చిన తీర్పు మేరకు నెల్లిమర్ల జూట్ మిల్లు రిటైర్డ్ కార్మికులకు గ్రాట్యుటీ చెల్లింపులు చేసేలా చర్యలు చేపట్టాలని నెల్లిమర్ల తహశీల్దార్‌ను బిజెపి మండల కమిటీ అధ్యక్షుడు మైపాడ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన స్థానిక తహశీల్దార్ బి.సుదర్శన రావును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మైపాడ ప్రసాద్‌తో పాటు వామపక్ష సంఘ నాయకులు మొయిద పాపారావు, కిల్లంపల్లి రామారావు మాట్లాడుతూ 13 మంది రిటైర్డ్ కార్మికులకు తక్షణమే గ్రాట్యుటీ చెల్లింపు చేయాలని ఏడాది క్రితమే లేబర్ కోర్టు తీర్పునిచ్చిందని వివరించారు. దీనిపై కార్మికులు రెండు సార్లు కలెక్టర్ గ్రీవెన్స్‌కు వెళ్లినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. కోర్టు తీర్పు అమలు చేయని నెల్లిమర్ల జూట్ మిల్లు యాజమాన్యంపై మండల మెజిస్ట్రేట్ హోదాలో క్రిమినల్ కేసు నమోదు చేయాలని ప్రసాద్, పాపారావు, రామారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు సురాల సూర్యనారాయణ, రిటైర్డు కార్మికులు, పాల్గొన్నారు.



## జిల్లా వైకాపా జనరల్ సెక్రెటరీగా వేణుగోపాల్ నాయుడు

బొబ్బిలి, జూన్ 2 ప్రభాతవార్త: విజయనగరం జిల్లా వైఎస్సార్‌సీపీ జనరల్ సెక్రెటరీగా సంబంగి వేణుగోపాలనాయుడుని రాష్ట్ర వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఈ నియామకం జరిగిందని జిల్లా పార్టీ అధ్యక్షులు కన్వీనర్ మజ్జి శ్రీనివాసరావు అందజేశారు. మరియు ఎస్టీ విభాగం చేనేత విభాగం, సంస్కృతిక విభాగం, డాక్టర్ల విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారు. వైయస్సార్సీపి జిల్లా నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ఇలా నియామకం జరగడం సంతోషంగా ఉందని వేణుగోపాల్ నాయుడు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అన్న సంబంగి వెంకట అప్పలనాయుడు ఆశీస్సులతో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ పదవి అప్పజెప్పిన రాష్ట్ర అధినాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా కన్వీనర్ శ్రీనివాసరావు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఆశయాలకు అనుగుణంగా నా వంతు కృషి చేస్తానని అన్నారు.



## 'వెన్నుపోటు దినం' గోడ పత్రిక ఆవిష్కరణ

గజపతినగరం, జూన్ 2 ప్రభాతవార్త: ఈనెల 4వ తేదీన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను జెడ్పిటిసి గార తౌడు ఆధ్వర్యంలో పలువురు నాయకులు స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో




సర్పంచ్లు బెల్లాన త్రినాధరావు, కె.పైడిపునాయుడు, ఉప సర్పంచ్ కర్రీ రామనాయుడు, నాయకులు కర్రి నానాజీ, కరణం ఆదినారాయణ, అల్తి రామునాయుడు, బోడ సింగి వాసు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మరడాంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభం

దత్తిరాజేరు, జూన్ 2 ప్రభాతవార్త: మండల పరిధిలో గల మరడాం జడ్పీ హైస్కూల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల అదనపు తరగతి గదులను గ్రామ పెద్దలు సోమవారం ప్రారంభించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ నిమిత్తం అడ్మిషన్లు జరుగుచున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ కే.సతీష్



తెలిపారు. మంచి అనుభవం ఉన్న అధ్యాపకులతో విద్యాబోధన అందిస్తారన్నారు విద్యార్థులకు అన్ని సదుపాయాలు కలిగి ఉన్నాయన్నారు. మండల కేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాలను రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కృషి వల్ల మరడాం గ్రామానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రావడం జరిగిందన్నారు. గ్రామ పెద్దలు ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి నాయకులు పోతల శంకరరావు ఆల మూరు నారాయణరావు, కర్రి అప్పలనాయుడు, యలగడ రామారావు, గోపి శంకర్రావు పాల్గొన్నారు.

# ఏఎస్‌పేటలో విషాదం

## -ఒకే కుటుంబంలో ముగ్గురికి పాముకాటు: యువతి మృతి



ఇచ్ఛాపురం, జూన్ 2 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధి అమీన్‌సాహెబ్‌పేటలో విషాదం చోటు చేసుకుంది. గ్రామంలో జరుగుతున్న చంద్రశేఖరస్వామి ఆలయ ప్రతిష్ఠకు పాల్గొనేందుకు వచ్చిన ఓ కుటుంబం పాముకాటుకు గురైంది. వంజరాన బొడ్డయ్య అనే వ్యక్తి ఇంటికి అతని కూతురు కుటుంబం కవిటి మండలం శవశానపుట్టుగ నుంచి ఆలయ పూజల నిమిత్తం వచ్చారు. అందరూ నిద్రిస్తుండగా తలగాన పూజ (27), వంజరాన జయరాం(10), గీత కృష్ణవేణి (17) ముగ్గురు నిద్రిస్తుండగా పాముకాటుకు గురయ్యారు. ఉదయాన్నే పూజకు వాంతులు రావడంతో హుటాహుటిన బరంపురం మెడికల్ కాలేజీకి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మిగిలిన ఇద్దరి పరిస్థితి కూడా విషమంగా ఉంది.

## రేషన్ షాపుల వద్ద ప్రజల పడిగాపులు!

రాజాం, మే 2 ప్రభాతవార్త: గత వైసిపి ప్రభుత్వంలో రేషన్ సరుకులు మొబైల్ వాహనాల ద్వారా ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది. ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఈ విధానం కొనసాగడం లేదు. దీనికి ప్రధాన కారణం ఈ మధ్యకాలంలో ఎండియు ఆపరేటర్లను తొలగించి మళ్లీ పాత విధానంలో రేషన్ డీలర్ల వద్దకు వెళ్లి సరుకులు తీసుకునే విధంగా చర్యలు చేపట్టింది. రాజాంలో లబ్ధిదారులు రేషన్ డిపోల వద్ద మండుటెండలో వరుసలో నిలబడి



సరుకులు తీసుకునే పరిస్థితి నెలకొంది. దీనికి తోడు ఈపాస్ యంత్రాలు మొరాయించడంతో నానా అవస్థలు పడవలసి వస్తుందని వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం పునరాలోచన చేసి ఇంటింటికి రేషన్ పంపిణీ చేసే విధంగా చర్య చేపట్టాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## 'వెన్నుపోటు దినం'ను విజయవంతం చేయాలి

ఇచ్ఛాపురం, జూన్ 2 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 4న చేపట్టనున్న వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు కోరారు. ఈ మేరకు ప్రత్తి విజయ్‌కుమార్ ఫంక్షన్‌హాల్‌లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, పిలక సంతు, ప్రత్తి అన్వేష్, గువ్వాడ ప్రదీప్‌కుమార్, సాలిన



గాంధీ, నీలాపు ఢిల్లీ, కాళ్ల సత్యరాజు యాదవ్, చాట్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఎంపీపీ బోర పుష్ప పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నర్తు నరేంద్ర యాదవ్, పిట్ట హేమలత, దుక్క ధనలక్ష్మి, ప్రియా నాయక్, కారంగి త్రినాథ్, ఉదయ్ బెహరా, గురుమూర్తి, పాపయ్య, ఆశి పురుషోత్తం, కారంగి మోహనరావు, పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, ఖోగయ్య, వాసు, బచ్చు జగన్, నూకయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'ఇచ్ఛాపురంలో ఎక్స్‌ప్రెస్,సూపర్‌ఫాస్ట్ రైళ్లకు హాల్ట్ సౌకర్యం కల్పించండి'

ఇచ్ఛాపురం, జూన్ 2 ప్రభాతవార్త: ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ మరియు సూపర్ ఫాస్ట్ రైళ్లకు హాల్ట్ కల్పించాలని జెడ్ఆర్‌యుసిసి సభ్యులు శ్రీనివాస్, రంగా రౌలో కోరారు. ఈ మేరకు ఈస్ట్ కోస్ట్ రైల్వే భువనేశ్వర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.కె. గడంగ కి, వై.ఎన్.బాబు (ప్రిన్సిపాల్ చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్) కి, డాక్టర్ పాల్ (చీఫ్ కమర్షియల్ మేనేజర్) కి కలిసి వినతిపత్రం అందజేశారు. ఇచాపురం రైల్వే స్టేషన్‌లో యశ్వంత్‌పూర్, పూరి-అహ్మదాబాద్, సమతా ఎక్స్‌ప్రెస్ హాల్ట్ గురించి, మందసలో విశాఖ ఎక్స్‌ప్రెస్ హాల్ట్ గురించి, జాడుపూడి రైల్వేస్టేషన్, బారువాలో బరంపూర్-విశాఖ ఎక్స్‌ప్రెస్ ట్రెన్ హాల్ట్ గురించి, ఇచ్ఛాపురం స్టేషన్ నార్త్‌సౌత్ వైపుల్లో రెండవ ప్లాట్‌ఫామ్‌పై నాలుగు



రెస్ట్ షెడ్ల నిర్మాణం గురించి, అలాగే సోంపేట స్టేషన్‌లో నార్త్‌సౌత్ రెండో ప్లాట్‌ఫామ్‌పై రెండు షెడ్ల నిర్మాణం చేయాలంటూ వినతిపత్రం అందజేశారు. దీనిపై రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారు. సదానంద రౌలో, రత్నాల శ్రీనివాసరావు, రైల్ యూజర్ మెంబర్లు పాల్గొన్నారు.

## 'విద్యుత్ ప్రమాద బాధితులకు పరిహారం ఇవ్వండి'



కంచిలి, జూన్ 02 ప్రభాతవార్త: గత నెల 26న కంచిలి మండలం, చిర్లపుట్టుగ గ్రామంలో దురదృష్టవశాత్తు జరిగిన ఎలక్ట్రికల్ షాక్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కటుంబాలకు ప్రభుత్వం తరపున నష్ట పరిహారం మంజూరు చేయాలని సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఈస్టన్ పవర్ డైరెక్టర్ ఆపరేషన్స్ టి.వి సూర్యప్రకాష్‌ని విశాఖపట్నం కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించి మంజూరు చేస్తామని తెలియజేసినట్లు చెప్పారు



కంచిలి ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ కంచమ్మ తల్లి సంబరాల మహోత్సవం సందర్భంగా మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, అలాగే ధర్మాన కృష్ణదాస్‌లను సోమవారం కంచిలి పెద్దలు ఆహ్వానం పలికిన చిత్రం ప్రభాతవార్త-కంచిలి:

## తడి, పొడి చెత్తపై అవగాహన



సంతబొమ్మాళి, జూన్ 2 ప్రభాతవార్త: సంతబొమ్మాళి మోడల్ ఎల్టీసీ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. డెప్యూటీ ఎంపీడీఓ పద్మజ, సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి ఆధ్వర్యంలో కార్యదర్శి శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది డోర్ టు డోర్ తిరిగి తడి పొడి చెత్త వేరు చేసే విధానం, ప్రభుత్వం నుంచి వచ్చే ఐవిఆర్ఎస్ కాల్స్‌పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్‌లో మానవ హారంగా ఏర్పడి ప్రజలలో అవగాహన కల్పించారు. అంతకు ముందు స్థానిక సంపద తయారీ కేంద్రం మోడల్ ఎల్టీసీ సెంటర్‌లో సచివాలయం సిబ్బందితో యోగాసనాలు వేయించారు.

## అర్హులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి : సిపిఐ



రాజాం, జూన్ 2 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకుంటున్న తరుణంలో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని అదేవిధంగా గూడు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎమ్మార్వోకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కనకరాజు, జామి. అప్పారావు, గోండేల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

బూర్జ, జూన్ 2 ప్రభాతవార్త: మహిళలకు అన్ని రంగాల్లో స్వయం ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. బూర్జ మండలం పెద్దపేట గ్రామ సచివాలయంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కుట్టుమిషన్ల ద్వారా ఆర్థికంగా బలపడి, మరికొందరికి ఉపాధి ఇచ్చే విధంగా ఉండాలని మహిళలకు సూచించారు. తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు వావిలపల్లి రాంజీ ఎమ్స్ చైర్మన్ నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు కడగల కృష్ణ, ధూమ



బాలకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు లంక జగన్మోహన్, పీరుకట్ల సీత బాబు మండల పార్టీ ఉపాధ్యక్షుడు పిల్ల కన్నంనాయుడు, సర్పంచ్ కోరికాన సీతారామరాజు, ఉగాది శ్రీరామ్మూర్తి, ఎంపీడీవో తిరుపతిరావు తహశీల్దార్ పద్మావతి, ఏట శ్రీనివాసరావు మండల మహిళా సంఘం అధ్యక్షురాలు ఏపిఎం ఏపీవో, సర్పంచులు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు అత్యధిక సంఖ్యలో స్వయం శక్తి సంఘాల మహిళలు, సచివాలయం సిబ్బంది, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే డాక్టర్ 'బెందాళం' పరామర్శ



కంచిలి, జూన్ 2 ప్రభాతవార్త: ఇటీవల కంచిలి మండలం తలతంపర గ్రామపంచాయతీ సిర్లపుట్టుగలో కరెంటు షాక్‌కు గురై మరణించిన బాధిత కుటుంబానికి ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ బాబు సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం తరపున ఎల్లవేళలా సహాయం చేస్తానని తెలిపారు. పరామర్శలో బెందాళం దుర్గా శ్రీనివాస్ మరియు ఆంధ్ర రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు మర్రిపాటి పూర్ణచంద్రరావు, శివాజీ, స్థానిక సర్పంచ్ జగబంధు బిసాయి. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయం

### సంస్థ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే 'కూన'

ఆమదాలవలస, జూన్ 2 ప్రభాతవార్త: పేదలకు సేవ చేసేందుకు మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో గేటు ప్రాంతంలో చిట్టమ్మ క్వార్టర్స్‌లో ఉన్న మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ 9వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రవి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ చేసేందుకు సేవా సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో సేవాగుణం ఎంతో గొప్పదని, సేవ చేసేందుకు విమలమ్మ సేవా సంస్థ ముందుకు వచ్చి 9 సంవత్సరాలుగా నిరంతరం తమ సేవలను కొనసాగిస్తుందన్నారు. సేవా సంస్థ ఏర్పాటు చేసినప్పటి నుంచి పేదలకు వస్త్ర దానాలు, మెరిట్ స్కాలర్ షిప్పులు, ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి పేదలకు అండగా



నిలుస్తుందన్నారు. కరోనా సమయంలో తమ సేవలను అందజేసి ఎంతోమందిని ఆదుకున్నారని తెలియజేశారు. ప్రతి ఏడాది వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ముమ్మందు చేపట్టి అందరి మన్ననలు పొందాలని తెలియజేశారు. సమాజ సేవ ఎంతో గొప్పదని, ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వార్షికోత్సవ సందర్భంగా 30 మంది మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఎమ్మెల్యే రవికుమార్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో మొదలవలస రమేష్, సంస్థ అధ్యక్షుడు మెండ శ్రీనివాసరావు, కార్యదర్శి శంకర్ ప్రసాద్, పాస్టర్లు రాడ విజయ్ కుమార్, కృపాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ అడ్వాన్స్‌లో సత్తా చాటిన బోరుభద్ర విద్యార్థి



సంతబొమ్మాళి, జూన్ 2 ప్రభాతవార్త: ఐఐటి అడ్వాన్స్‌లో సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన మణిపాత్రుని వినయ్ కుమార్ సత్తా చాటాడు. ఈ విద్యార్థి ఓపెన్ కేటగిరిలో 9920 ర్యాంక్‌ను, ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో 1224 ర్యాంక్ సాధించాడు. ఈ విద్యార్థి విశాఖపట్నం నారాయణ విద్యా సంస్థల పాఠశాల, కళాశాలలో చదువుకున్నాడు. ఈ విద్యార్థి నాన్న శ్రీనివాస్ సంతబొమ్మాళి మండలంలో ప్రముఖ దినపత్రికలో సీనియర్ పాత్రికేయునిగా పనిచేస్తుండగా తల్లి సునీత గృహిణి. వీరి అక్క నవ్యశ్రీ కూడా కాకినాడలో బీటెక్ సిఎస్ఈలో థర్డ్ ఇయర్ చదువుతుంది. తన తాతగారు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత స్వర్గీయ మణిపాత్రుని నరసింహమూర్తి ఆదర్శంతో చదివి అడ్వాన్స్‌లో ర్యాంక్ సాధించానని వినయ్ కుమార్ తెలిపాడు.

## జెఇఇ అడ్వాన్స్‌లో సత్తా చాటిన రసజ్ఞ

వీరఘట్టం, జూన్ 2 ప్రభాతవార్త: జేఈఈ అడ్వాన్స్‌లో సోమవారం వెలువడిన ఫలితాల్లో వీరఘట్టం మండలం పనసనందివాడ గ్రామానికి చెందిన కొరికాన రసజ్ఞ తన సత్తాను చాటింది. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కొరికాన శ్రీనివాస్, రమణమ్మ దంపతుల కుమార్తె రసజ్ఞకు ఆలిండియా జనరల్ కేటగిరిలో 78వ ర్యాంకు, ఓబీసీలో 8వ ర్యాంకు సాధించి ఈ ప్రాంతానికి వన్నె తెచ్చింది. గతంలో



విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కూడా ఆల్ ఇండియాలో 422వ ర్యాంకు, ఓబీసీ కేటగిరీలో 60వ ర్యాంక్ సాధించింది. 9, 10 తరగతులు గుడివాడలోని కేకేఆర్ గౌతమ్ పాఠశాలలోను, ఇంటర్మీడియట్ విజయవాడలోని శ్రీ చైతన్య కళాశాలలోను విద్యను అభ్యసించింది. ఇంతటి ఘన విజయం సాధించి, వీరఘట్టం మండలానికే వన్నె తెచ్చిన రసజ్ఞకు కుటుంబ సభ్యులు, పాలకొండ నగర పంచాయతీ కౌన్సిలర్ కోరికాన గంగునాయుడు, పనసనందివాడ మాజీ సర్పంచ్ కొరికాన సన్యాసినాయుడులతో పాటు పలువురు విద్యావేత్తలు అభినందనలతో ముంచేత్తారు.

## 'వెన్నుపోటు దినం'ను విజయవంతం చేయాలి: జిల్లా వైకాపా అధ్యక్షుడు 'ధర్మాన'

ఆముదాలవలస, జూన్ 2 ప్రభాతవార్త: ఒఔరాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా జూన్ 4న నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. సోమవారం వైకాపా నియోజవర్గం ఇంచార్జ్ చింతాడ రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలను మోసం చేసి ఆశలపై నీళ్లు చల్లిందన్నారు. ఈ బాధలను ప్రజల తరపున వెల్లడించేందుకు కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు జూన్ 4న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో వెన్నుపోటు దినం నిర్వహించాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారని ఆయన ఆదేశాల ప్రకారం ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో కూటమి ప్రభుత్వంపై నిరసన తెలిపి ప్రభుత్వానికి ఇచ్చిన హామీలను గుర్తు చేస్తామని అన్నారు. ఆచరణ కాని హామీలను ఇచ్చి గద్దెనెక్కి హామీలను మరిచిన కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ వెన్నుపోటు దినం ప్రజలతో ఉన్న మమకారాన్ని చాటే సమయం, అన్ని వర్గాల సమస్యలకు అండగా నిలవవలసిన సందర్భమని అన్నారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ఈ కార్యక్రమంలో



ప్రభుత్వానికి ప్రజల వ్యతిరేకతను తెలియజేయాలని కృష్ణదాస్ కోరారు. ఈ వెన్నుపోటు కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి ఉత్సాహంగా పాల్గొని అధికారులకు వినతి పత్రం అందజేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ పరిశీలకులు, ఎమ్మెల్సీ కంబా రవి బాబు, బొడ్డేపల్లి రమేష్ కుమార్, ఖండాపు గోవిందరావు, దుంపల శ్యామలరావు, మాజీ సర్పంచ్ గురుగుబెల్లి శ్రీనివాసరావు, కొత్తవలస ఎంపీటీసీ ప్రతినిధి కూటికుప్పల సన్యాసిరావు, గురుగుబెల్లి అప్పలనాయుడు, నియోజవర్గం కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు అవగాహన సమావేశం

జలుమూరు, జూన్ 2 ప్రభాతవార్త: జలుమూరు మండలంలోని కౌలు రైతులను గుర్తించి కౌలు కార్డులను ఇచ్చే విధంగా అవగాహన కల్పించాలని సమావేశం నిర్వహించినట్లు ఏవో కే.సురేష్ సోమవారం పేర్కొన్నారు. ఈ కార్యక్రమము తిమడాం, కొమనాపల్లి, యలమంచిలి పరిధిలో నిర్వహించడం జరిగింది. ప్రతి ఆర్ఎస్‌కే పరిధిలో 20 చొప్పున చేయడానికి గాను రైతులను గుర్తించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేసే విధముగా రైతులను ప్రోత్సహించాలని విఏఏలను కోరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు వెలమల చంద్రభూషణరావు, రైతులు పాల్గొన్నారు.



## సైలాడలో ఘనంగా శ్రీరామ మందిర ప్రతిష్ఠ మహోత్సవాలు

ఆముదాలవలస, జూన్ 2 ప్రభాతవార్త: మండలంలోని సైలాడ గ్రామంలో ఎంఎస్ఎస్ యూత్ మరియు గ్రామ ప్రజల సహకారంతో సుమారు రూ.40 లక్షలతో శ్రీరామ మందిరాన్ని అద్భుతముగా నిర్మించారు. గత మూడు రోజులుగా వేద పండితులు పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా శ్రీరాముల వారి ప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమానికి ఎంఎస్ఎస్ యూత్ పిలుపుమేరకు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఇంతటి గొప్ప మహోత్సవం కార్యక్రమానికి రావడం చాలా అదృష్టమన్నారు. ఈ ఆలయాన్ని ఇంత అందంగా నిర్మించిన గ్రామస్తులందరికీ ధన్యవాదములు తెలిపారు. శ్రీరాముడు ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని అన్నారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆశీస్సులు పొందారు.



# శ్రీకాకుళం వార్త



## 'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'

### ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, జూన్ 2 ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం క్లాత్ బ్యాగ్‌లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కాలుష్య



నివారణలో భాగంగా సాంప్రదాయ వనరులు నుంచి విద్యుత్, సౌర శక్తితో నడిచే వాహనాలను వినియోగించాలని తెలిపారు. జూట్ ఉత్పత్తులతో తయారుచేసిన సంచులను వాడాలని కోరారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని వెల్లడిరచారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. జూన్ 5వ తేదిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు క్లాత్ బ్యాగ్‌లను అవిష్కరించారు. కాలుష్యం నుంచి మన శ్రీకాకుళంను సంపూర్తిగా విముక్తి కలిగిద్దాం. ప్లాస్టిక్ బయో డిగ్రేడబుల్ కాదు. ప్రకృతిని నాశనం చేస్తుంది. పశువులు, పక్షులు, జలచరాలు, మన ఆరోగ్యానికి, ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు ప్రమాదకరమే. వర్షపు నీటిని భూమిలోకి ఇంకకుండా అవరోధన కలిగిస్తుంది, ప్లాస్టిక్ బ్యాగ్‌లు ఉన్న చోట మొక్కలు మొలకెత్తవు మరియు భూసారం దెబ్బతింటుందని, భవిష్యత్తు తరాల కోసం ఇవాళే నిర్ణయం తీసుకోండని, ప్లాస్టిక్ కవర్‌కి బదులు, జ్యూట్ లేదా క్లాత్ బ్యాగ్‌లు వాడండని ఆయన కోరారు.

## అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు

కోటబొమ్మాళి, జూన్ 2 ప్రభాతవార్త: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. టెక్కలి నియోజకవర్గంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి



తమ సమస్యలు మంత్రికి విన్నవించుకోగా సంబంధిత అధికారులతో మాట్లాడి వీలున్నంత త్వరగా ప్రజలకు మేలు చేసే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ప్రధానంగా ప్రజలు నూతన నివాసాలు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు, రహదారులు మంజూరు, చెరువుల్లో పూడికలతీత తదితర పనులు చేయించాలని మంత్రిని కోరారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన నిధులు ఉన్నాయని, ఇప్పటికే నిధులు మంజూరు చేయడం జరిగిందని ఇచ్చిన సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే టెక్కలి నియోజకవర్గం, నందిగాం మండలం మొండిరాయవలస, కాపుతెంబూరు, వల్లభరాయిడుపేట మరియు టెక్కలి మండలం పాత నౌపాడ, శాసనం పంచాయతీలకు చెందిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు ఫీల్డ్ అసిస్టెంట్స్ నియామక పత్రాలు మంత్రి అచ్చెన్నాయుడు చేతులు మీదగా అందజేశారు

## కామేశ్వరరావుకు మంత్రి అచ్చెన్నాయుడు పరామర్శ

కోటబొమ్మాళి, జూన్ 2 ప్రభాతవార్త: మండల సీనియర్ తెదేపా నాయకులు వెలమల కామేశ్వరరావు మాతృమూర్తి, మాజీ ఎంపీపీ వెలమల విజయలక్ష్మి అత్తగారు సరియాపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ వెలమల అన్నపూర్ణమ్మ ఇటీవల స్వర్గస్తులైన కారణంగా ఆ కుటుంబాన్ని రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తర్ర రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా కంచమ్మ తల్లి సంబరాలు ప్రారంభం

కంచిలి, జూన్ 2 ప్రభాతవార్త: కంచిలి గ్రామంలో కంచమ్మ తల్లి అమ్మవారి సంబరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం అర్ధరాత్రి అమ్మవారు తొమ్మిది కాళికలు, మూడు గంటలసేపు మందు గుండ సామగ్రి కాల్చుతూ మేళ తాళాలతో భాజా భజంత్రీలతో వేలాదిమంది భక్తులచే ఊరేగింపుగా తీసుకువచ్చి రైల్వేస్టేషన్ కూడలి వద్ద అమ్మవారి కోసం ఏర్పాటు చేసిన పీఠం వద్ద ఉంచారు. సోమవారం సాయంత్రం కంచిలి కళింగ కోమటి మహిళలచే కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలతో భారీగా ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి సేవలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు పాల్గొన్నారు.



**రైల్వే ప్రయాణికులు ఇబ్బందులు:** కంచమ్మ తల్లి అమ్మవారి సంబరాలు సందర్భంగా వివిధ రైళ్లలో దిగిన ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంబరాలు సందర్భంగా పోలీసులు ఆటోలకు ద్విచక్ర వాహనాలకు ఆంక్షలు విధించడంతో రైళ్లో దిగిన ప్రయాణికులు రెండు కిలోమీటర్ల వరకు కాలినడకన వెళ్లాల్సి వచ్చింది. అయితే ప్రయాణీకులకు ఎటువంటి సమాచారం ఇచ్చిన వారు కూడా లేకపోవడంతో ముఖ్యంగా వృద్ధులు వికలాంగులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.



3-6pg10.qxd:3-6pg10.qxd 1/1/02 6:31 AM Page 1



# నేడే తుది పోరు



## పంజాబ్, బెంగళూరు మధ్య హై టెన్షన్ మ్యాచ్

## పొంచి ఉన్న వరుణుడి ముప్పు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్-2025, సీజన్ 18 ఫైనల్ పోరుకు సిద్ధమైంది. నేడు పంజాబ్ కింగ్స్‌కు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు మధ్య హైటెన్షన్ మ్యాచ్ జరగనుంది. ఇందుకు గాను అహ్మదాబాద్‌లోని ఐకానిక్ నరేంద్ర మోడీ స్టేడియంలో రెండు జట్లు తలపడే చారిత్రాత్మక పోరుకు వేదిక సిద్ధమైంది. రెండు జట్లు ఇంకా ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను ఇప్పటి వరకూ గెలుచుకోకపోవడంతో, ఈ సీజన్‌లో టోర్నమెంట్ కొత్త ఛాంపియన్‌ను పట్టాభిషేకం చేయనుంది. ఈసారి అయినా 'కప్ నమ్దే సాలా' అనాలని బెంగుళూరు ఎదురు చూస్తుంటే, ఒక్కసారైనా కప్ కొట్టాలని పంజాబ్ కూడా అంతే పట్టుదలతో ఉంది. అయితే ఈ ఫైనల్ మ్యాచ్‌కు వరుణిడి ముప్పు పొంచి ఉంది. ఈ కీలక మ్యాచ్‌కు వర్షం ఆటంకం కలిగించే అవకాశం ఉందని అహ్మదాబాద్ వాతావరణ శాఖ చెబుతోంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా, అహ్మదాబాద్‌లో జూన్ 3 సాయంత్రం నుంచి రాత్రి వరకు వాతావరణం మేఘావృతంగా ఉండి, వర్షం పడే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది. ఈ సమయంలో గంటకు 10-15 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, దీని వల్ల మ్యాచ్ ఆలస్యం కావచ్చని లేదా ఓవర్లు తగ్గించే అవకాశం హెచ్చరించింది.

ఒకవేళ భారీ వర్షం పడితే ఓవర్లు కుదించకుండా మరుసటి రోజు ఈ నెల 4న నిర్వహించన్నారు. ఒక వేళ రిజర్వ్ డే రోజు కూడా వర్షం వల్ల మ్యాచ్ జరగకపోయినట్లయితే లీగ్ స్టేజ్‌లో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టును ఛాంపియన్‌గా ప్రకటిస్తారు. ఇక ఈ ఫైనల్ మ్యాచ్‌లో బెంగుళూరు రాజత్ పాటిదార్ కెప్టెన్సీలో అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్‌కు చేరగా, పంజాబ్ కింగ్స్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో ఆశ్చర్యకరమైన బ్యాటింగ్, బౌలింగ్‌కాంబినేషన్తో ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. రాజత్ పాటిదార్ ఈ సీజన్లో రాయల్ ఛాలెంజర్స్‌ను నడిపిస్తూ 15 మ్యాచ్‌ల్లో 450 పరుగులు సాధించి, జట్టును ఫైనల్స్‌కు చేర్చడంలో కీలక పాత్ర పోషించాడు. ఇక శ్రేయస్ అయ్యర్ కింగ్స్ తరపున 13 మ్యాచ్‌ల్లో 380 పరుగులతో జట్టును సమర్థవంతంగా నడిపించాడు. ఈనేపథ్యంలో రెండువైపులాశక్తివంతమైన బ్యాటింగ్ లైనప్‌లు మరియు ఆటను మార్చేబౌలర్లతో పోరుకు సిద్ధమవుతున్నాయి.




## నార్వే చెస్ టోర్నీలో.. వరల్డ్ నంబర్ వన్‌పై

# గుకేష్ సంచలనం

## హోరా హోరీ పోరులో కార్ల్‌సన్‌పై గెలుపు

**న్యూఢిల్లీ:** నార్వే చెస్ టోర్నమెంట్‌లో భారత్ యువ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ సంచలనం సృష్టించాడు. ప్రపంచ దిగ్గజం వరల్డ్ నెంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఖంగు తినిపించాడు. క్లాసికల్ చెస్ పోటీలో కార్ల్‌సన్‌ను ఓడించడం గుకేశ్‌కు ఇదే మొదటిసారి. అలాగే ఈ గెలుపుతో తొలిరౌండ్లో ఓటమికి గుకేశ్ ప్రతీకారం తీర్చుకున్నట్లు అయింది. సోమవారం జరిగిన ఈ టోర్నీ ఆరో రౌండ్‌లో కార్ల్‌సన్‌ను గుకేష్ ఓడించాడు. చివరి వరకూ హోరా హోరీగా సాగిన ఈ గేమ్‌లో ఎట్టకేలకు గుకేష్ పైచేయి సాధించాడు. ఈ గేమ్‌లో మధ్య వరకూ కార్ల్‌సన్ ఆధిపత్యం చెలాయించాడు. కానీ ఎండ్‌గేమ్ సమయానికి 34 ఏళ్ల కార్ల్‌సన్ చేసిన ఒక చిన్న తప్పిదాన్ని గుకేష్ అవకాశంగా తీసుకుని ఉపయోగించుకున్నాడు. ఆరో రౌండ్‌లో తెల్లపావులతో బరిలోకి దిగిన గుకేశ్ తీవ్ర ఒత్తిడిలోనూ అద్భుతంగా ఆడాడు. కార్ల్‌సన్ చేసిన చిన్న తప్పును చక్కగా వినియోగించుకుని పూర్తిగా గేమ్‌పై పట్టు సాధించాడు. సొంత వేదికగాపై మాగ్నస్‌ను బోల్తా కొట్టించాడు. కార్ల్‌సన్ మ్యాచ్ ఆద్యంతం పైచేయి సాధించినప్పటికీ, ఒత్తిడిని చిత్తుచేస్తూ గుకేశ్ చివరలో ప్రత్యర్థికి చెక్‌మేట్ పెట్టాడు. ఇక గుకేష్ చేతిలో ఓటమిని ప్రపంచ దిగ్గజం కార్ల్‌సెన్ తట్టుకోలేకపోయాడు. ఒక దశలో తీవ్ర అసహనానికి గురైన మాగ్నస్ ఓ మై గాడ్ అంటూ పిడికిలితో ఒక్కసారిగా చెస్ బోర్డు టేబుల్‌పై బలంగా పంచ్ చేశాడు. అనంతరం గుకేష్‌కు రెండు సార్లు సారీ చెప్పి వెంటనే అక్కడి నుండి వెళ్లిపోయాడు. ఇక వరల్డ్ నెంబర్ వన్ ఆటగాడిని ఓడించిన గుకేష్ కాసేపు షాక్‌లో ఉండిపోయాడు. కాగా ఈ గెలపుతో మూడు విలువైన పాయింట్లు సొంతం చేసుకున్నాడు. తద్వారా ఈ టోర్నీ పాయింట్ల పట్టికలో గుకేష్ రెండో స్థానానికి దూసుకొచ్చాడు. ప్రస్తుతం అతని స్కోరు 8.5 పాయింట్లు కాగా, రెండో స్థానంలో ఉన్న అమెరికన్ గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాకు కేవలం ఒక పాయింట్ తక్కువగానే ఉన్నాడు.

## ఫ్రెంచ్ ఓపెన్‌లో

# అల్కరాజ్ విజయం



**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్-2025లో కార్లోస్ అల్కరాజ్ బెన్ షెల్టన్‌ను ఓడించి చివరి ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకోవడానికి ప్రస్తుత ఛాంపియన్ కార్లోస్ అల్కరాజ్ అమెరికాకు చెందిన 13వ సీడ్ బెన్‌ఫోల్టన్‌తో జరిగిన పోరులో విజయం సాధించాడు. పారిస్‌లో సోమ వారం జరిగిన మ్యాచ్‌లో కోర్ట్ ఫిలిప్ చాట్రియర్‌పై అల్కరాజ్ మూడు గంటలకు పైగా అద్భుతమైన సర్వ్‌లు, పవర్‌హిట్టింగ్‌లు కురిపించాడు. వీటితో పాటు, డ్రాప్‌షాట్‌ల తర్వాత అల్కరాజ్ 7-6 (10/8), 6-3, 4-6, 6-4తో విజయం సాధించాడు. నాలుగుసార్లు గ్రాండ్ స్లామ్ విజేత అయిన ఈ ఆటగాడు తొలి సెట్‌ను గట్టిగా కైవసం చేసుకున్నాడు, కానీ ఒకే ఒక్క బ్రేక్ పాయింట్ మాత్రమే లభించింది, సుదీర్ఘమైన టైబ్రేక్ ముగింపులో ఇద్దరు ఆటగాళ్లకు ఓపెనర్‌ను కైవసం చేసుకునే అవకాశాలు లభించాయి. రెండో సెట్‌లో అల్కరాజ్ చివరికి పెద్ద ఆటగాడైన షెల్టన్‌పై విరామం తీసుకున్నప్పుడు, అతను రెండు సెట్ల ఆధిక్యంలోకి వెళ్లడానికి సరిపోయింది. కానీ మరోసారి అల్కరాజ్ వరుస సెట్ల విజయాన్ని చూడలేకపోయాడు. షెల్టన్ నాలుగు ఫ్రేమ్‌లలో ఎక్కువ ఓపెన్‌ను ఎడ్జ్ చేయడానికి రెండు సర్వ్ బ్రేక్‌లను అందించాడు. అయినప్పటికీ, 22 ఏళ్ల అతను నాల్గవ సెట్‌లో తిరిగి పుంజుకుని ఆధిక్యాన్ని సంపాదించాడు, తర్వాత సెంటర్ కోర్టులో సంధ్యా సమయం అస్తమించే వరకు ఆడి విజయాన్ని కైవసం చేసుకున్నాడు.

## థాయిలాండ్ ఓపెన్‌లో..

# బాక్సర్లు దీపక్, నమన్‌లకు స్వర్ణం



**న్యూఢిల్లీ:** థాయిలాండ్ ఓపెన్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో భారతదేశం తరపున పోటీ పడిన దీపక్, నమన్ తన్వర్ రెండు స్వర్ణాలు సాధించారు. దీంతో భారత్ ఖాతాలో మొత్తం 8 పతకాలు జమ అయ్యాయి. అంతర్జాతీయ దిగ్గజ ప్రత్యర్థులతో పోటీ పడుతున్నప్పటికీ భారత బాక్సర్లు అద్భుతమైన ప్రదర్శ నలు ఇచ్చారు. బ్యాంకాక్‌లో సోమవారం జరిగిన పురుషుల 75 కిలోల విభాగంలో భారత్ బాక్సర్ దీపక్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అబ్దురఖిమోవ్ జావోఖిర్‌పై 5:0 తేడాతో విజయం సాధించి స్వర్ణం సాధించాడు. అలాగే 90 కిలోల ఫైనల్‌లో మరో భారత్ బాక్సర్ నమన్ తన్వర్ చైనాకు చెందిన హాన్ జుయెజెన్‌పై 4:1 తేడాతో విజయం సాధించాడు. ఇక మహిళల 80+ కిలోల ఫైనల్లో భారత్‌కు చెందిన బాక్సర్ కిరణ్ రజత పతకాన్ని సంపాదించింది. కజకిస్తాన్‌కు చెందిన యెల్దానా తలిపోవా చేతిలో 2:3 తేడాతో ఓడిన ఆమె రజతంతో సరిపెట్టుకుంది. ఇక దీపక్ అబ్దురఖిమోవ్‌పై అద్భుతమైన విజయంతో భారతదేశం యొక్క బంగారు పత కాల జాబితానుప్రారంభించాడు. అతను ప్రారంభంలో జాగ్రత్తగా ఉన్నా ప్రారంభ రౌండ్ మధ్యలో బౌట్‌ను నియంత్రించడం ప్రారంభించి దూసుకుపోయాడు. అలాగే 90కిలోల ఫైనల్లో, తన్వర్ ప్రారంభంనుంచే హాన్‌పై దూకుడుగా ఆడటం మొదలు పెట్టి, మొదటి రెండు రౌండ్లలో ఆధిపత్యం చెలాయించడంతో భిన్నమైన విధానాన్ని అవలంబించాడు. తన్వర్ సురక్షి తంగా ఆడటం ప్రారంభించినప్పటికీ, పట్టికలను తారుమారు చేయడానికి ప్రయత్నించ లేదు, మూడవ రౌండ్‌లో చైనీయులు అడ్డుకున్నాయి. అయితే పట్టు సాధించి స్వర్ణాన్ని సాధించాడు. అలాగే ఐదుగురు భారత మహిళా బాక్సర్లు కూడా కాంస్య పతకాలతో స్వదేశానికి తిరిగి రానున్నారు. తమన్నా (51 కిలోలు), ప్రియా (57 కిలోలు), సంజు (60 కిలోలు), సనేహ (70 కిలోలు) మరియు లాల్ఫక్మావి రాల్టే బలమైన ప్రదర్శనతో పోడియంపై నిలిచారు. ఇక సెమీఫైనల్ బౌట్‌లో గెలిచినప్పటికీ, ఉజ్బెకిస్తాన్‌కోచ్‌ను బాధపెట్టేలా వ్యవహరించిన భారతబాక్సర్ అన్షుల్ గిల్‌ను అనర్హుడిగా ప్రకటించారు.

## భారత్ మహిళా హాకీ జట్టు ఓటమి

**న్యూఢిల్లీ:** ఫోర్ నేషన్స్ టోర్నమెంట్‌లో భారత జూనియర్ మహిళల హాకీ జట్టు ఆతిథ్య అర్జెంటీనా చేతిలో 2-4 తేడాతో పరాజయం చెందింది. కనికా సివాచ్ ఈ మ్యాచ్‌లో తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించింది. 11వ నిముషం, 45వ నిముషంలో భారత్ తరపున రెండు సార్లు గోల్స్ చేసింది. ఆట వేగంగా ప్రారంభమైన మొదటి క్వార్టర్‌లోనే 4 గోల్స్ నమోదయ్యాయి. సోల్ గిగ్నెట్ గుణజు 5వ నిముషంలో గోల్ చేసి స్కోరింగ్‌ను ప్రారంభించడంతో అర్జెంటీనా అద్భుతమైన ఆరంభాన్ని పొందింది. కొన్ని నిముషాల తర్వాత సోల్ ఓల్లాలా డి లాబ్రా 7వ నిముషంలో ఒక గోల్ చేసి ఆధిక్యాన్ని రెట్టింపు చేసి ఆతిథ్య జట్టును పూర్తిగా నియంత్రణలోకి తీసుకొచ్చింది. 11వ నిముషంలో కనికా ద్వారా భారతదేశం ఒక గోల్‌ను వెనక్కి తీసుకుంది. అయితే అర్జెంటీనా త్వరిత గతిన స్పందించి మిలాగ్రోస్ డెల్ వల్లే అలస్ట్రా 13వ నిముషంలో 2 గోల్స్ పరిపుష్టిని పునరుద్ధరించింది. దీంతో ప్రశాంతంగా ముగిసిన రెండవ క్వార్టర్ తర్వాత అరెజంటీనా 37వ నిముషంలో మాక్సిమా డు పోర్టల్ ద్వారా 4వ గోల్ చేసింది. 45వ నిముషంలో కనికా తన రెండవ గోల్ చేసి భారత్‌కు ఆశను కల్పించింది. కానీ అర్జెంటీనా చివరి క్వార్టర్‌ను విజయవంతంగా పూర్తి చేసి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.

## వాణిజ్యం

# ఇప్పటికీ ప్రజల వద్దనే రూ.2వేల నోట్లు: ఆర్‌బిఐ



**ముంబై, జూన్ 2:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రూ.2,000 నోట్లను రద్దు చేసిన రెండు సంవత్సరాల తరువాత కూడా రూ.6,181 కోట్ల విలువైన నోట్లు ప్రజల వద్ద ఉన్నాయి. ఆర్బీఐ సోమవారం విడుదల చేసిన అధికారిక డేటాలో ఇందుకు సంబంధించి సమాచారం అందించింది. ఈ రూ. 2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని, వంద శాతం ఇంకా తమ వద్దకు చేరలేదని తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మే 19, 2023న రూ.2000 నోట్లను చలామణి నుండి పసంహరించుకుంటు న్నట్లు ప్రకటించింది. మే 19, 2023న వ్యాపారం ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న రూ.2000 నోట్ల మొత్తం విలువ రూ.3.56 లక్షల కోట్లుగా ఉండగా, మే 31, 2025న వ్యాపారం ముగిసే సమయానికి ఇది రూ.6,181 కోట్లకు తగ్గిందని ఆర్‌బిఐ ప్రకటనలో తెలిపింది.ఈ విధంగా మే 19, 2023 వరకు చెలామణిలో ఉన్న రూ. 2000 నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చాయని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. ఈ నోట్లను డిపాజిట్ చేయడానికి లేదా మార్పిడి చేసుకోవడానికి అక్టోబర్ 7, 2023 వరకు అన్ని బ్యాంకు శాఖలలో అందుబాటులో ఉంది. ఇప్పుడు ఈ సౌకర్యం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన 19 ఇష్యూ కార్యాలయాలలో మాత్రమే అందుబాటులో ఉంది.ఆర్‌బిఐ జారీ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడానికి రూ.2,000 నోట్లను స్వీకరిస్తున్నాయి. దీనితో పాటు ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా రూ. 2,000 నోట్లను ఇండియన్ పోస్ట్ ద్వారా ఏ ఆర్బీఐ కార్యాలయానికైనా పంపి తమ బ్యాంకు ఖాతాలలో జమ చేసుకోవచ్చు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, 2000 రూపాయల నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చినప్పటికీ, రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని ఆర్బీఐ పేర్కొంది. రూ.6,181 కోట్ల విలువైన ఈ రూ.2000 రూపాయల నోట్ల సంఖ్య దాదాపు 3 కోట్లు. మీ దగ్గర కూడా రూ.2000 నోటు ఉంటే, మీరు దానిని పోస్ట్ ఆఫీస్ ద్వారా రీఫండ్ కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తిరిగి పంపవచ్చు.

## 353 బ్యాంకులపై ఆర్‌బిఐ పెనాల్టీ

**ముంబై, జూన్ 2:** నిబంధనలు ఉల్లంఘించిన బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోంది. భారీ జరిమానాలు విధిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 353 బ్యాంకులు, ఇతర నియంత్రిత సంస్థలపై రూ.54.78కోట్ల పెనాల్టీ విధించినట్లు ఆర్‌బిఐ తాజాగా విడుదల చేసిన తన వార్షిక నివేదికలో తెలిపింది. సైబర్‌సెక్యూరిటీ, ఎక్స్‌పోజర్ నిబంధనలు, ఆదాయ గుర్తింపు, ఆస్తుల వర్గీ కరణ, కెవైసి మార్గదర్శకాలు, మోసాల వర్గీకరణ, రిపోర్టింగ్ విషయాల్లో నిబంధనలు పాటించనిబ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు, అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీలు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు, సహకార బ్యాంకులపై ఆర్‌బిఐ ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు తీసుకుంది. సెంట్రల్ డిపాజిటరీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ ఆన్ లార్జ్ క్రెడిట్స్‌కు డేటాను సమర్పించడం, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకుఇన్ఫర్మేషన్ తెలియచేయడం వంటి అంశాల్లోనూ అలసత్వం ప్రదర్శించాయి.

## భారత్‌లో తయారీకి టెస్లా విముఖం

**వాషింగ్టన్, జూన్ 2:** విద్యుత్తు వాహనాల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో కార్ల తయారీకి సుముఖంగా లేదని కేంద్ర భారీ పరిశ్రమలశాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి వ్యాఖ్యానించారు. కానీ, దేశీయంగా షోరూమ్‌లు ఏర్పాటు చేసే ఆసక్తిగా ఉన్నట్లు వెల్లడించారు. భారత్‌లో విద్యుత్తు కార్ల తయారీని ప్రోత్స హిస్తూ కేంద్ర తీసుకొచ్చిన పథకానికి అవసరమైన మార్గదర్శకాలను ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తెలియజేస్తూ ఈవిషయాన్ని చెప్పారు. టెస్లా కేవలం షోరూమ్‌లు ఏర్పాటుకు మాత్రమే ఆసక్తిగా ఉంది. భారత్‌లో తయారీకి ఇష్టపడటంలేదు. తయారీ దిశగా ఆ సంస్థ నుంచి ఇప్పటి వరకు ఎటువంటి ఆసక్తి వెల్లడికాలేదు. భారత్ విద్యుత్తు కార్ల తయారీ ప్రోత్సా హక స్కీమ్‌లోని భాగస్వాముల సమావేశంలో టెస్లా ప్రతినిధులు తొలి రౌండ్‌కు మాత్రమే హాజరయ్యారు. ఆ తర్వాత జరిగి రెండు, మూడో రౌండ్ చర్చల్లో ఆ సంస్థ ప్రతినిధులు పాల్గొనలేదు అని కుమారస్వామి పేర్కొన్నారు. వాస్తవానికి గతేడాది ఏప్రిల్ లో మస్క్ భారత్‌లో పర్యటించాల్సి ఉండగా, కంపెనీ పనులతో ఆయన పర్యటన రద్దైంది. దీనిలో భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటుపై అమెరికా అధ్యక్షుడు తీవ్ర అసం తృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రపంచంలోని ప్రతి దేశం మమ్మల్ని వాడుకోవడానికి ప్రయత్నిస్తోంది. సుంకాలతో మా నుంచి లబ్ధి పొందాలని చూస్తున్నారు. దీంతో ఎలాన్ మస్క్ తన కార్లను విక్రయిం చడం అసాధ్యంగా మారు తోంది. ఇక భారత ప్రధాని మోడీతో భేటీని నాడు ట్రంప్ గుర్తుచేసుకున్నారు. విద్యుత్ కార్లపై అధిక సుంకాల విష యాన్ని మోడీతో ప్రస్తావించినట్లు తెలిపారు. సుంకాల సమస్యను పరిష్కరించుకోవడంతో పాటు వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం కోసం ఇరుదేశాలు కలిసి పనిచేసేలా నిర్ణ యించినట్లు వెల్లడించారు. ఇక ఐఫోన్ల తయారీ సంస్థ ఆపిల్ కూడా భారత్‌లో కార్యకలా పాలు విస్తరించడానికి ట్రంప్ ఇష్టపడలేదు. భారత్‌లోతయారైన ఫోన్లు అమెరికా విక్రయిం చాలంటే 25శాతం అదనపు సుంకం చెల్లించాల్సిందే అని ఆపిల్‌కు తేల్చి చెప్పారు.

## స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జూన్ 2:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు అస్థిరతల మధ్య కదలాడి స్వల్ప నష్టాలతో ముగిసాయి. ఉదయం భారీ నష్టాల్లో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత కొంత కోలుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 77.26 పాయింట్లు నష్టపోయి 81,373 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 34.10 పాయింట్లు నష్టపోయి 24,716.60 పాయింట్ల వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా కన్స్యూమర్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు ప్రధానంగా లాభాలను ఆర్జించగా, హీరో మోటోకార్ప్, టెక్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాలను చవిచూశాయి. ప్రభుత్వ బ్యాంకులు, రియాల్టీ రంగాల సూచీలు లాభపడగా, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటి, మెటల్ సూచీలు మాత్రం 0.5శాతం క్షీణించాయి.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.